29-05Pg1exHMNWJQE.qxd:29-05Pg1exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1

: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శ్రీకాకుళం
29-5-2026 శుక్రవారం
సంపుటి: 32 సంచిక: 118
పేజీలు: 16 వెల: 6.50

# 2047 నాటికి ఏపి టాప్



గురువారం మహానాడు సభలో 'కాలపురుషుడి సంతకం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత తదితరులు

## రాష్ట్రాన్ని దేశంలోనే నం.1 చేస్తాం

## అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

## వర్చువల్ మహానాడు విజయవంతం

## ప్రతి కార్యకర్త, ప్రజా ప్రతినిధి అంకిత భావంతో కదలాలి

## గొడ్డలిపార్టీ తప్పుడు ప్రచారాలను ఎండగట్టండి

## రాజకీయ తీర్మానం అనంతర ప్రసంగంలో సిఎం చంద్రబాబు

## రాష్ట్ర వ్యాప్తంగా 1875 క్లస్టర్లతో పాటు 12 దేశాలనుంచి కార్యకర్తలు, నేతలు హాజరు

**విజయవాడ,మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణం వదిలిన కార్యకర్తలే శిరోధార్యం అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. 2047 నాటికి స్వర్ణాంధ్రను విశ్వవిఖ్యాతం చేస్తామన్నారు. మహానాడు రెండో రోజున కీలకమైన రాజకీయ తీర్మానం కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు పెట్టారు. గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం, పెట్టుబడుల తగ్గుదల, పరిశ్రమల వలస, సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం, యువతలో నిరుద్యోగం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొన్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి మార్గంలో నడిపించాల్సిన చారిత్రాత్మక బాధ్యతను ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టారు. ప్రజల ఆశయాలను కేంద్ర బిందువుగా తీసుకుని అభివృద్ధి సంక్షేమమే సమాన ప్రాధాన్యంతో అమలు చేయడమే లక్ష్యంగా భావించి సిఎం చంద్రబాబు రెండేళ్ల పాలనలో అమలు చేసి చూపించారు...2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం. స్వర్ణాంధ్ర నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజాప్రతినిధి అంకితభావంతో పనిచేయాలని ఈ మహానాడు పిలుపునిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు టిడిపి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో ముందుకు సాగుతుందని ప్రకటిస్తోంది.

ఏ ప్రభుత్వం అయినా ఎక్కువ కాలం పాలన సాగిస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుంది. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రం 25 యేళ్లు వెనక్కి వెళ్లింది. మళ్లీ ఇప్పుడిప్పుడే ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారు. >>2



గురువారం ఎన్టీఆర్ జయంతి, మహానాడు సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

# 'భారతరత్నం' ఎన్టీఆర్

## ఇది తెలుగు ప్రజల ఆకాంక్ష

### ఎన్టీఆర్‌కు అత్యున్నత పురస్కారం ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవ తీర్మానం

### లోకేష్ ప్రతిపాదించిన మహిళలకు 33% రిజర్వేషన్లు మనమే ప్రారంభిద్దాం

### - సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ, మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుజాతికి వెలుగై నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని ఆయన కోరారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం మహానాడు రెండో రోజున ఎన్టీఆర్ కు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని సిఎం అన్నారు. సామాన్య ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయ స్థానం సంపాదించా >>2



# మహానాడు సంచలన రికార్డు

## 11 లక్షల మంది కేడర్ హాజరయ్యారు: మంత్రి లోకేష్

**విజయవాడ,మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** మహానాడుకు 11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరయ్యారని టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేష్ తెలిపారు. మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని అన్నారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేష్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం >>2



గురువారం బెంగళూరులోని గవర్నర్ కార్యాలయంలో రాజీనామా పత్రం సమర్పిస్తున్న సిఎం సిద్ధరామయ్య

# సిద్ధరామయ్య రాజీనామా

## • ఎమ్మెల్యేగా కొనసాగుతానన్న సిఎం • కర్ణాటక సంక్షోభానికి తెర • 30న డికె పదవీ స్వీకారం చేసే అవకాశం

**బెంగళూరు, మే 28:** కర్ణాటకలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న నాయకత్వ మార్పిడి సమస్యకు హైకమాండ్ ఎట్టకేలకు తెరదించింది. సిఎం పదవిని ఇరువురునేతలు పంచుకోవాలన్న ఒప్పందంలో భాగంగానే రాష్ట్ర కొత్త సిఎంగా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్‌కు అవకాశం కల్పించాలని హైకమాండ్ ఆదేశించడంతో సిద్ధరామయ్య అంగీకరించారు. వయసు పైబడుతుండటం, ప్రభుత్వంపై క్రమేపీ వ్యతిరేకత వస్తోందని, ఈక్రమంలో నాయకత్వం మార్పు అనివార్యమని ఆయనకు హితోక్తులు చెపుతూ హైకమాండ్ రాజ్యసభ ఆఫర్ కూడా ఇచ్చింది. ఢిల్లీనుంచి కర్ణాటకకు వచ్చీరాగానే సిద్ధరామయ్య మాటకు కట్టుబడి రాజీనామా సమర్పించారు. గవర్నర్ తావర్‌చెంద్ గెహ్లోత్ నగరంలో లేకపోవడంతో ఆయన కార్యాలయానికి వెళ్లి లేఖ ఇచ్చివచ్చారు. సిఎంతోపాటే కాబోయే సిఎం డికె శివకుమార్ పలువురు కేబినెట్ మంత్రులు కూడా ఆయన వెంట వెళ్లారు. సిఎం కాబోతున్న శివకుమార్ గురువారం తన సీనియర్ 80 ఏళ్ల వృద్ధనేత అయిన సిద్ధరామయ్యకు పాదాభివందనం చేసి ఆయన ఆశీస్సులు తీసుకోవడం కొత్త భాష్యాలకు తెరతీసింది. ప్రస్తుతం గవర్నర్ మధ్యప్రదేశ్‌లో ఉండటంతో ఆయనవచ్చిన తర్వాతనే రాజీనామా ఆమోదం పొందుతుందని, >>2



# అటు ఎండ, ఇటు వాన

## రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితి

### మార్కాపురం జిల్లా: 45.2⁰

### ఏలూరు జిల్లా: 45⁰



**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పగలు మండే ఎండలు, రాత్రుళ్లు ఈదురు గాలులతో కూడిన అదిరే వర్షాలుతో కూడిన వాతావరణం నెలకుని ఉంటుంది. రాష్ట్రంలో ఎండల తీవ్రత, పిడుగులతో కూడిన వర్షాలతో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు. బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా మంచినీరు వెంట తీసుకుని వెళ్లాలని కోరారు. పిడుగులతో కూడిన ఆకస్మిక వర్షాలు కురిసేపుడు చెట్ల క్రింద నిలబడరాదని సూచించారు.

గురువారం మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 45.2డిగ్రీలు, ఏలూరు జిల్లా ధర్మాజీగూడెంలో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. కృష్ణా జిల్లా కంకిపాడు, ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో 44.6, తూర్పుగోదావరి జిల్లా బ్రాహ్మణగూడెం, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 44.4, పల్నాడ జిల్లా నూజెండ్లలో 44.1, గుంటూరుజిల్లా పాండ్రపాడులో 44, బాపట్లజిల్లా మార్టూరు, నెల్లూరుజిల్లా గూడూరులో 43.8, పోలవరంజిల్లా చింతూరులో 43.6, తిరుపతిజిల్లా వెంకటగిరిలో 43, చిత్తూర జిల్లా నింద్ర, విశాఖ జిల్లా ములగాడలో 42 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

14 జిల్లాల పరిధిలోని 110 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా పల్నాడు 16, ప్రకాశం 15, బాపట్ల 13, ఎన్టీఆర్ 12, కృష్ణా 12, గుంటూరు12, ఏలూరు 6, మార్కాపురం 6, నెల్లూరు 6 మండలాల్లో ఎండ ప్రభావం ఎక్కువగా చూపిందన్నారు ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఇక జార్ఖండ్ నుండి ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని ఏపిఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

దీనిప్రభావంతో రేపు ..మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు.. జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లోనూ చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, విద్యుత్ స్తంబాలు, హోర్డింగ్స్ క్రింద నిలబడొద్దని సూచించారు.

# ప్రిజనరీ పాలన నుంచి విజనరీ పాలనకు వచ్చాం

### - కేంద్రమంత్రి రామ్మోహాన్ నాయుడు

**విజయవాడ, మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** సుస్థిర పాలన అందిస్తూ నిరంతర పాలనకు కృషిచేయాలని రామ్మోహన్ నాయుడు తెలిపారు. నిరంతర పాలన కోసం నాయకులందరూ ఏకైక అజెండాతో ముందుకెళ్లాలని సూచించారు. అన్ని ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. టిడిపి ఎల్లప్పుడూ ముందంజలో ఉండే కార్యక్రమం చేయాలని పేర్కొన్నారు. 40 యేళ్లయినా నిత్య యవ్వనంతో ముందుకు నడిచే పార్టీ అని చెప్పారు. యువతను ఎప్పటికప్పుడు భాగస్వాములను చేస్తున్నామని వివరించారు. మహిళలకు ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న పార్టీ టిడిపి అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రిజనరీ పాలన నుంచి విజనరీ పాలనకు వచ్చామని చెప్పారు. ప్రిజనరీ పాలనలో గొడ్డలి వస్తే విజనరీ పాలనలో గూగుల్ వచ్చిందని తెలిపారు. ప్రిజనరీ పాలనలో గంజాయి వస్తే విజనరీ పాలనలో ఏఎంఎన్ఎస్ వంటి పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ప్రిజనరీ పాలనలో డెడ్‌బాడీలు డోర్ డెలివరీ చేస్తే విజనరీ పాలనలో వాట్సప్ గవర్నెన్స్ డెలివరీ వచ్చిందన్నారు. ఆరోజు శవాలపై రాజకీయాలు చేస్తే ఇవాళ యువతకు ఉపాధి అవ >>2

# ప్రజా పోరాటాలు ఉధృతం

## విబి జీ రామ్‌జీ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు

## ఒంగోలులో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్లీనరీలో సిపిఐ జాతీయ నేతలు డి.రాజా, కె. రామకృష్ణ




గురువారం ఒంగోలులో బికెఎంయు జాతీయ కౌన్సిల్ సమావేశాల దృశ్యం

**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని భావిస్తున్న జి రామ్ జి చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ జాతీయ నాయకులు డి.రాజా, కె.రామకృష్ణ హెచ్చరించారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ప్రారంభమైన బికెఎంయూ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో భాగంగా నిర్వహించిన జాతీయ సెమినార్‌లో 18 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. బికెఎంయూ జాతీయ అధ్యక్షుడు పెరియార్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శులు డి.రాజా, >>2



# విజయ సాయి విచారణ పూర్తి

## మద్యం కుంభకోణం కేసు

**విజయవాడ మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన ఎపి మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపి విజయసాయిరెడ్డి ఇడి విచారణ ముగిసింది. బషీర్‌బాగ్‌లోని ఇడి కార్యాలయంలో ఏడున్నర గంటలపాటు అధికారులు ఆయన్ను విచారిం చారు. ఈ కేసులో ఇప్పటికే >>2

## ఆక్వాకల్చర్ సమస్యలు

# పరిష్కరిస్తాం

### పరిశ్రమ నిలదొక్కుకొనేలా సమతుల్య నిర్ణయాలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వా కల్చర్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రింప్ ఫీడ్ ధరల పెరుగుదల, ముడి పదార్థాల కొరత, రైతులపై పెరుగుతున్న వ్యయభారం, ఎగుమతుల సవాళ్ల వంటి అంశాలపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రైతులు, ఫీడ్ తయారీదారులు, ఎగుమతిదారులు, పరిశ్రమ ప్రతినిధుల అభిప్రాయాలను ప్రభుత్వం సమగ్రంగా విన్నదన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వేసవి పంట సమయంలో ఫీడ్ ధరల పెంపు రైతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, అదే సమయంలో ఫీడ్ పరిశ్రమ కూడా ముడి పదార్థాల ధరల పెరుగుదలతో ఒత్తిడిని ఎదు



ర్కొంటోందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, పరిశ్రమ నిలదొక్కుకునేలా సమతుల్య నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫీడ్, సీడ్ నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, సిసిటివి ఆధారిత హ్యాచరీ పర్యవేక్షణ, సీడ్ ట్రేస్ ఐఓటీ ఆధారిత >>2

29-05pg2exHMNWJQE.qxd:29-05pg2exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1





మహానాడుకు వచ్చిన మహిళా నేతలతో మంత్రి లోకేష్



గురువారం మాహానాడు వేదికపై ముస్లిం నేతలతో సిఎం చంద్రబాబు



హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న భువనేశ్వరి, రామకృష్ణ తదితరులు

# 2047 నాటికి ఎపి టాప్

>> మంచి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిని కళ్లారా చూస్తున్నారు. అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంట్లో కొత్త వెలుగులు విరాజిల్లుతున్నాయి. గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ 2029లో తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా ప్రజారంజక పాలన సాగిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడతామని మహానాడు వేదికగా తీర్మానిస్తున్నామని పేర్కొన్నారు.రాజకీయ తీర్మానంలో ప్రస్తావించిన అంశాలను ఉటంకిస్తూ మహానాడులో ముగింపు ప్రసంగం చేసారు.యుద్ధ పరిస్థితుల కారణంగా ఈసారి వర్చువల్‌గా నిర్వహించిన మహానాడు విజయవంతమైందని సిఎం చంద్రబాబు అన్నారు. వర్చువల్ మహానాడు అదరగొట్టింది. అత్యద్భుతంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాం అన్నారునా రాజకీయ జీవితంలో హైబ్రీడ్ విధానంలో ఈ మహానాడు పెద్ద ప్రయోగం అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12 దేశాల నుంచి కార్యకర్తలు, నేతలు హాజరయ్యారని తెలిపారు.

**మహానాడులో ఏకంగా 16.78 లక్షల మంది హాజరుకావటం ఓ రికార్డు**

రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టిడిపికి మాత్రమే సాధ్యం అన్నారు.మహానాడును గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరిస్తూ ఈ మహానాడులో వారికి భాగస్వామ్యం కల్పించాం అన్నారు. ఆకాశమే హద్దుగా పార్టీలో కార్యకర్తలు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాం నేతలు, కార్యకర్తలను చూసి నేను కూడా పోటీ పడే పరిస్థితి వచ్చింది. శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయబోయేది కార్యకర్తలే. వారందరికీ పాదాభివందనం. 48 డిగ్రీల తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు, ఎండలు ఉన్నా 1,875 క్లస్టర్ల నుంచి ఈ హైబ్రీడ్ విధానంలో మహానాడుకు హాజరై విజయం చేకూర్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్ల రూపాయల మేర ఖర్చు చేశాం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తున్నాను అందుకే 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసి ఆ దిశగా ముందుకు వెళ్తున్నాను. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. కార్యకర్తల బిడ్డలకు విద్య, సాధికారత, నైపుణ్యం లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాం, బూత్ కమిటీలు, యూనిట్లు క్లస్టర్ల వరకూ అందరికీ న్యాయం చేస్తున్నాం. ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను.

ప్రజల కోసం పనిచేసే కార్యకర్తల కోసం నేతలు కూడా పనిచేయాలని పిలుపునిస్తున్నాను పార్టీ కోసం, జెండా కోసం నేతలు, కార్యకర్తలు తమ ఆస్తులు అమ్ముకున్నారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణం వదిలిన కార్యకర్తలే నాకు శిరోధార్యం అన్నారు.

**స్వర్ణాంధ్ర సాకారం దిశకు అడ్డు వైసీపీ**

గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం, పెట్టుబడుల తగ్గుదల, పరిశ్రమల వలస, సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం, యువతలో నిరుద్యోగం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొన్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి మార్గంలో నడిపించాల్సిన చారిత్రాత్మక బాధ్యతను ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టారు. ప్రజల ఆశయాలను కేంద్ర బిందువుగా తీసుకుని అభివృద్ధి సంక్షేమమే సమాన ప్రాధాన్యంతో అమలు చేయడమే లక్ష్యంగా భావించి సిఎం చంద్రబాబు రెండేళ్ల పాలనలో అమలు చేసి చూపించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం. స్వర్ణాంధ్ర నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజాప్రతినిధి అంకితభావంతో పనిచేయాలని ఈ మహానాడు పిలుపునిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు టిడిపి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో ముందుకు సాగుతుందని ప్రకటిస్తోందని తెలిపారు.

**ఎన్డీయే కూటమితో సుదృఢ బంధం**

రాష్ట్ర ప్రజల క్షేమం కోరి విశాల దేశ ప్రయోజనాల కోసం గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమితో మనం జతకట్టాం. గతంలో అనేక సందర్భాల్లో రాష్ట్రంలోనూ, దేశంలోనూ కూటములను ఏర్పాటు చేశాం. ఎన్డీయేతో గతంలోనూ కలిసి పనిచేసాం. ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా పెంచేందుకు నిరంతరాయంగా శ్రమిస్తున్నారు. ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథాన దూసుకెళుతుంది. రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన - బిజెపి కూటమిని గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారు. కూటమికి 164 స్థానాలివ్వడం, ఆరాచక వైసీపీని 11 స్థానాలకే పరిమితం చేయడం తెలుగు వారి విజ్ఞతకు ప్రబల తార్కాణం. గడిచిన రెండేళ్లలో కూటమి మైత్రీ బంధం మరింత బలపడింది. ప్రధాని మోడీ మన అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్‌పై చూపుతున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రచారాల్లో, ముఖ్యమంత్రుల ప్రమాణ సంరంభాల్లో మన నాయకుల భాగస్వామ్యం అనిర్వచనీయం. అలాగే జన సేనాని పవన్ కల్యాణ్ కూటమి ఐక్యతకు, పాలన జనరంజకంగా సాగడానికి అందిస్తున్న సంపూర్ణ మద్దతు మరువలేనిది. ఈ రాష్ట్రానికి కనీసం 15 సంవత్సరాలు చంద్రబాబు పాలన అవసరమని పదే పదే ఆయన చెబుతుండడం కూటమి ఐకమత్యానికి తిరుగులేని సంకేతం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో, దేశంలో ఎన్డీయే కూటమి భవిష్యత్తులో మరింత బలపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని చంద్రబాబు పేర్కొన్నారు.

# 'భారతరత్నం' ఎన్టీఆర్

>> రన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని... భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం...అపూర్వం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

**ఎన్టీఆర్ ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదు**

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి...సినీ జీవితంతో పాటు రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుంది. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దేనికీ తిరుగు ఉండదు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరు. ఆయన మొదట సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరి ఆ తర్వాత సినిమాల్లోకి వచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన స్థాపించిన ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషిచింది అని సిఎం చంద్రబాబు అన్నారు.

**ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్‌ది చిరస్మరణీయ స్థానం..**

"ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం, యువతకు దిక్సూచి అయ్యింది. సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని శాశ్వత విధానంగా ఎన్టీఆర్ మార్చారు. తెలుగుదేశం జెండా ఆడబిడ్డలకు అండ, రైతన్నలకు భరోసా, యువతకు విశ్వాసం. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. భవిష్యత్‌లో పార్టీకి సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్ కార్యాచరణ చేపడుతున్నాం. జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు లోకేష్ మహానాడు తొలిరోజున ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దాం అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతకు ముందు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు.ఎన్టీఆర్ విగ్రహానికి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సీనియర్ నేతలు, మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు. అంజలి ఘటించారు. ఇక మహానాడు రెండో రోజు 1875 క్లస్టర్ల నుంచి వర్చువల్‌గా 10 లక్షల మంది హాజరయ్యారు.

**కాలపురుషుడి సంతకం ఆవిష్కరణ**

మహనాడు వేదిక నుంచి కాలపురుషుడి సంతకం పేరిట రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించిన టిడిపి అధినేత, సిఎం చంద్రబాబుతో కలిసి పార్టీనేతలు ఆవిష్కరించారు.చంద్రబాబు జీవితాన్ని ఆవిష్కరిస్తూ రాసిన కాలపురుషుడి సంతకం పుస్తకాన్ని రూపొందించారు.చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో కీలకంశాలు ఈ పుస్తకంలో పొందుపరిచారు.పుస్తకావిష్కరణలో పలువురు కీలక నేతలు పాల్గొన్నారు.

# విజనరీ పాలనకు వచ్చాం

>> కాశాలు కల్పిస్తున్నామని రామ్మోహన్ నాయుడు వివరించారు.

ఆరోజు మూడు ముక్కలాట ఆడితే ఇవాళ ప్రజా రాజధాని అమరాతిని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఆ రోజు సంక్షోభం ఉంటే ఇవాళ ప్రజలకు సంక్షేమం అందుతోందని తెలిపారు.

చంద్రబాబుపై నమ్మకంతో దావోస్‌లో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఏడాది పాలనలో ఐదేళ్ల విధ్వంస పాలనను తిప్పికొట్టి బ్రాండ్ ఏపీ రూపొందించారని పేర్కొన్నారు.

# మహానాడు సంచలన రికార్డు

>> నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవికాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేష్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేష్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. జెన్-జెడ్ ఏమిఆశిస్తుందో... ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేష్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని లోకేష్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని లోకేష్ వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్‌విసిరానని లోకేష్ గుర్తుచేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీ పై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు.

# ప్రజా పోరాటాలు ఉధృతం

>> కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జల్లి విల్సన్, గుల్జార్ సింగ్ గోరియా, ఆవుల శేఖర్, ఆర్.వెంకట్రావు, ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి ప్రస్తుతం అమలులో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పేదల జీవనాధారాలపై పద్ధతిగా దాడులు చేస్తోందని విమర్శించారు. అధికారంలోకి రాకముందు పేదరికాన్ని నిర్మూలిస్తామని, కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే పనిలో పడ్డారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు కనీస ఉపాధి భరోసా కల్పించే ఈ చట్టానికి ఏడాదికి భారీగా నిధులు కేటాయించాల్సి ఉండగా ఉద్దేశపూర్వకంగా అరకొర నిధులు కేటాయిస్తూ బలహీనపరుస్తున్నారని అన్నారు. 100 రోజుల పనికి హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు 50 రోజులకే పరిమితం చేస్తోందని, కూలీలకు రావాల్సిన వేతనాలను కూడా నెలల తరబడి చెల్లించడం లేదని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ పేదల జీవితాలతో కేంద్రం చెలగాటం ఆడుతోందని డి.రాజా మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, మరోవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఆరోగ్య సేవలు పేదలకు అందని ద్రాక్షలా మారిపోయాయని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు ఐక్యంగా ముందుకు వచ్చి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమన్నారు. దేశంలోని గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచిన ఈ చట్టాన్ని సమాధి చేయాలని కేంద్రం ప్రయత్నించడం దుర్మార్గమని విమర్శించారు. దేశంలో సుమారు 40 శాతం మంది ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్నారని, అలాంటి చట్టాన్ని ఎందుకు రద్దు చేయాలనుకుంటున్నారో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని, సెప్టెంబర్ 15న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇస్తామని కె.రామకృష్ణ ప్రకటించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రజలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ జి రామ్ జి చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. గ్రామీణ పేదల జీవనోపాధిని దెబ్బతీసే ఈ చట్టంపై ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# సిద్దరామయ్య రాజీనామా

>> అనంతరం శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటుచేసి డికెశివకుమార్‌ను శాసనసభా పక్షనేతగా ఎంపికచేసుకోవడం, ముఖ్య మంత్రి అభ్యర్థిగా హైకమాండ్ ఆదేశాలు జారీ చేయడం అన్నీజరిగిపోతాయి. అధిష్టానం సూచనలమేరకే తాను రాజీనామా చేసానని అందరూ హైకమాండ్ ఆదేశాలకే కట్టుబడి ఉంటామని సిద్ధరామయ్య తెలిపారు. రాష్ట్రప్రయోజనాలను ఆశించే వైదొలిగినట్లు తెలిపారు. ఏడుకోట్లమంది కర్ణాటక ప్రజలకు సేవచేసే అదృష్టం లభించిందని రాజ్యాంగమే మాధర్మం అని ప్రజలే మాకు దేవుళ్లు అంటూ సిద్ధరామయ్య ప్రకటించారు.

**జాతీయ రాజకీయాల్లోకి వెళ్లనే వెళ్లను**

జాతీయ రాజకీయాల్లోకి రావాలని, రాజ్యసభ ఎంపికగా వెళ్లాలని హైకమాండ్ సూచించిందని అయితే తాను సున్నితంగా తిరస్కరించానని సిద్ధరామయ్య చెప్పారు. జాతీయ రాజకీయాలపై ఆసక్తిలేదని, కానీ రాజకీయాలనుంచి మాత్రం వైదొలగబోనని, ప్రజలు ఐదేళ్లకాలానికి ఎన్నుకున్నారని, ఇంకా రెండేళ్లు మిగిలే ఉన్నాయని అప్పటివరకూ ఎమ్మెల్యేగానే కొనసాగుతానన్నారు. కాంగ్రెస్‌లో చేరినప్పటినుంచి నన్ను పార్టీ ఆదరించిందన్నారు. సిఎం అవుతానని ఊహించలేదని, అలాంటిది సిఎంగా, ప్రతిపక్షనేతగా రెండేసి పర్యాయాలు సేవలందించినట్లు గుర్తుచేసారు. మేనిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చగలిగానని గుర్తుచేసారు.తొలి యేడాదిలోనే ఐదు గ్యారంటీలు అమలుచేసామన్నారు. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని, పదవికోసం డబ్బుకోసం ఎప్పుడూ పాకులాడలేదని సిఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు.

**బ్రేక్‌ఫాస్ట్‌మీట్‌లోనే డికెపేరు ప్రకటించిన సిద్ధరామయ్య**

ఢిల్లీనుంచి రాగానే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌మీట్ ఏర్పాటుచేసిన సిద్ధరామయ్య ఆ సందర్భంలోనే ముఖ్యమంత్రిగా డికెశివకుమార్ బాధ్యతలు చేపడతారని ప్రకటించారు. సుదీర్ఘకాలంపాటు ముఖ్యమంత్రిగా పనిచేసానని ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా చిత్తశుద్ధితో తన బాధ్యతలు నిర్వర్తించానని, తనకు సహకరించిన కేబినెట్‌సభ్యులు ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్‌నేతలు అందరికీ సిఎం పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఢిల్లీకివెళ్లి కాంగ్రెస్‌నేతరాహుల్ గాంధీతో కూడా భేటీ అవుతున్నారు. శనివారంజరిగిన సీఎల్పీసమావేశంలోనే శివకుమార్ పేరు వెల్లడిస్తారని అందరూ చెపుతున్నారు. అయితే పార్టీపరంగాను, అధికారికంగాను శివకుమార్‌ప్రకటన వెల్లడి కావాల్సి ఉంది.

**30వ తేదీనే డికెప్రమాణ స్వీకారం**

ముఖ్యమంత్రి అభ్యర్థిగా హైకమాండ్ నేరుగాప్రకటించకపోయినప్పటికీ ఢిల్లీలో సిద్ధరామయ్య భేటీ తర్వాత డికెశివకుమార్‌పేరు ప్రకటిస్తారని చెపుతున్నారు. అలాగే సిద్ధరామయ్య వర్గానికి కేబినెట్‌లో సముచిత బెర్త్‌లు ఉండాలని ఆ వర్గం పట్టుబడుతోంది. అయితే ప్రాధాన్యతా క్రమంలోనే కేబినెట్ బెర్త్‌లు ఉంటాయని డికెవర్గం ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. అలాగే మరో ఇద్దరు డిప్యూటీ సిఎంలు ఉండాలని వారు దళిత, వెనుకబడిన వర్గాలకు చెందినవారై ఉండాలని కూడా సిద్ధరామయ్య ప్రతిపాదించారని అంచనా. వాటన్నింటిపైనా చర్చించేందుకే ఆయన ఢిల్లీ వెళ్లారని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే ఏడాదిగా సాగుతున్న ఈ సిఎం వివాదం ఐదురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత అందులోనూ కేరళ పరిస్థితి సద్దుమణగడంతో కర్ణాటకలో నాయకత్వ మార్పుపై పతాకస్థాయి రాజకీయాలు చోటుచేసుకున్నాయి. చివరకు డికెకు ట్రాక్ క్లియర్ కావడంతో ఆయన 30వ తేదీనే ప్రమాణస్వీకారం చేస్తారని ఆయనవర్గం సంబరాల్లో మునిగితేలుతోంది.

## వారం - వర్జ్యం

29-05-2026, అధికజ్యేష్ఠ శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
త్రయోదశి ఉ.9.51, స్వాతి ఉ.10.38
వర్జ్యం : సా.4.52-సా.6.39
దు.ఉ.8.09-ఉ.9.01,2)మ.12.30-మ.1.22
శుభసమయం : ఉ.6.30-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగములో అనుకూల వాతావరణము ఏర్పడుతుంది. పెద్దల నుండి సలహాలు సూచనలను తీసుకుంటారు.

**వృషభం:** గ్రూప్ రాజకీయములకు దూరముగా ఉండుట మేలని గ్రహిస్తారు. పదవులు సంప్రాప్తిస్తాయి.

**మిథునం:** తప్పించు తిరుగువాడు ధన్యుడు సుమతీ అను దానిని కుటుంబ బాధ్యతలలో వర్తింప చేయరు. నూతన విద్యావకాశాలు.

**కర్కాటకం:** సోదరీ వర్గీయుల నుండి, సన్నిహితుల నుండి వినూత్న రీతిలో రాజీ యత్నములు వస్తాయి.వాహనాలు కొనుగోలు.

**సింహం:** ఆర్థిక సంబంధిత విషయముల మీద, మీ దృష్టిని కేంద్రీకరించ వలసి వస్తుంది. విద్యావకాశాలు కలవు.

**కన్య:** మంచితనం, కార్యదక్షత, నైతిక ధర్మం ఇవన్నీ బరువుగా పరిణమిస్తాయి. ఆరోగ్య నియమాలను పాటిస్తారు. వాహన సౌఖ్యం.

**తుల:** మీరు అనుకున్న పనిని సాధించి విజయమును, లబ్ధిని పొందగలుగుతారు. ప్రజాకర్షణ ఏర్పడి ఉపయోగపడుతుంది.

**వృశ్చికం:** సమాజములో పలుకుబడి, గౌరవ ప్రతిష్ఠలు గల వ్యక్తుల సహకారము లభించుటవలన లాభము చేకూరుతుంది.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, శుభకార్యములకు, ధనము బాగా ఖర్చు చేయవలసి వస్తుంది. కొత్త పరిచయాలు.

**మకరం:** మీ గురించి చెడుగా ప్రచారము చేసే వ్యక్తులకు దూరము ఉండుట మంచిది. విలువైన సమాచారం అందుతుంది.

**కుంభం:** సంతానము యొక్క విద్యా విషయముల మీద మీ దృష్టిని కేంద్రీ కరిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** గృహనిర్మాణము, భూమి కొనుగోలు మొదలైన విషయములు నెమ్మదిగా సానుకూల పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాల్పుల విరమణ పొడిగింపు ముసాయిదా ఆమోదం

## శుద్ధిచేసిన యురేనియం నిల్వలపై చర్చకు యుఎస్ ఓకే

**వాషింగ్టన్, టెహ్రాన్, మే 28:** అమెరికా, ఇరాన్ 60 రోజుల కాల్పుల విరమణ పొడిగింపు కోసం ఒక ముసాయిదా ఒప్పందాన్ని అంగీకరించాయి, అయితే ఈ అవగాహన పత్రానికి ఇంకా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలపాల్సి ఉంది. కాల్పుల విరమణను పొడిగించడానికి మరియు ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు ప్రారంభించడానికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయని యాక్సియోస్ ఏజెన్సీ ఉటంకించింది. ఈ సంస్థ నివేదిక ప్రకారం, ఈ ఒప్పందానికి ఇరాన్ కూడా ఇంకా అంగీకరించలేదు. ఒప్పందం యొక్క ముసాయిదాపై కసరత్తు జరిగిందని మరియు మంగళవారం నాటికి చాలా వరకు ఆమోదించారని అయితే ఇరు పక్షాల ఉన్నత నాయకత్వం ఇంకా తమ ఆమోదం తెలపాల్సి ఉందని ఆ నివేదిక పేర్కొంది. ఒప్పందం వివరాల గురించి ట్రంప్‌కు తెలియజేసినప్పటికీ, ఆయన వెంటనే దానిపై సంతకం చేయలేదు మరియు దాని గురించి ఆలోచించడానికి నాకు రెండు రోజులు కావాలని చెప్పినట్లు ఒక అమెరికా అధికారిని ఉటంకిస్తూ యాక్సియోస్ నివేదించింది. అణు ఆయుధం, యురేనియం, హోర్ముజ్, ఇరాన్ చమురు వీటిపైనే చర్చలు కొలిక్కివచ్చినట్లు సమాచారం.

60 రోజుల ఈ అవగాహన ఒప్పందంలో హర్ముజ్ జలసంధి గుండా నౌకల స్వేచ్ఛా రాకపోకలు కూడా ఉంటాయి. ఈ వ్యూహాత్మక మార్గం గుండా వెళ్లే నౌకల నుండి ఇస్లామిక్ రిపబ్లిక్ సుంకాలు వసూలు చేయలేదు. ఆ జలసంధిలో ఎలాంటి వేధింపులు ఉండవని, అలాగే 30 రోజుల్లోగా ఆ జలమార్గం నుండి అన్ని మందుపాతరలను తొలగించాలని ఇరాన్‌ను ఆదేశించాల్సి ఉంటుందని ఒక అమెరికా అధికారి ఆ పత్రికకు తెలిపారు. అమెరికా నావికా దిగ్బంధనం విషయానికొస్తే, హోర్ముజ్ జలసంధి గుండా వాణిజ్య నౌకాయానం ఏ స్థాయిలో పునరుద్ధరించబడుతుందో, అందుకు సమాంతరంగా దిగ్బంధం ఎత్తివేస్తామని ఆ అమెరికా అధికారి చెప్పారు. ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంలో ఆంక్షలు మరో ముఖ్యమైన అంశం కాగా, ఇరాన్ స్వేచ్ఛగా చమురును విక్రయించుకునేందుకు వీలుగా కొన్ని ఆంక్షల మినహాయింపులు ఇచ్చేందుకు అమెరికా సిద్ధంగా ఉంది. అణు ఆయుధాన్ని తయారు చేయబోమని ఇరాన్ ఇచ్చే హామీ కూడా ఈ ఒప్పందంలో ఉంటుందని నివేదిక పేర్కొంది. 60 రోజుల కాల్పుల విరమణ కాలంలో, ఇరాన్ వద్ద ఉన్న అత్యంత సుసంపన్నం చేసిన యురేనియంను వదులుకోవాలి, ఇరాన్ సుసంపన్నతకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణపై ఇరుపక్షాలు చర్చలు జరుపుతాయి. స్తంభింపజేసిన ఇరాన్ నిధులు, ఆంక్షలు అనే రెండు అంశాలపై చర్చల సందర్భంగా చర్చించడానికి అమెరికా కూడా కట్టుబడి ఉంది.

# సమస్యలు పరిష్కరిస్తాం

>> మానిటరింగ్ వంటి సాంకేతిక చర్యలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.జీఎం సోయా దిగుమతులు, ఫిష్ మీల్ లభ్యత, దిగుమతి లైసెన్సులు, ఎగుమతి పోటీతత్వం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపనున్నట్లు వెల్లడించారు. ఆక్వా రైతుల సంక్షేమం, ఫీడ్ పరిశ్రమ స్థిరత్వం, ఎగుమతుల వృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని, అన్ని భాగస్వామ్యులు పరస్పర సహకారంతో ముందుకు రావాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్, అధికారులు, ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమరెడ్డి, ఏపీసీ సభ్యులు, ఏపీఎస్ఏడీప సభ్యులు, రైతు సంఘాలు, ఫీడ్ తయారీదారులు, ఎగుమతిదారుల సంఘాలు, పరిశ్రమ ప్రతినిధులు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.

# విజయ సాయి విచారణ పూర్తి

>> విజయసాయిరెడ్డి రెండుసార్లు విచారణకు హాజరయ్యారు. కుంభకోణానికి సంబంధించి జరిగిన విధాన నిర్ణయాలు, రహస్య ఆర్థిక లావాదేవీకీలపై ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. బ్యాంకు లావాదేవీలు, విజయసాయి అందించిన వివరాలపై అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది.అయితే విజయసాయిరెడ్డి ఈ విచారణలో సైతం ఇడి సహకరించలేదని తెలుస్తోంది. తనను అనవసరం తరచు విచారణకు పిలిపించడం సరికాదని ఆయన వాదించారంటున్నారు. పిలిస్తే వస్తాను, ఇంత కన్నా నా దగ్గర అప్డేట్ ఏముంటదని ఆయన ఇడిని ప్రశ్నించారంటున్నారు. విచారణ అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసు దర్యాప్తులో భాగంగా గతంలో సీజ్ చేసిన మొబైల్ ఫోన్లలోని వివరాలను సేకరించారు. ఈ కేసుతో నాకు సంబంధం లేదు. నేను ఎవరి పేర్లూ చెప్పలేదు. మద్యం కుంభకోణానికి సంబంధించిన విషయాలన్నీ రాజ్ కెసిరెడ్డికి తెలుసని చెప్పారు. అని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఉగ్రనరసింహం లోకేష్ దెబ్బకు గొడ్డలి పార్టీ పరార్

**- పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



మహానాడులో ప్రసంగిస్తున్న గోరంట్ల

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** విజన్ 2020తో రాష్ట్ర గతిని, స్థితిని మార్చిన నాయ కుడు చంద్రబాబు అని పొలిట్‌బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఈ కార్య క్రమంలో 44 ఏళ్ల టీడీపీ ప్రస్థానంపై ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రసంగించారు. ఇంత ఎండల్లో మహానాడు సాధ్యమేనా అని అనుమానం కలిగిందని.. వర్చువల్‌గా 7.5 లక్షల మంది కలిసేలా టెక్నాలజీని వినియోగించి చూపించిన నేత లోకేశ్ అని కొనియాడారు. దేశానికే దిక్సూచిగా లోకేశ్ మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పులి కడుపున పులే పుడుతుందని... పెద్ద పులి సాధువు... చిన్న పులి ఉగ్రనరసింహమన్నారు. ఈ ఉగ్రనరసింహం దెబ్బకు గొడ్డలి పార్టీ పరార్ అంటూ వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఐక్యత కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధాన పాత్ర పోషిస్తున్న నేత లోకేశ్ అని తెలిపారు. మహిళలకు కేంద్రం ఇచ్చినా ఇవ్వకున్నా 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామనడం అభినందనీయ మన్నారు. కార్యకర్తలకు, నాయకులకు మనో ధైర్యం చంద్ర బాబు, లోకేశ్ అని చెప్పారు. ఎన్టీ ఆర్.. కాంగ్రెస్‌ను మట్టి కరిపించారనే అక్కసుతో పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, భారతరత్న ఇవ్వలేదని విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అన్న ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేలా కృషి చేద్దామని గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాకు, మనకు ఆరాధ్య దైవం. రాజకీయాల్లోకి వద్దామని అనుకుంటున్నా అని ఎన్టీఆర్ హింట్ ఇచ్చేవారు. 1982 మార్చి 28న ఆదర్శ్ నగర్‌లో ప్రకటన చేశారు. పెద్ద పెద్ద వాళ్లు ఎవరు రాలేదు. సామాన్యులు మాత్రమే ఎన్టీఆర్‌కి అండగా నిలిచారు. పేదవాడు అంబలి ఇస్తే తాగేవాడు ఎన్టీఆర్. 7 నెలల పాటు తుఫాను, ఎండలు ఉన్నా ఎన్టీఆర్ పాదయాత్ర చేశారు. 9 నెలల్లో అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారు అని తెలిపారు. ఎన్టీఆర్ ఏ చిత్రం తీసినా 300 రోజులు ఆడేవని.. ఆ రోజుల్లోనే రాజకీయాల్లోకి వచ్చారని గోరంట్ల బుచ్చయ్య అన్నారు. సమస్యలు ఎదుర్కొని నీతివంతమైన పరిపాలన సాగించారన్నారు. నెల రోజుల్లో ఇందిరా గాంధీని ఎదిరించి అధికారంలోకి వచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌ను సాగు, మంచినీరు ఇచ్చేవిధంగా తెలుగు గంగకు శ్రీకారం చుట్టారన్నారు.

మిగులు జలాల పేరుతో తెలుగు గంగను వైఎస్ఆర్ అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎన్టీ రామారావుపై అవినీతి ఆరోపణలు చేసి కోర్టుకు రాకుండా వైఎస్ఆర్ తప్పుకున్నారని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పెట్టిన పథకాలను దేశమే ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగిందని అన్నారు.

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళి

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. పేద, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకిత భావం నేటికీ ప్రజల హృదయాల్లో శాశ్వత స్ఫూర్తిగా నిలిచిందన్నారు. చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలు తరతరాలకు గుర్తుంటాయన్నారు. ఎన్టీఆర్ జీవితం, ఆశయాలు అసంఖ్యాకమైన వ్యక్తులకు అపారమైన స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని కొనిడాయారు. చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజల కోసం ఆయన కలలను సాకారం చేయ డానికి కట్టుబడి ఉందని "ఎక్స్" వేదికగా తెలిపారు.



ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

# మహాపురుషుడు నందమూరి తారక రామారావు

## 'ఎక్స్' వేదికగా ఎన్టీఆర్‌కు చంద్రబాబు నివాళి

**విజయవాడ,మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు, మహాపురుషులౌతారు అనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్ అని "ఎక్స్" వేదికగా చంద్రబాబు కొనియాడారు. 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఆయన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడన్నారు. సినీ వినీలాకాశంలో రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసిన ఆయన రాజకీయ రంగంలో ధృవతారగా వెలిగారని తెలిపారు. తెలుగు ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిన ఆధునిక సంఘ సంస్కర్త ఎన్టీఆర్ అన్నారు. ఆ యుగ పురుషుడికి చంద్రబాబు శ్రద్ధాంజలి ఘటించారు.

**తాతా మీరే తెలుగు ప్రజల కీర్తి : మంత్రి నారా లోకేశ్**

తెలుగుజాతి ఆత్మగౌరవంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారని మంత్రి లోకేశ్ అన్నారు. అణగారిన వర్గాలకు అండగా పసుపు జెండాని నిలబెట్టారని తెలిపారు. మహిళా సాధికారతకు బాటలు వేశారన్నారు. ప్రజల కోసం ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీని అంకితం చేశారని లోకేశ్ గుర్తుచేశారు. సంక్షేమానికి చిరునామా ఎన్టీఆర్ అన్నారు. అన్నా అంటే నేనున్నానంటూ ఆదుకున్నారని గుర్తుచేశారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మరణంలేని మహా మనిషి ఎన్టీఆర్‌కు లోకేశ్ జోహార్లు తెలిపారు. తాతా మీరే తెలుగు ప్రజల కీర్తి మీరే తమకు నిత్యనూతన స్ఫూర్తి అంటూ లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మహానాడులో సత్తా చాటిన తల్లీ, కొడుకులు

**- రాష్ట్రంలో రాప్తాడుకు 5వ స్థానం, ధర్మవరానికి 8వ స్థానం**

**అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వర్చువల్ మహానాడులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సత్తా చాటారు. ప్రతి క్లస్టర్ పరిధిలో వేలాది మంది కార్యకర్తలు మహానాడుకు హాజరు కావడంతో రాయలసీమలోనే రాప్తాడు, ధర్మవరం నియోజవర్గాలు టాప్ ప్లేస్‌లో నిలిచాయి. రెండు రోజుల్లో కలిపి వేల మంది కార్యకర్తలు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలనుంచి మహానాడులో పాల్గొన్నారు. దీంతో రాప్తాడుకు రాష్ట్రంలో 5వ స్థానం దక్కింది. రాయలసీమలో టాప్ ప్లేస్‌లో నిలిచింది. రాష్ట్రంలోని 18వందలకు పైగా ఉన్న క్లస్టర్లలో రామగిరి 10వ క్లస్టర్ 7వ స్థానం దక్కించుకోవడం విశేషం. ఇక ధర్మవరం నియోజకవర్గం నుంచి కూడా దాదాపు అదే స్థాయిలో కార్యకర్తలు హాజరయ్యారు. రెండు రోజుల్లో వేల మంది హాజరుతో 8వ స్థానంలో నిలిచారు. కేంద్ర పార్టీ కార్యాలయంలో జరిగిన మహానాడు వేదికగా ఈ వివరాలను మంత్రి పయ్యావుల కేశవ్ చదివి వినిపించారు. ఇలా రెండు నియోజకవర్గాలు అగ్రస్థానంలో నిలవడంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు.

దాదాపు పది రోజుల నుంచి మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లు చేశామన్నారు.

# ఎన్టీఆర్‌ది మరణం లేని జననం

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద పురందేశ్వరి నివాళి

### 103వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నివాళులర్పించిన ఎన్టీఆర్ కుటుంబసభ్యులు, అభిమానులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సిఎం నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రముఖులు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద దగ్గుబాటి దంపతులు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, వైసీపీ నేత లక్ష్మీపార్వతి తదితరులు ఎన్టీఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి అంజలి ఘటించారు. ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, సినీప్రముఖులు.. ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. నారా భువనేశ్వరి, కుమారుడు నందమూరి రామకృష్ణ, మాజీమంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, సినీనటుడు మాగంటి రాజేంద్రప్రసాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.

**ఎన్టీఆర్‌ది మరణం లేని జననం: పురందేశ్వరి**

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి దంపతులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ విగ్రహాలు స్థాపించడం పరిపాటన్నారు. తెలుగువారు ఎక్కడున్నా.. అందరిపై ఎన్టీఆర్ ఆశీర్వాదం ఉంటుందన్నారు. ప్రజానాయకుడిగా.. రాజకీయాలంటే ప్రజాసేవ అని ఎన్టీఆర్ రుజువు చేశారని తెలిపారు. ఎన్టీఆర్‌ది మరణం లేని జననమని.. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని కొనియాడారు.

**మోత్కుపల్లి భావోద్వేగం..**

ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుని మోత్కుపల్లి నర్సింహులు భావోద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ లాంటి మనసున్న నాయకుడిని మళ్లీ చూడలే మన్నారు. ఎన్టీఆర్ మళ్లీ పుట్టాలని కోరుకుంటు న్నానని.. భోగాల కోసం, డబ్బు కోసం ఎగబడే వాడు నాయకుడు కాదన్నారు. అర్ధ రూపాయి లేకున్నా.. ఎన్టీఆర్ వలనే నేను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పుకొచ్చారు. 'మాదిగ బిడ్డనైన నాకు.. తండ్రి మాదిరి దగ్గరుండి నా పెళ్లి చేశారు' అని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడున్న నాయకులు దోపిడీతో కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. మాదిగలను పైకితెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు ఉంటుందని వెల్లడించారు.

**ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నారు: లక్ష్మీపార్వతి**

ఎన్టీఆర్ చనిపోయినా ప్రజల గుండెల్లో ఇప్పటికీ నిలిచే ఉన్నారని లక్ష్మీపార్వతి అన్నారు. అలాంటి మహానుభావుడికి ఇల్లాలిగా ఉండటం తన అదృష్టమని చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తానని తెలిపారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెలుగు వారంతా ఆయన్ని స్మరిం చుకుంటున్నారన్నారు. కొందరు ఆయన పార్టీని ఆయన పేరును వాడుకుంటున్నా.. ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇలాంటి వారు బతికున్నా చనిపోయినట్లే అని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమీర్‌పేట్ మైత్రివనంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి.. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం పనిచేయాలని కోరుతున్నట్లు తెలిపారు.



ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న నారా భువనేశ్వరి, కుమారుడు రామకృష్ణ తదితరులు

**ఎన్టీఆర్‌కు నాగం జనార్దన్ నివాళులు**

ఎన్టీఆర్‌కు మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లాయర్లు, డాక్టర్లు, మేధావులకు టికెట్ ఇచ్చి గెలిచి.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు ఎన్టీ ఆర్ అని అన్నారు. అవినీతి లేని పాలన.. పేదల సంక్షేమం కోసం పనిచేసిన ప్రభుత్వం ఎన్టీఆర్ ది అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో, దేశంలో నేడు అవి నీతి పెరుగుతోందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో అవినీతిపైన పోరాటం చేయాలని

# తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకు డి.సిఎంపవన్ కల్యాణ్ నివాళి

**విజయవాడ,మే28, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం ఓ పోస్టు చేసారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని రాజకీయ జీవితంలోకి వచ్చి ప్రజాపక్షం వహించిన దివంగత నేత ఎన్టీరామారావు గారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అందించిన సేవలు మరువలేనివి. ఎన్టీ రామారావు గారు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. రూ.2లకే కిలోబియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో పని చేశారు. ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తోంద్ది అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఆకాశమే హద్దుగా టిడిపి కార్యకర్తలు ఎదిగే పరిస్థితి వస్తుంది : సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే28, ప్రభాతవార్తప్రతినిధి:** వర్చువల్ మహానాడు అదరగొట్టిందని ఇది సరికొత్త అనుభవమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు.వర్చువల్ మహానాడుకు 16.75 లక్షల మంది రావడం కొత్త అనుభవమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మహానాడు సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు. ప్రపంచంలోనే హైబ్రిడ్ కాన్ఫరెన్స్ ఎలా పెట్టాలో మహానాడు చూపిందని వివరించారు. ఇదో పెద్ద ప్రయోగమని 1875 క్లస్టర్లు, 12 దేశాల ప్రజలు ఆన్‌లైన్‌లోకి వచ్చారని తెలిపారు. రికార్డు సృష్టించడం, తిరగరాయడం, దాన్ని బద్దలుకొట్టడం టీడీపీకే సాధ్యమని స్పష్టంచేశారు. వర్చువల్ మహానాడు ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిందని చంద్రబాబు తెలిపారు. ప్రతి మహానాడులో తీర్మానాలపై జోక్యం చేసుకునేవాడినని పేర్కొన్నారు. కానీ ఈసారి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మాత్రమే తీర్మానం చేశానని చెప్పారు. ప్రతి తీర్మానంపై 23 నెలల పాలనను విశ్లేషించారన్నారు. పార్టీ ఏం సాధించింది? భవిష్యత్తులో ఏం సాధిస్తుందని చెప్పారని వివరించారు. కార్యకర్తే అధినేత అనేది ఈ మహానాడులో అడుగడుగునా కనిపించిందని వెల్లడించారు. రామ్మోహన్ బాగా చదువుకున్నారని, రాజకీయాలు కూడా బాగా చేస్తున్నారని అభినందించారు. రామ్మోహన్ మూడోసారి ఎంపీ అయ్యారని, నాలుగోసారి కూడా ఎంపీ అవుతారని చంద్రబాబు జోస్యం చెప్పారు. అనిత టీచర్ నుంచి హోంమంత్రి వరకు అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. ఆకాశమే హద్దుగా కార్యకర్తలు ఎదిగే పరిస్థితి వస్తుందన్నారు. యువ నాయకులు ఒకరికొకరు పోటీ పడుతున్నారని, మిమ్మల్ని చూసిన తర్వాత తాను కూడా పోటీ పడాల్సి వస్తుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# మహానాడు చరిత్రలో తెలుగుదేశం పార్టీ సరికొత్త అధ్యాయం

**విజయవాడ, మే 28,ప్రభాతవార్తప్రతి నిధి :** హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడు చరిత్రలో తెలుగుదేశం పార్టీ సరికొత్త అధ్యాయం చేర్చింది. ఖర్చు తగ్గించే పొదుపు చర్యల్లో భాగంగా టీడీపీ అధిష్ఠానం తొలిసారి ప్రవేశపెట్టిన హైబ్రిడ్ వర్చువల్ విధానం మొదటిరోజు అద్భుతంగా సాగింది. దేశంలోనే ఇంత భారీస్థాయిలో వర్చువల్ సదస్సు జరుపుకున్న తొలి ప్రాంతీయ పార్టీగా టీడీపీ రికార్డు సృష్టించింది. యాప్ ద్వారా డిజిటల్ అటెండెన్స్ నమోదు చేయగా హాజరు శాతంలో నూజివీడు నియోజకవర్గం 10 క్లస్టర్లలో 9,991 మందితో నూరు శాతం హాజరుతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో నెల్లూరు జిల్లా కోవూరు, గోపాలపురం, కందుకూరు, ప్రొద్దుటూరు నియోజకవర్గాలు నిలవగా అధినేత చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం 7,310 మందితో నూరు శాతం హాజరుతో టాప్10లో నిలిచి ప్రత్యేకతను చాటుకుంది. నేడు రెండో రోజు మహానాడు సమావేశాలకు భారీగా జనం తరలివచ్చారు. అదేవిధంగా నేడు ఎన్టీఆర్ జయంతి కావడంతో సమావేశాలకు భారీ ఏర్పాట్లు చేశారు. పొదుపు చర్యల్లో భాగంగా తొలిసారి వర్చువల్ విధానంలో మహానాడును నిర్వహిస్తున్నారు.

# రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చిన నాయకుడు చంద్రబాబు : హోం మంత్రిఅనిత

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి :** ఏపీని ఐటీ హబ్‌గా మార్చిన నాయకుడు చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. రూ.16 వేల కోట్ల లోటుబడ్జెట్‌తో ఏపీ నిర్మాణం ప్రారంభమైం దన్నారు. దార్శనికత గల నాయకత్వంలో ఆరోజే అమరావతిని తెచ్చిపెట్టిందని తెలిపారు. 2014 నుంచి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని వివరించారు. 2019 నుంచి 2024 వరకు విధ్వంస పాలన కొనసాగిందని ఆరోపించారు. ప్రజా వేదికను కూల్చి పరిపాలన ప్రారంభిం చారని విమర్శించారు. యువత గళం వినిపిం చేందుకు లోకేశ్ యువగళం చేపట్టారన్నారు. జగన్ మాదిరిగా గొడ్డళ్లు, కత్తులు చేతపెట్టి పాలన సాగించలేదని అనిత తెలిపారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన నాయకుడిని రక్షించే యత్నం చేశారని ఆరోపించారు. అధికారంలో ఉన్నా లేకపోయినా పేదలకు సేవ చేశారన్నారు. సంక్షేమ పథకాలను ఇంటికి వెళ్లి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొనసాగాలని పేర్కొన్నారు. మరో 1520 ఏళ్లు ఇదే ప్రభుత్వం కొనసాగాల్సి న అవసరం ఉందని, ఇలాగే కొనసాగితే 2047 నాటికి ప్రపంచంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉంటుందని వివరించారు.



# చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సుభిక్షం

**టిడిసి జాతీయ అధికార ప్రతినిధి నర్సిరెడ్డి**

**విజయవాడ మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సరెడ్డి అన్నారు. తెలుగు జాతి కీర్తి కోసం ఆయన ఎంత ముందుకు వెళ్లినా ఆయన వెనుక నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎంత ఎక్కువగాలి వస్తే గాలిపటం అంత పైకి ఎగురుతుంది. అలాగే ఎన్నో ఇబ్బందులు, అవరోధాలు ఎదుర్కొని ఎదిగిన నారా లోకేశ్ నాయకత్వంలో భవిష్యత్తులో పార్టీ మరింత రాటుదేలుతుందన్నారు. రాజకీయాల్లో పాత కాలపు క్షమించే ధోరణలు ఇప్పుడు ఉండవని, యవనాయకత్వంలో వ్యూహాలు చాలా పక్కాగా ఉంటాయని తెలిపారు.

# కృష్ణదేవరాయల రాజనీతిని ఆచరణలో పెట్టిన మహానేత ఎన్టీఆర్ : డాక్టర్ మేడసాని మోహన్

**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** సాహిత్యం, సంస్కృతి, ప్రజాపాలనకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, కృష్ణదేవరాయు ల రాజనీతిని తన పాలనలో ఆచరణలో పెట్టిన మహానేత నందమూరి తారక రామారావు అని హెచ్‌డిపిపి సెక్రటరీ డాక్టర్ మేడసాని మోహన్ కొని యాడారు. గురువారం తిరుపతిలోని అన్నమా చార్య కళామందిరంలో టిటిడి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ, "ఆముక్తమాల్యద"లోని రాజధర్మ సారాన్ని ఎన్టీఆర్ తన పాలనలో అమలు చేశారని తెలిపారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, నిస్వార్థ పాలన అందించిన దూరదృష్టి నాయకుడిగా ఎన్టీఆర్ నిలిచారన్నారు. తెలుగు సాహిత్యకారులు, కళాకారులను ఆయన విశేషంగా ప్రోత్సహించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ దైవ పాత్రలను పోషించేముందు ఎన్టీఆర్ ఆ పాత్రలో పూర్తిగా లీనమయ్యేవారని, అదే ఆయన నటనా వైశిష్ట్యమని వివరించారు. నాటకాలలో దైవత్వ పాత్రలు పోషించే కళాకారులు అదే పందాను అనుసరించారన్నారు. పద్మశ్రీ శోభారాజ్ మాట్లాడుతూ, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై అన్నమయ్య విగ్రహ స్థాపనకు ఎన్టీఆర్ వెంటనే స్పందించి ఆ కలను సాకారం చేశారని గుర్తు చేశారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ. ఆనందరాజు, శ్వేతా ఇంఛార్జీ డైరెక్టర్ సువర్ణమ్మ, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

# జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం - అచ్చెన్నాయుడు

**విజయవాడ మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉన్నవాటినీ వెళ్లగొట్టారని విమర్శించారు. తెదేపా మహానాయుడలో ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో అన్న క్యాంటీన్లు తొలగించారు. పేదలు రూ.5కే కడుపునిండా తినే పథకాన్ని ఎత్తివేయొద్దని శాసనసభలో కోరినా వినిపించుకోలేదు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని పేదల సంక్షేమానికి ఖర్చు చేయొచ్చు. రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు. 24 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రూ.24 అలక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. ప్రజలు, ప్రాంతాల మధ్య జగన్ తగవులు పెట్టి 3 రాజధానులన్నారు. మూడు ప్రాంతాల్లోనూ వైకాపాకు ప్రజలు కుర్రుకాల్చి వాతపెట్టారు.

# దేశచరిత్రలో ఎక్కడ జలం ఉంటే అక్కడ నాగరికతల అభివృద్ధి

**- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు**

**సచివాలయం,మే 28,ప్రభాతవార్త :** దేశ చరిత్రలో ఎక్కడ జలం ఉంటే అక్కడ అభివృద్ధి నాగరికత ఉంటుందని రాష్ట్ర జలాల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రెండో రోజు మహానాడు కార్యక్రమం లో భాగంగా జలవనరుల శాఖ పై ప్రతిపాదిస్తూ పల్లెల నుంచి పట్టణాల నుంచి..మహానగరాలుగా అభివృద్ధి చెందిన పరిస్థితికి తెలుగుదేశం పార్టీ కారణమని తెలిపారు. ఈ సత్యాన్ని గ్రహించే... ఆనాడు అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ గురించి మాట్లాడాల్సి వస్తే..తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం పార్టీ తర్వాత అనే విధంగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటికి రాష్ట్ర ఇరిగేషన్ శాఖని గత ఐదేళ్ళ కాలంలో నిర్వీర్యం చేసి రూ.18వేల కోట్లు అప్పు లు మిగిల్చి వారసత్వంగా ఇచ్చిన పరిస్థితి .హంద్రీనీవా రాయలసీమ జీవనాడి అటువంటి హంద్రీనీవా ఐదేళ్ళ కాలంలో అడుగు లేదన్నారు.

# ఢిల్లీలోని ఎపి భవన్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**విజయవాడ మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు కొనియాడారు. ఏపీ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు. సినిమా రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ సరికొత్త ప్రభంజనం సృష్టించి తెలుగు జాతిని ఆత్మగౌరవాన్ని సరికొత్త ప్రభంజనం సృష్టించి తెలుగు జాతి ఖ్యాతిని ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెపిపన మహోన్నత నేత అని పేర్కొన్నారు.

పేదరికం లేని సమాజం కోసం రూ.2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి విప్లవాత్మకమైన, చరిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

# మా జీవితాల్లో వెలుగులు నింపారు:ట్రాన్స్‌జెండర్ వర్షిణి

**విజయవాడ మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్యం వచ్చాక ఏ ప్రభుత్వమూ ఏ రాజకీయ నాయకులు చేయని ఆలోచనలు కూటమిప్రభుత్వంలో చేసి ట్రాన్స్‌జెండర్ల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ట్రాన్స్‌జెండర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి వ్యక్తిగత సహాయకురాలు వర్షిణి చెప్పారు. ప్రత్యేకంగా సంక్షేమం బోర్డు ఏర్పాటు చేసిన అందులో ట్రాన్స్‌జెండర్‌ను నియమించడం ఎవరికీ సాధ్యం కాని గొప్ప ఆలోచనని అభివర్ణించారు. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వంలో పింఛన్లు, ఇళ్ల వంటివి కల్పించి సమాజంలో తమకూ గుర్తింపు తీసుకొచ్చారి వివరించారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

**AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
(ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)
నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001, రాజస్థాన్, (ఇండియా)
(CIN: L36911RJ1996PLC011381)

**2002 యొక్క సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్**

రుణఖాతా నిరర్థక ఆస్తి అయినందున, పట్టికలో ఇచ్చిన విధంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు (అందరూ ఏక మొత్తంగా రుణగ్రహీతలుగా రిఫర్ చేయబడతారు)కు, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002" యొక్క సెక్షన్ 13(2) క్రింద అందువలన అధీకృత అధికారి 60 రోజుల డిమాండ్ నోటీస్ జారీ చేసారు. ఆ నోటీస్ ప్రకారం రుణగ్రహీతలు 60 రోజులలో మొత్తం సొమ్ము డిపాజిట్ చేయకపోతే, క్రింద పేర్కొన్న తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తులు యొక్క వేలం నుండి సొమ్ము రికవరీ చేయబడుతుంది. అందువలన మీరు రుణగ్రహీతలు డిమాండ్ నోటీస్ యొక్క తేదీ నుండి 60 రోజులలోపుగా రుణ బకాయి మొత్తం అంతా భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో సహా డిపాజిట్ చేయవలసినదిగా తెలియజేయడమైనది. లేని పక్షంలో సదరు చట్టం యొక్క 13(4) మరియు 14 ఏర్పాట్లు అనుసరించి, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తులు యొక్క విక్రయం కొరకు తన స్వాధీనంలోకి తీసుకొనే స్వేచ్ఛ కలిగి ఉన్నారు.
రుణగ్రహీలు గమనించవలసినదిగా, ఈ నోటీస్ స్వీకరించిన తర్వాత 2002 చట్టం యొక్క సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం మీరు ఏవైనా సెక్యూర్డ్ ఆస్తులకు అమ్మకం, లీజు లేదా ఇతరత్రా, సెక్యూర్డ్ క్రెడిటార్ రాతపూర్వ ముందస్తు అనుమతిలేకుండా బదిలీ చేయడం నిషేధం మరియు నిలుపుదల చేయబడినారు.
ది సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 చట్టం యొక్క సెక్షన్ 13(8) r/w నిబంధన 3(5) వైపు రుణగ్రహీతల దృష్టికి ఆకర్షించడమైనది. రుణగ్రహీతల పూర్తి రుణబకాయి మొత్తాలను క్రింద పేర్కొన్న విధంగా వేలం ప్రకటన యొక్క ప్రచురణకు ముందే చెల్లించినట్లయితే సెక్యూర్డ్ ఆస్తి తిరిగి పొందే హక్కు కలిగి ఉంటారు. ఆపై దాని ఉనికి ఉండదు. ఆగిపోతుంది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
| --- | --- |
| (రుణ ఖాతా నెం.) 2406262157371913 & 9001231646887301, M/s జయలక్ష్మి వెజిటబుల్ మర్చంట్స్, దాని యజమాని శ్రీ యెర్రమ్‌శెట్టి సుబ్బారావు ద్వారా (రుణగ్రహీత), శ్రీ యెర్రమ్‌శెట్టి సుబ్బారావు S/o శ్రీ సాయిబాబు యెర్రమ్‌శెట్టి (తాకట్టుదారు), శ్రీమతి యెర్రమ్‌శెట్టి జయలక్ష్మి W/o శ్రీ యెర్రమ్‌శెట్టి సుబ్బారావు (హామీదారు) | 19.05.2026 రూ.48,14,288 + 38,85,239 = రూ.86,99,527 (రూపాయలు ఎనభై ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై ఏడు మాత్రమే) 18.05.2026 నాటికి |

**తనఖా ఆస్తి యొక్క వివరణ**
తాకట్టు యొక్క షెడ్యూల్
ప్రథమ మరియు ప్రత్యేక ఛార్జ్, ఇతర ప్రస్తుత అసెట్స్, బుక్‌డెట్, ఇన్వెంటరీ, మరియు చరస్థిరాస్తులు ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటి వాటిపై తాకట్టు ద్వారా
**తనఖాపెట్టబడిన స్థిరాస్తుల యొక్క షెడ్యూల్:-**
ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, గాజువాక మండలం, ఎస్.ఆర్.ఓ. అధికార పరిధిలో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్/గాజువాక గ్రామ పంచాయితీ పరిధిలో, గాజువాక మండలం, బి.సి. రోడ్, న్యూ గాజువాక, గాజువాక గ్రామంలోని సర్వే నెం. 75 వద్ద ఉన్న, 184.84 చదరపు గజాల విస్తీర్ణం గల, డోర్/హౌస్ నెం. 12-43-13, పాత అసెస్‌మెంట్ నెం. 1088009776, కొత్త అసెస్‌మెంట్ నెం. 1086376264, పట్టా నెం. VZG1001-63-76613-71966 గల ఆస్తి యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్ నిర్మాణంతో సహా ఆ భూమి యొక్క మొత్తం ఆస్తి అంతా. యజమాని శ్రీ యర్రమ్‌శెట్టి సుబ్బారావు. సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: -
**తూర్పు:** ఇంటి/డోర్ నెం. 12-43-12, **పడమర:** మదీనా, 12-43-14, **ఉత్తరం:** ఎస్ కె అలీ, ఇంటి నెం. 12-44-1/2, **దక్షిణం:** సిసి రోడ్

తేది : 27.05.2026 ప్రదేశం : విశాఖపట్నం, ఆం.ప్ర. అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

వార్త

చక్కగా ఆలోచించడం, మితంగా మాట్లాడటం, మితంగా తినడం అలవర్చుకోవాలి.

-ఆర్. షోకాల్డ్

# విస్తరిస్తున్న విషసంస్కృతి!

ఆటపాటల్లో వైద్యం, విద్య, సాంకేతిక రంగాల్లో దేశ యువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి ప్రపంచ పటంలో భారత్‌ను ఉన్నతస్థానంలో నిలబెట్టుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇటీవల దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, అక్రమ మద్యం సరఫరాతో పెరుగుతున్న నేరాలు దేశ ప్రతిష్టను మంటకల్పుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. అందులోనూ పట్టుబడుతున్న భారీస్థాయి మాదకద్రవ్యాలు, రవాణాలో కొందరు యువత భాగస్వామ్యం కావడం విస్మయం కలిగిస్తున్నది. ఈ వ్యాపారంలో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్‌లతోపాటు దేశానికి చెందిన యువతీయువకుల పేర్లు వెలుగులోకి వస్తున్నాయి. అయితే కొన్ని సందర్భాల్లో సాక్ష్యాధారాలు లేకపోవడంతో పోలీసులు కూడా వెల్లడించలేకపోతున్నారు. మానవ సమాజాన్ని కాటేస్తున్న ఈ మాదకద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరిస్తున్న విషయాన్ని ఏనాడో గుర్తించారు. అందుకోసం పకడ్బందీ వ్యూహాలతో ఆ రక్కసిని మట్టుపెట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు దక్కడం లేదు. మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లో గంజాయి వంటి మత్తుపదార్థాల సాగు భారీగా జరుగుతున్నట్లు ప్రచారానికి పట్టుబడుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. ఇక కొకైన్, బ్రౌన్‌షుగర్, చెర్రీస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపులేకుండాపోతున్నది. గతంలో ఎక్కడో మూలనో, సందుబొందుల్లో ఎంతో రహస్యంగా ఈవ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందారులు కానీ పోలీసులంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జీవితకాలంజైలులోనే ముగిసిపోతుందని భయపడేవారు. రాను రాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలోని లొసుగులతో తప్పించుకోవడం సులభం అనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. అందులోనూ బాగా లాభసాటిగా ఉండడంతో యువతను ఎరవేసి ఇందులోకి ప్రవేశపెడుతున్నారు.సమాజంపై ఇంతటి తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని నిరోధించడంలో అధికారగణం ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నది. దీనికి మద్యం కూడా తోడవుతున్నది. కానీ ప్రభుత్వాలకు మద్యాదాయం మహాప్రసాదంగా మారిపోయింది. యేడాదియేడాదికి ఆదాయాన్ని పెంచుకుంటూపోతున్నారు. సమాజం ఏమైనా, ప్రజారోగ్యం ఏమైనా తమకేమన్నట్లు సంపాదనే లక్ష్యంగా ప్రభుత్వాలు దిగజారిపోతున్నాయి. మద్యం వ్యాపారుల మధ్య పోటీ పెట్టి రుసుము పెంచుకుంటున్నారు. ఒకప్పుడు పది, పన్నెండువేలు ఉన్న ఆదాయం నేడు అరవై వేల కోట్లకుపైగా చేరుకున్నది. దీంతో పెట్టిన పెట్టుబడిని తిరిగి రాబట్టుకునేందుకు కొందరు వ్యాపారులు నక్షత్ర హోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు సిగరెట్లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగరాల నుండే కాక రష్యా, ఉజ్బికిస్థాన్ తదితర దేశాల నుంచి అందమైన యువతులను తీసుకొచ్చి నాట్యం పేరుతో అర్థనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. ఇంకొకపక్క ఫామ్‌హౌస్‌ల పేరుతో నడుస్తున్న అసాంఘిక కార్యక్రమాలు పెరిగిపోతున్నాయి. అప్పుడప్పుడు పట్టుబడినా నామమాత్రపు కేసులతోనే ముగించేస్తున్నారు.మద్యం, మాదకద్రవ్యాల మత్తులో వారేం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక మెడికల్ కాలేజీలో విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదం ఎంతటి తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుందో ఆవేదన కలగక తప్పదు. మెడిసిన్ లాంటి ఎంతో పవిత్రమైన బాధ్యత కలిగిన విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న వీడియోలను టీవీలో చూసిన వారంతా విస్తుపోతున్నారు. అక్కడే కాదు ఇటీవల కాలంలో తరచుగా అలాంటిసంఘటనలు జరుగుతున్నాయి. విద్యార్థులు పట్టుబడిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అసలు నక్షత్రాల హోటళ్లలో, క్లబ్‌ల్లో, పబ్‌ల్లోజరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారుస్తున్నారు. అదే నాగరికత అని భావించి అందులో మునిగి తేలుతున్నారు. పండుగల సందర్భంగా కూడా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రదర్శిస్తున్న నృత్యాలు,వెకిలిచేష్టలు విషసంస్కృతికి పరాకాష్ఠగా చెప్పొచ్చు.మొత్తంమీద ఇదే మనసంస్కృతిగా భావించే దరదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు, పట్టణాలు దాటి క్రమేపీ జిల్లాలు, మండలాలు, చివరకు గ్రామాలకు కూడా పాశ్చాత్య సంస్కృతి ప్రభావం విస్తరిస్తున్నది. గ్రామీణజనజీవన స్రవంతిలో భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. వాటి స్థానంలో డిస్కో, క్యాబరే, క్లబ్, రికార్డు డాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకోవడంతోయువత బలైపోతున్నది. దీనితోపాటు లైంగిక నేరాలు పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న హత్యల్లో లైంగిక నేరాల్లో నిందితుల్లో అధిక శాతం మత్తులో ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి.ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు ప్రభుత్వంతోపాటు ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు, మేధావులు నడుంకట్టాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.



సుఖశాంతులనేవి ఒకరికి మీరు ఇచ్చే వాటిపై ఆధారపడి ఉంటాయి. అంతేకాని వారి నుంచి మీరు పుచ్చుకునే వాటిపై కాదు.

అరిస్టాటిల్



అందరిలోనూ శక్తి సామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.

బెంజిమెన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### సేవా తత్పరత కలిగిన వారిని నియమించాలి

ఇటీవల వెలుగు చూసిన రెండు సంఘటనలు బ్యాంకింగ్ వ్యవస్థలోని కఠిన నిబంధనలు గిరిజనులు పేదవారి పట్ల ఎంత శాపంగా మారాయో తెలియజేస్తున్నాయి. ఒడిషాలో ఒక ఆదివాసి తన మరణించిన అక్క బ్యాంకు ఖాతాలోని సొమ్ము కోసం బ్యాంకుకు వెళితే అధికారులు చెప్పిన పత్రాలు తన వద్దలేవని ఆ ఆదివాసి చెప్పినా, బ్యాంకు అధికారులుచనిపోయినట్లుఋజువుకావాలనటంతో గత్యంతరం లేక సమాధిని తవ్వి అస్థిపంజరాన్ని తీసుకుని బ్యాంకు అధికారుల ముందు ఉంచాడు. చత్తీస్‌ఘడ్‌లోని మరో సంఘటనలో తొంభై ఏళ్ళ తన అత్తగారి ఐదు వందల పింఛన్ నాలుగు నెలలుగా ఆగిపోవటంతో, కోడలు అత్తగారిని వీపున వేసుకుని రెండు కిలోమీటర్లకు పైగా నడుచుకుంటూ బ్యాంకుకు వెళ్ళింది. ఇంకా వెలుగు చూడని ఇటువంటి సంఘటనలు ఎన్ని ఉన్నాయో ఎవరికి తెలుసు. సేవారంగ సంస్థలలో మానవత్వం చూపలేని మరమనిషితరహాలో పనిచేసే ఉద్యోగుల స్థానంలో సేవా తత్పరత, మంచితనం ఉన్న వారినే నియమించాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### సర్వేకు సహకరించండి

ఉభయ రాష్ట్రాల్లో బిసి కులాలకు చెందిన వారు 50 శాతం కన్నా ఎక్కువ ఉన్నట్లు నివేదికలు చెప్తున్నాయి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఎన్నోఅంశాలపై కోరిన సర్వే జిల్లాల వారీగా ప్రతీ అంశం కచ్చితంగా ఇవ్వడం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ముఖోద్దేశ్యం. దీని ప్రతిపాదన నిర్ణయించే భవిష్యత్ ప్రయోజనాలు సంబంధిత కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మూలం. పాలన రంగంలోనూ మేధావులు వచ్చే అవకాశం ఉంటుంది. దీని ప్రత్యేకత దృష్ట్యా జిల్లాల కలెక్టర్లువారి అనుబంధఅధికార్లకు ఇచ్చే మార్గదర్శకాలు సత్ఫలితాలను ఇస్తుంది.ప్రజలు సర్వేకు సహకారం ఇవ్వాలి.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### హీరోలు దేవుళ్లు కాదు

సినిమాల్లో హీరోలు రైటర్ రాసిన డైలాగులని డైరెక్టర్ ఎలా చెప్పమంటే అలా చెబుతాడు. డైరెక్టర్ ఎలా చెబితే అలా నటిస్తాడు. ఈ విధంగా సినిమాల్లో ఎన్నో వేషాలు వేస్తారు. రకరకాల పాత్రలు ధరిస్తాడు. కోట్లు సంపాదించి ఆ ధనంతో సినిమా టాకీసులు కడతారు. స్థిర, చరాస్థులకి యజమానులు అవుతారు.

- మిథునం, హైదరాబాద్

### ఆక్వా రంగాన్ని ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిన ఆక్వారంగాన్ని ఆదుకోవడం అత్యవసరంగా మారింది. దేశ విదేశీ మార్పిడి ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో రొయ్యలు, చేపల ధరలు పతనం కావడం, రవాణా ఖర్చులు విపరీతంగా పెరగడం వల్ల రైతులు కోట్లలో నష్టపోతున్నారు. దీనికి తోడు నాణ్యమైన మేత, మందుల ధరలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడం సాగు వ్యయాన్ని భారంగా మార్చింది. విద్యుత్ రాయితీల కోత, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల నిర్వహణ ఖర్చులు మరింత పెరిగాయి. ఆక్వా ప్రాసెసింగ్ కంపెనీలు, మధ్యవర్తుల సిండికేట్ వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు.వ్యాధుల విజృంభణవల్ల పంటనష్టం జరిగి పెట్టుబడులుకూడా రాక రైతులుఅప్పులఊబిలో కూరుకుపోతున్నారు.ఈరంగాన్ని రక్షించడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అభ్యర్థులకు న్యాయం చేయాలి

దేశవ్యాప్తంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి సివిల్స్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నందువలన అదే తారీఖు నాడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు కొన్ని ఉద్యోగాలకు ఎగ్జామ్ నిర్వహించారు. రెండింటికి అప్లై చేసిన కొంతమంది అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిని ఎగ్జామ్ డేట్ మార్చమని అభ్యర్థించారు. కానీ అలా కుదరదని ఒక నోటిఫికేషన్ ఇస్తూ ఎగ్జాం నిర్వహించేశారు. హైకోర్టు జాబ్ కోసం అప్లై చేసిన అభ్యర్థులకు పర్సనల్గా మెసేజ్ గాని మెయిల్ గాని హైకోర్టు నోటిఫికేషన్ వారి నుండి ఏమీ రాలేదు. అందువల్ల చాలా మంది ఆ ఎగ్జామ్ రాయకుండా మిస్ అయ్యారు. ఇది ఎవరితో మొరపెట్టుకోవాలో అర్థం కావడం లేదు. కాబట్టి ఉద్యోగానికి అప్లై చేసిన అభ్యర్థులకు న్యాయం చేయాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### మానవతా దృక్పథం చూపించాలి

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు కనీస వైద్య సదుపాయాలు అందించాలి. రోగులకు అందించే ఆహారంలో నాణ్యత లేకపోవడం, మంచినీరు,ఫ్యాన్లు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న రోగులు.సిబ్బంది అదిచేశాం, ఇదిచేశాం అంటూ లంచం అడగడం వంటివి చాలనే ఉన్నాయి. అధికారులు వారంలో కనీసం రెండు రోజులైనా విచ్చేసి రోగుల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ప్రభుత్వరంగ పటిష్టతే భవితకు బాట

**ప్రజలు ప్రభుత్వ వ్యవస్థలను వినియోగిస్తే ఆ వ్యవస్థలు కూడా మరింత బలపడతాయి. వినియోగం పెరిగినకొద్దీ ప్రభుత్వాలు కూడా నాణ్యత పెంచడానికి మరింత శ్రద్ధ చూపుతాయి. ప్రజలు ప్రభుత్వ వ్యవస్థలను నిర్లక్ష్యం చేసి పూర్తిగా ప్రైవేటు రంగంపై ఆధారపడితే భవిష్యత్తులో ఖర్చుల భారాన్ని భరించడం కష్టమవుతుంది. ఒక దేశ ఆర్థిక బలం కేవలం ప్రభుత్వ సంపదతో కాదు ప్రజల పొదుపు సామర్థ్యంతో కూడా నిర్ణయించబడుతుంది. మన దేశ భవిష్యత్తు ప్రజా వ్యవస్థల బలపాటుపైనే ఆధారపడి ఉంది. కాబట్టి ప్రతి కుటుంబం ప్రైవేటు ఖర్చులపై ఆలోచించి సాధ్యమైనంతవరకు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలి. ఇదే నిజమైన పొదుపు, ఇదే కుటుంబ ఆర్థిక భద్రతకు మార్గం, ఇదే సమాజ అభివృద్ధికి బలమైన పునాది.**

తరిగోపుల నారాయణస్వామి

దేశం యుద్ధ భయాలు, ఆర్థిక ఒత్తిళ్లు, ప్రపంచ మార్కెట్ అనిశ్చితులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న ఈ సమయంలో దేశ ప్రధాన నాయకులు ప్రజలకు పొదుపు అలవాటు చేసుకోవాలని పిలుపునివ్వడం అత్యంత సముచితమైన విషయం. అయితే పొదుపు అనేది కేవలం ఖర్చులను తగ్గించడం ద్వారానే కాదు ప్రజల కోసం ఇప్పటికే ఏర్పాటైన ప్రభుత్వ వ్యవస్థలను సక్రమంగా వినియోగించుకోవడం ద్వారానూ సాధ్యమవుతుందనే విషయాన్ని సమాజం లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. నేడు అనేక కుటుంబాలు తమ ఆదాయంలో అధిక భాగాన్ని ప్రైవేటు విద్య, ప్రైవేటు వైద్యం, ప్రైవేటు రవాణా, ప్రైవేటు సేవల మీద ఖర్చు చేస్తూ అప్పుల పాలవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సదుపాయాలు కలిగి ఉన్నప్పటికీ చాలా మంది తల్లిదండ్రులు ప్రతిష్ట కోసం ప్రైవేటు పాఠశాలల వైపు పరుగులు తీస్తున్నారు. దీనివల్ల నెలకు వేల రూపాయల ఫీజులు చెల్లించాల్సి రావడం మాత్రమే కాకుండా కుటుంబ పొదుపు కూడా క్రమంగా క్షీణిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులు నైపుణ్యం కలిగిన వైద్యులతో, ఉచిత మందులతో, అనేక పరీక్షల సౌకర్యాలతో ప్రజలకు సేవలందిస్తున్నప్పటికీ కొంతమంది చిన్న చిన్న వ్యాధులకే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి భారీ బిల్లులు చెల్లిస్తున్నారు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఉన్నప్పటికీ వాటి వినియోగం పట్ల ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల అనవసర ఆర్థిక భారాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ బస్సులు తక్కువ ఖర్చుతో సురక్షిత ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ప్రతీ కుటుంబం వేరువేరు వాహనాలు కొనుగోలు చేయడం వల్ల ఇంధన వ్యయం, రుణ భారం, నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వ గ్రంథాలయాలను వినియోగించకుండా ఖరీదైన కోచింగ్ కేంద్రాలు, పుస్తకాలపై వేల రూపాయలు ఖర్చు చేయడం కూడా కుటుంబ ఆర్థిక స్థితిని బలహీనపరుస్తోంది, ప్రభుత్వ ధాన్య పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరలకు లభించే నిత్యావసరాలను వినియోగించుకుంటే కుటుంబ వ్యయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వ వ్యవసాయ సలహా కేంద్రాలను వినియోగిస్తే రైతులు ప్రైవేటు దళారులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ప్రభుత్వ విత్తన కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు పొందడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు కూడా మెరుగుపడతాయి. ప్రభుత్వ పశువైద్య సేవలను వినియోగిస్తే పశుసంవర్ధక రైతులు అనవసర ప్రైవేటు ఖర్చులను నివారించగలరు. ప్రభుత్వ పాల ఉత్పత్తి సంఘాలలో చేరడం ద్వారా చిన్న రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వ ఐటీఐలు పాలిటెక్నిక్ కళాశాలలు తక్కువ ఖర్చుతో నైపుణ్య విద్య అందిస్తున్నప్పటికీ వాటి ప్రాధాన్యతను చాలామంది గుర్తించడం లేదు. ప్రభుత్వ హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు గ్రామీణ పేద విద్యార్థులకు గొప్ప అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వ బ్యాంకుల్లో తక్కువ వడ్డీ రుణాలు లభిస్తున్నప్పటికీ కొందరు అధిక వడ్డీతో ప్రైవేటు అప్పులు తీసుకుని ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారు, పోస్టాఫీసు పొదుపు పథకాలు సురక్షితమైన పెట్టుబడి మార్గాలుగా ఉన్నప్పటికీ ప్రజల్లో వాటి పట్ల అవగాహన తక్కువగా ఉంది. ప్రభుత్వ బీమా పథకాలను వినియోగిస్తే కుటుంబాలకు భవిష్యత్



భద్రత లభిస్తుంది. ప్రభుత్వ ఉపాధి హామీ పథకాలుగ్రామీణ కుటుంబాలకు కనీస ఆదాయ భరోసా ఇస్తున్నాయి.ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతున్నాయి. ప్రభుత్వ మహిళా సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయగలుగుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని రైతు బజార్లలో కొనుగోళ్లు చేస్తే మధ్యవర్తుల దోపిడీ తగ్గి వినియోగదారులకు న్యాయమైన ధరలు లభిస్తాయి. ప్రభుత్వ నీటి సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా కుటుంబాలు ఖరీదైన ప్రైవేటు నీటి సరఫరాలపై ఆధారపడకుండా ఉండగలవు. ప్రభుత్వ పారిశుధ్య సేవలను సమర్థంగా వినియోగిస్తే ఆరోగ్య ఖర్చులు కూడా తగ్గుతాయి. ప్రభుత్వ విద్యుత్ పథకాల ద్వారా తక్కువ ఖర్చుతో విద్యుత్ వినియోగం సాధ్యమవుతుంది. ప్రభుత్వ డిజిటల్ సేవలను ఉపయోగిస్తే మధ్యవర్తుల ద్వారా జరిగే అదనపు ఖర్చులు తగ్గుతాయి. ప్రభుత్వ ఉద్యోగ మార్గదర్శక కేంద్రాలు నిరుద్యోగ యువతకు సరైన సమాచారం అందించగలవు.ప్రభుత్వ క్రీడా మైదానాలు, వ్యాయామ కేంద్రాలను వినియోగిస్తే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుంది. ప్రభుత్వ పార్కులు ప్రజా వినోద కేంద్రాలు కుటుంబాలకు తక్కువ ఖర్చుతో విశ్రాంతి కల్పిస్తాయి. ప్రభుత్వ గృహ పథకాలు పేద మధ్యతరగతి కుటుంబాలకు భవిష్యత్ భద్రతను కల్పిస్తున్నాయి. ప్రభుత్వ సబ్సిడీ గ్యాస్ పథకాలు కుటుంబ వ్యయాన్ని తగ్గిస్తున్నాయి. ప్రభుత్వ పౌర సరఫరా వ్యవస్థ ప్రజల ఆర్థిక స్థిరత్వానికి ఒక భరోసాగా నిలుస్తోంది. ప్రజలు తమపిల్లల భవిష్యత్తు కోసం పోటీ పేరుతో అధికఫీజులు చెల్లించడం కన్నా నాణ్యమైన ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి. అనారోగ్యం వచ్చినప్పుడు చిన్నసమస్యలకే ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు పరుగులు తీయకుండా సమీప ప్రభుత్వ వైద్యశాలలను వినియోగించాలి. ప్రతి కుటుంబం కనీసం ఒక ప్రయాణాన్ని ప్రభుత్వ రవాణా ద్వారా చేయాలని సంకల్పిస్తే దేశ ఇంధన వినియోగం కూడా తగ్గుతుంది. ప్రజలు సామాజిక ప్రతిష్ట కోసం అధిక ఖర్చులు చేసే అలవాటును తగ్గించుకోవాలి. వివాహాలు శుభకార్యాలలో అనవసర ఆడంబరాలు తగ్గిస్తే అనేక కుటుంబాలు అప్పుల భారాన్ని తప్పించుకోగలవు. ప్రభుత్వ చేపల పెంపక పథకాలు మత్స్యకారులకు ఆదాయ మార్గాలను విస్తరిస్తున్నాయి.ప్రభుత్వ అటవీ శాఖ పథకాల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ప్రభుత్వ సహకార సంఘాలను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. ప్రభుత్వ మార్కెట్ యార్డులను వినియోగిస్తే రైతులకు సరైన ధర లభిస్తుంది. ప్రజలు ప్రైవేటు అప్పులకంటే సహకార బ్యాంకులను ఆశ్రయించడం మంచిది. ప్రభుత్వ బస్సులు రైళ్ల వినియోగం పెరిగితే రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉంది. ప్రతి పౌరుడు పన్నులు చెల్లించడం మాత్రమే కాకుండా ప్రభుత్వ సేవలను గౌరవంగా వినియోగించుకోవాలి. ప్రజా వ్యవస్థలను వినియోగించని సమాజం ఎప్పటికీ ఆర్థికంగా బలపడలేదనే చరిత్రను మనం గుర్తుంచుకోవాలి. ఒక కుటుంబం ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ రవాణా, ప్రభుత్వ బ్యాంకు, ప్రభుత్వ పథకాల వినియోగం ద్వారా సంవత్సరానికి వేల రూపాయలు పొదుపు చేసుకోగలదు. ప్రజలు ప్రభుత్వ వ్యవస్థలను వినియోగిస్తే ఆ వ్యవస్థలు కూడా మరింత బలపడతాయి.వినియోగం పెరిగినకొద్దీ ప్రభుత్వాలు కూడా నాణ్యత పెంచడానికి మరింత శ్రద్ధ చూపుతాయి. ప్రజలు ప్రభుత్వ వ్యవస్థలను నిర్లక్ష్యం చేసి పూర్తిగా ప్రైవేటు రంగంపై ఆధారపడితే భవిష్యత్తులో ఖర్చుల భారాన్ని భరించడం కష్టమవుతుంది. ఒక దేశ ఆర్థిక బలం కేవలం ప్రభుత్వ సంపదతో కాదు ప్రజల పొదుపు సామర్థ్యంతో కూడా నిర్ణయించబడుతుంది. మన దేశ భవిష్యత్తు ప్రజా వ్యవస్థల బలపాటుపైనే ఆధారపడి ఉంది. కాబట్టి ప్రతి కుటుంబం ప్రైవేటు ఖర్చులపై ఆలోచించి సాధ్యమైనంతవరకు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలి. ఇదే నిజమైన పొదుపు, ఇదే కుటుంబ ఆర్థిక భద్రతకు మార్గం, ఇదే సమాజ అభివృద్ధికి బలమైన పునాది. ●

# వ్యంగ్యం ఒక శక్తివంతమైన ఆయుధమే..

తిప్పర్తి శ్రీనివాస్

భారత ప్రజాస్వామ్యంలో వ్యంగ్యం ఎప్పుడూ ఒక శక్తివంతమైన ఆయుధంగా నిలిచింది. అధికార వ్యవస్థల లోపాలను ప్రశ్నించేందుకు, ప్రజల ఆవేదనను వ్యక్తీకరించేందుకు వ్యంగ్య రూపాలు ఎన్నో సందర్భాల్లో ముందుకు వచ్చాయి. ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' కూడా అలాంటి ఒక సామాజిక రాజకీయ ప్రతిస్పందనగానే కనిపిస్తోంది. ఒక సాధారణ వ్యాఖ్యతో మొదలైన ఈ పరిణామం, కేవలం వినోదం లేదా ట్రోలింగ్ స్థాయిలో ఆగిపోకుండా, వ్యవస్థలపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా మారింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసినట్లు ప్రచారంలోకి వచ్చిన 'బొద్దింక' వ్యాఖ్యల నేపథ్యంలో సోషల్ మీడియాలో ఏర్పడిన ఈ వ్యంగ్య ఉద్యమం వేగంగా ప్రజల్లోకి చేరింది. 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరుతో ఏర్పడిన ఆన్‌లైన్ సమూహం, తాము రాజకీయ పార్టీ కాదని చెప్పుకుంటూనే, వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించడం తమ లక్ష్యమని ప్రకటించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో విమర్శ హక్కు ఎంత ముఖ్యమో, ఇప్పుడు డిజిటల్ వేదికలు ఎంత వేగంగా ప్రజాభిప్రాయాన్ని నిర్మిస్తున్నాయో ఈ పరిణామం మరోసారి స్పష్టం చేసింది. ఇది కేవలం ఒక మీమ్ కల్చర్ కాదు. ప్రజల్లో పేరుకుపోతున్న అసహనం, నిరాశ, రాజకీయ వ్యవస్థలపై పెరుగుతున్న అనుమానాలకు ఇది ప్రతిబింబం.ఉద్యోగాలు, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలు, రాజకీయ నైతికతల పతనం వంటి అంశాలపై యువతలో అసంతృప్తి పెరుగుతున్న తరుణంలో, 'కాక్రోచ్ జనతా పార్టీ' ఒక వినూత్న నిరసన రూపంగా అవతరించింది. సాంప్రదాయ రాజకీయ పార్టీలకు భిన్నంగా, వ్యంగ్యాన్ని ఆయుధంగా చేసుకుని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ప్రయత్నం ఇందులో కనిపిస్తోంది. ఈ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో కూడా సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చకు దారితీసింది.'అవినీతి చేయగల సామర్థ్యం ఉన్నవారికి మాత్రమే సభ్యత్వం' ప్రజల సమస్యలు వినకపోవడం ప్రధాన అర్హత, సెల్ఫీలు ఎక్కువగా తీసుకునే నాయకులకు ప్రాధాన్యం' వంటి వ్యంగ్య వ్యాఖ్యలతో రూపొందించిన ఈ మేనిఫెస్టో, వాస్తవ రాజకీయ వ్యవస్థలపై ఒక తీవ్రమైన విమర్శగా మారింది. నవ్వుపుట్టించే మాటల వెనుక, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నిరాశ దాగి ఉంది.ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కేవలం 96 గంటల్లోనే ఈ వేదికకు 55 లక్షల మందికి పైగా ఫాలోవర్లు రావడం. ఇది సాధారణ సోషల్ మీడియా ట్రెండ్‌గా తీసుకోవడానికి చాలా పెద్ద సంఖ్య.ముఖ్యంగా యువత, మధ్యతరగతి, రాజకీయాలపై విసుగుతో ఉన్నవర్గాలు ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నట్లు కనిపిస్తోంది. ప్రజలు సంప్రదాయ రాజకీయాలకు ప్రత్యామ్నాయ భావవ్యక్తీకరణ మార్గాలను వెతుకుతున్నారనే సంకేతమిది. 'కాక్రోచ్'కు పోటీగా 'పారాసైట్ పార్టీ' వంటి పేర్లతో మరో వ్యంగ్య వేదికలు కూడా పుట్టుకొస్తుండటం, ఈ ధోరణి ఒక పెద్ద డిజిటల్ సామాజిక ఉద్యమంగా మారే అవకాశాలను సూచిస్తోంది. ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే ప్రజలు ఎందుకు ఇలాంటి వ్యంగ్య రాజకీయాల వైపు ఆకర్షితులవుతున్నారు? సమాధానం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమవుతోందనే భావన పెరుగుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు, పాలనలో కనిపించే అవినీతి, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం ఇవన్నీ కలిసి ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. అయితే ఈ పరిణామాన్ని పూర్తిగా సానుకూలంగా మాత్రమే చూడలేం. వ్యంగ్యం ఒక శక్తివంతమైన ఆయుధమే అయినా, అది బాధ్యతతో కూడి ఉండాలి. సోషల్ మీడియా ఉద్యమాలు వేగంగా ప్రజాదరణ పొందినా, అవి సమాజాన్ని నిర్మాణాత్మక దిశగా నడిపించాలంటే స్పష్టమైన దృక్పథం అవసరం. కేవలం ట్రోలింగ్, అపహాస్యం, వ్యక్తిగత విమర్శలతో పరిమితమైతే, అది ప్రజాస్వామ్య చర్చ స్థాయిని దిగజార్చే ప్రమాదం ఉంది. వ్యంగ్యం ప్రజాస్వామ్యానికి అవసరం. కానీ అది ప్రజల్లో చైతన్యం పెంచాలి గానీ, నిరాశను మాత్రమే పెంచకూడదు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, పాలకులు, సంస్థలు ఒక విషయాన్ని గమనించాలి. ప్రజలు ఇప్పుడు కేవలం ఓటర్లు మాత్రమే కాదు, వారు ప్రశ్నించే పౌరులు. సోషల్‌మీడియా ద్వారా తక్షణ ప్రతిస్పందన ఇవ్వగలిగే శక్తి ఇప్పుడు సాధారణ ప్రజల చేతుల్లో ఉంది. అందుకే ప్రజల భావోద్వేగాలను, ఆవేదనలను తక్కువ అంచనా వేయలేం. 'కాక్రోచ్ జనతా పార్టీ' వంటి ఉద్యమాలు ఒక్కరోజులో పుట్టవు. అవి ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తికి ప్రతిఫలాలు. ప్రజాస్వామ్యంలో వ్యతిరేక స్వరాలు బలంగా వినిపించడం ఆరోగ్యకరమైన లక్షణం. కానీ ఆ స్వరాలు సృజనాత్మక మార్గంలో ముందుకు సాగాలి. వ్యంగ్యం ఒక హెచ్చరికలా పని చేయాలి. వ్యవస్థను సరిదిద్దే దిశగా నడిపించాలి. ఈ ట్రెండ్‌ను కేవలం సోషల్ మీడియా వినోదంగా తీసిపారేయకుండా, దాని వెనుక దాగి ఉన్న ప్రజా భావోద్వేగాన్ని అర్థం చేసుకోవడం అవసరం. 'కాక్రోచ్ జనతా పార్టీ' అనే వ్యంగ్య ఉద్యమం, వాస్తవానికి భారత ప్రజాస్వామ్యానికి ఒక అద్దం పట్టింది. ప్రజలు నవ్వుతున్నారు, మీమ్స్ చేస్తున్నారు, వ్యంగ్య పోస్టులు పెడుతున్నారు. కానీ ఆ నవ్వుల వెనుక ఒక తీవ్రమైన ప్రశ్న ఉంది. ప్రజల కోసం ఉన్న వ్యవస్థ నిజంగా ప్రజల మాట వింటోందా?' ఇదే ప్రశ్నకు సమాధానం కనుగొనగలిగితేనే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ●

# యువతకు ఉపాధి భరోసా సరైన పరిష్కారం

ఫిరోజ్ ఖాన్

నేడు ప్రపంచం ఒక నిశ్శబ్ద 'డెమోగ్రాఫిక్ వింటర్'ను ఎదుర్కొంటోంది. 2026 మే నెలలో అంతర్జాతీయ జనాభా నివేదికల ప్రకారం, అభివృద్ధి చెందిన ప్రపంచంలో సంతానోత్పత్తి రేటు చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయింది. జపాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఫిబ్రవరి 2026లో విడుదల చేసిన డేటా ప్రకారం, ఆ దేశంలో జనన రేటు1.2కి పడిపోగా, 65ఏళ్లు పైబడిన వారి సంఖ్య మొత్తం జనాభాలో 30శాతానికి చేరింది. అదేవిధంగా, యూరోపియన్ యూనియన్ గణాంక విభాగం మార్చి 2026లో ప్రచురించిన నివేదికలో, ఇటలీ, గ్రీస్ దేశాల్లో మరణాల సంఖ్య జననాల కంటే ఎక్కువగా ఉన్నట్లు ధృవీకరించింది. జనాభా స్థిరీకరణకు అవసరమైన 2.1 సంతానోత్పత్తి రేటును ఏ అభివృద్ధి చెందిన దేశం కూడా అందుకోలేకపోవడం, దీర్ఘకాలిక జనాభా సమతుల్యతపై ఆందోళనలు పెంచుతోంది. ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం 2025 చివర్లో విడుదల చేసిన అంచనాల ప్రకారం, ప్రపంచ జనాభా 2080 ప్రాంతంలో గరిష్టస్థాయికి చేరుకున్న తర్వాత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశముందని పేర్కొంది. ఒకప్పుడు అధిక జనాభానే అతిపెద్ద సవాలుగా భావించిన దేశాలు, ఇప్పుడు జనాభా కొరతతో ఆర్థిక వ్యవస్థలను ఎలా నిలబెట్టుకోవాలనే ఆందోళనలో పడటం గమనార్హం. జనాభా పతనాన్ని అడ్డుకోవడానికి ప్రపంచ దేశాలు కోట్లాది డాలర్లను వెచ్చిస్తున్నా ఫలితాలు మాత్రం శూన్యం. సౌత్ కొరియా పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. 2006 నుండి 2025 మధ్యకాలంలో ప్రభుత్వం జనాభా పెంపు కోసం దాదాపు 220 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినప్పటికీ, ఏప్రిల్ 2026 నాటికి అక్కడ సంతానోత్పత్తి రేటు 0.96కి పడిపోయింది. సింగపూర్ ప్రభుత్వం కూడా జనవరి 2026లో తన'బేబీ బోనస్ స్కీమ్'ను సవరించి, నగదు సాయాన్ని పెంచింది. అయితే, జీవన వ్యయం, పనిజీవిత సమతుల్యత లోపించడం వల్ల ఈ ప్రోత్సాహకాలు తాత్కాలిక ఊరటనే ఇస్తున్నాయని 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' మే 2026 విశ్లేషణ స్పష్టం చేస్తోంది. చైనా పరిస్థితి కూడా భిన్నంగా లేదు. వరుసగా మూడో ఏడాది అక్కడ జనాభా తగ్గుదల నమోదైంది. ఫ్రాన్స్, స్వీడన్ వంటి దేశాలు చెల్లింపు ప్రసూతి సెలవులు, తక్కువ ఖర్చుతో బాలల సంరక్షణ కేంద్రాలు వంటి సమగ్ర



విధానాలతో కొంత మెరుగైన పరిస్థితిని కొనసాగిస్తున్నాయి. దీనివల్ల కేవలం నగదు సాయం కంటే, స్థిరమైన సామాజిక భద్రత, సమగ్ర మద్దతు వ్యవస్థలే అత్యంత కీలకమని స్పష్టమవుతోంది. జనాభా క్షీణత కేవలం సంఖ్యల సమస్య మాత్రమే కాదు, ఇది ఆర్థిక వ్యవస్థలపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోంది. 'పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తన 2026 నివేదికలో పేర్కొన్నట్లుగా, వృద్ధుల సంఖ్య పెరిగి, పనిచేసే యువత తగ్గడం వల్ల పెన్షన్ల భారం దేశాల బడ్జెట్‌లను అతలాకుతలం చేస్తోంది. హంగేరి ప్రభుత్వం 2026లో తల్లులకు ఆదాయపు పన్ను నుంచి పూర్తి మినహాయింపునిస్తూ తీసు కొచ్చిన సంస్కరణలు నైతిక చర్చకు దారితీశాయి. ఒకవైపు అభివృద్ధిని ఆశిస్తూనే, మరోవైపు మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను, కెరీర్‌ను నియంత్రించడం సరైనదేనా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ బ్యాంక్ అధ్యయనాల ప్రకారం, యువ జనాభా తగ్గుదల దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధిని మందగింపజేస్తుంది. ఇప్పటికే జపాన్, జర్మనీ వంటి దేశాలు రోబోటిక్స్,ఆటోమేషన్‌పై భారీగా ఆధారపడుతున్నాయి. తక్కువ జనాభా వల్ల కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని పర్యావరణవేత్తలు భావించినా, వినియోగ శక్తి తగ్గిపోతే ఆర్థిక చక్రం నెమ్మదిస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'ది లాస్ట్ జనరేషన్?' అని మనం ఆందోళన చెందుతున్న తరుణంలో, కేవలం నగదు ప్రోత్సాహకాలు పరిష్కారం కావని చరిత్ర నిరూపిస్తోంది. 2026 మే నాటి తాజా విశ్లేషణల ప్రకారం, జనాభా సమస్యను అధిగమించాలంటే ఆశ్రయించదగిన విద్యా వ్యవస్థ, నాణ్యమైన ఆరోగ్య సదుపాయాలు, యువతకు ఉపాధి భరోసా కల్పించడం అత్యంతకీలకం. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు జనాభా సమతుల్యత కోసం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రపంచ దేశాల వైఫల్యాల నుంచి నేర్చుకున్న గుణపాఠాలను ప్రతిబింబించేలా ఉండాలి. సుస్థిరమైన భవిష్యత్తు కోసం, పారదర్శకమైన విధానాలు,మానవ వనరుల పట్ల గౌరవం ఉన్నప్పుడే ఈసంక్షోభం నుంచి గట్టెక్కగలం. మనిషి ప్రాధాన్యతలు మారనంత వరకు, ఏ ప్రభుత్వ పథకమైనా కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధేనా? లేక భవిష్యత్ తరాలను నిర్మించే సామాజిక నమ్మకమా?'అన్నప్రశ్నకు సమాధానం వెతకాలి.యువత జీవించడానికి, కుటుంబాలను నిర్మించడానికి అనుకూలమైన సమాజాన్ని సృష్టించడమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత, లేదంటే సామాజిక బంధాలు బలహీనపడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ●

# ఇరాన్‌పై మళ్లీ విరుచుకుపడిన అమెరికా



## హార్ముజ్ తీరప్రాంతంలో నిఘా వ్యవస్థల కూల్చివేత

## గల్ఫ్‌లోని అమెరికా సైనికస్థావరాలపై ఇరాన్ ఐఆర్జీసీ మెరుపుదాడులు

### హార్ముజ్ ఏ ఒక్కరి సొంతం కాదు..అంతర్జాతీయ ఆస్తి: ట్రంప్

**టెహ్రాన్, వాషింగ్టన్, మే 28:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, అమెరికా సైన్యం ఇరాన్‌లోని ఓ కీలక సైనిక స్థావరంపై ముందస్తు వైమానిక దాడులు నిర్వహించింది. ఈ చర్యతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. హార్ముజ్ జల సంధిలో అమెరికా దళాలు, వాణిజ్య నౌకలపై ఇరాన్ డ్రోన్లతో దాడులకు ప్లాన్ చేస్తోందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఈ చర్య తీసుకున్నట్లు అమెరికా రక్షణ శాఖ తెలిపింది. బందర్ అబ్బాస్ సమీపంలోని మిలిటరీ కంట్రోల్ సైట్‌పై ఈ దాడులు జరిగాయి. నిఘా కోసం పంపిన నాలుగు ఇరాన్ డ్రోన్లను కూడా విజయవంతంగా కూల్చివేసినట్లు ప్రకటించింది. హార్ముజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఇది జరిగిన కాసేపటికే బందర్ అబ్బాస్ పోర్టు వద్ద కూడా పలుమార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడులను ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ట్ దురాక్రమణ చర్యగా అభివర్ణించింది. అమెరికా పదేపదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని ఇరాన్ ఆరోపించింది. ఇలాంటి దురాక్రమణలు కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ దాడులు ఆత్మరక్షణలో భాగమేనని, కాల్పుల విరమణను కాపాడటానికే ఈ చర్య తీసుకున్నామని అమెరికా చెబుతోంది. వాషింగ్టన్ ఉద్దేశపూర్వకంగానే శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని ఇరాన్ తీవ్రంగా ఆరోపించింది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దౌత్యపరంగా కూడా ఒత్తిడి పెంచుతున్నారు. హార్ముజ్ జలసంధి నిర్వహణపై ఇరాన్‌ఒమన్ ప్రతిపాదనను ఆయన తిరస్కరించారు. అంతర్జాతీయ జలమార్గంపై ఏ ఒక్క దేశం ఆధిపత్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. సౌదీ అరేబియా, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలు ఇజ్రాయెల్‌తో సంబంధాలు మెరుగుపరుచుకునే అబ్రహం ఒప్పందాల్లో చేరాలని ఆయన కోరుతున్నారు.

**హార్ముజ్ ఏఒక్కరి సొంతం కాదు..ట్రంప్**

వ్యూహాత్మకమైన హార్ముజ్ జలసంధిపై నియంత్రణ సాధించాలని చూస్తున్న ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆ జలసంధి ఏ ఒక్క దేశానికీ చెందదని, అది అంతర్జాతీయ జలభాగమని, దానిని అందరికీ అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. వైట్‌హౌస్‌లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, ఈ రవాణా మార్గాన్ని మూసివేయాలని చూస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు.

ఇటీవల అమెరికా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీతో పాటు కఠినమైన ఆర్థిక ఆంక్షల కారణంగా ఇరాన్ సైనిక, ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని ట్రంప్ పేర్కొన్నారు. మా దెబ్బకు వారి రక్షణ వ్యవస్థ కుప్పకూలింది. అందుకే దిగివచ్చి చర్చలకు కూర్చున్నారు. ప్రస్తుతం ఇరాన్‌లో 250 శాతం ద్రవ్యోల్బణం ఉంది, వారి కరెన్సీకి విలువ లేకుండా పోయింది" అని ట్రంప్ వివరించారు.



# 5 లక్షల మంది రష్యా సైనికులు మృతి

## నాలుగేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్ వార్

**మాస్కో, మే 28:** రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనా వేశాయి. మరోవైపు.. యుద్ధం ప్రారంభమైన దగ్గరనుంచి తాము 55 వేల మంది సైనికులను కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ఫిబ్రవరి వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి.

గత నాలుగేళ్లుగా డాన్‌బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్ల నుంచి నియమించుకున్న వారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణ నష్టానికి దారి తీస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్‌స్కీ సైన్యం చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించుకో లేకపోతుందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకొనేలా ఎలాంటి రక్షణ కవచాలను సమీకరించుకోలేకపోతుందని యుకె నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు

**టెహ్రాన్, మే 28:** పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుంగానే.. అమెరికా-ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హోర్మూజ్ సమీపంలో అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణలు ప్రయోగించింది. అగ్రరాజ్య సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. హోర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఇది జరిగిన కాసేపటికే బందర్ అబ్బాస్ పోర్టు వద్ద కూడా పలుమార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడులను ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జిసి) దురాక్రమణ చర్యగా అభివర్ణించింది. అమెరికా పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని ఇరాన్ ఆరోపించింది. ఇలాంటి దురాక్రమణలు కొనసాగితే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంతేగాక, తాజా దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లను తాము లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జిసి తెలిపింది. కానీ, అది ఎక్కడ స్థావరం అనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే తమ గగనతలంపైకి క్షిపణులు, డ్రోన్లు దూసుకొచ్చాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. వాటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు వెల్లడించాయి.

## గొర్రెల కాపరి పోస్టుకు 700 మంది దరఖాస్తు

### నివ్వెరపోయిన చైనా వ్యవసాయ క్షేత్ర యజమాని

**బీజింగ్, మే 28:** మంగోలియాకు దక్షిణాన ఉన్న మారుమూల, కఠినమైన గడ్డి మైదానాలలో పనిచేయడానికి గొర్రెల కాపరుల కోసం ఇచ్చిన ఉద్యోగ ప్రకటన వైరల్ కావడం చూసి చైనా వ్యవసాయ క్షేత్ర యజమాని జువో జియావోయాంగ్ ఆశ్చర్యపోయాడు. మంగోలియా సరిహద్దు ప్రాంతంలో గొర్రెలు కాయడానికి ఇద్దరు వ్యక్తులు కావాలని అతను చిన్న ప్రకటన ఇచ్చాడు. రెండు పోస్టుల కోసం 700 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. షాంఘై, చోంగ్‌కింగ్ వంటి నగరాలలోని వైట్ కాలర్ ఉద్యోగులతో పాటు చైనాలోని వివిధ ఫ్యాక్టరీల కార్మికులు, విశ్వవిద్యాలయ పట్టభద్రులు కూడా దరఖాస్తు చేసుకున్నవారిలో ఉన్నారు. ఈ ఉద్యోగానికి ప్రకటించిన వేతనం రూ.1 లక్షా 10 వేల రూపాయలు. చైనా ప్రైవేటు కంపెనీల సగటు వేతనం సుమారు రూ.70 వేల కంటే ఇది చాలా ఎక్కువ. ఈ గొర్రెల కాపరికి పెద్ద మొత్తంలో వేతనంతో పాటు ఉచిత వసతి, ఉచిత గ్రాసరీ అందజేస్తారు. ఇది చైనా జాబ్ మార్కెట్‌లోని క్లిష్ట పరిస్థితులకు నిదర్శనమని చెబుతున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో పదోవంతు మంది అప్పుడే విశ్వవిద్యాలయ విద్యను పూర్తి చేసినవారు ఉన్నట్లు చెప్పారు. మరికొందరు అప్పుల్లో కూరుకుపోయినవారు ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఉద్యోగం చేయడం అనుకున్నంత సులభం కాదు. వేసవిలో 4 వేల 900 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల గొర్రెలను మేపాల్సి ఉంటుంది. శీతాకాలంలో మైనస్ 30 డిగ్రీలచలిలో వాటిని క్లీన్‌చేస్తూ అక్కడే ఉండాలి.

# కెనడాలో భారతీయ విద్యార్థిని దారుణ హత్య



**టొరంటో, మే 28:** కెనడాలో భారతీయ విద్యార్థిని దారుణ హత్యకు గురైంది. మృతురాలిని విధి మేఘగా గుర్తించారు. దుండగులు విధి మేఘను దారుణంగా పొడిచి చంపారు. ఆమె మృతదేహం అమెరికా-కెనడా సరిహద్దులో లభ్యమైంది. గుజరాత్‌లోని ఆనంద్ జిల్లా, బోర్సాద్ ప్రాంతానికి చెందిన విధి మేఘ (22) అనే యువతి కెనడాలో చదువుకుంటోంది. తన ఖర్చుల కోసం అక్కడ పని చేస్తోంది కూడా. త్వరలో కెనడాలో శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకునేందుకు కూడా సిద్ధమైంది. ఈ క్రమంలో ఈ నెల 15 నుంచి ఆమె కనిపించకుండా పోయింది. దీనిపై కుటుంబ సభ్యులు, ఆమె సన్నిహితులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు ఆమె కోసం సెర్చింగ్ మొదలుపెట్టారు. విధి మేఘ కోసం వెతుకుతుండగా కెనడాలోని నయాగరా ప్రాంతంలో, కెనడా-అమెరికా సరిహద్దులో ఆమె మృతదేహం లభ్యమైంది. ఆమెను పొడిచి చంపినట్లు పోలీసులు తెలిపారు.

ఒంటిపై కత్తిపోట్లు ఉన్నాయి. దీంతో విధి మేఘ మృతిపై పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. విచారణ కొనసాగుతోందని, త్వరలోనే నిందితుల్ని పట్టుకుంటామని కెనడా పోలీసులు తెలిపారు. ఇటీవలి కాలంలో కెనడాలో భారతీయులపై దాడులు జరుగుతుండటంతోపాటు హత్యకు కూడా గురవుతున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో శివాంక్ అవస్థి అనే 20 ఏళ్ల భారతీయ వైద్య విద్యార్థిని టొరంటోలో కాల్చి చంపారు. 2025 ఏప్రిల్‌లో హర్‌సిమ్రత్ రంధావా అనే 21 ఏళ్ల భారతీయ విద్యార్థి కూడా హత్యకు గురయ్యారు. రెండు గ్రూపులు కాల్పులు జరుపుకోగా, ఈ ఘటనలో హర్‌సిమ్రత్ ప్రాణాలు కోల్పోయారు. 2024 డిసెంబర్‌లో కూడా హర్షదీప్ సింగ్ అంటాల్ కూడా హత్యకు గురయ్యాడు. భారతీయులు హత్యకు గురవుతుండటంతో కెనడాలోని భారతీయుల్లో ఆందోళన పెరిగింది.

# కర్ణాటకలో పూర్తి పదవీకాలం సిఎంగా ఉన్నది ముగ్గురే



**బెంగళూరు, మే 28:** కర్ణాటకలో సిఎం మార్పుపై కొన్ని నెలలుగా వచ్చిన కథనాలు నిజమయ్యాయి. 2023లో ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన సిద్ధరామయ్య ఇప్పుడు ఆ కుర్చీని వదులుకోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ ఇచ్చిన మాట ప్రకారం డికె కొత్త సిఎంగా బాధ్యతలు స్వీకరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయనే ఖరారయితే ఆయన పదవిలో రెండేళ్లు మాత్రమే ఉంటారు. అసలు కర్ణాటకలో పూర్తి పదవీకాలం సిఎం సీటులో కొనసాగడం ఒక ఘనత అనే చెప్పవచ్చు. 1956 నుంచి ఆ క్రెడిట్ సాధించింది ముగ్గురంటే ముగ్గురే. కాంగ్రెస్ నేత ఎస్. నిజలింగప్ప రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1956లో ఏడాదికిపైగా ఆ పదవిలో ఉన్న ఆయన 1962లో మరోసారి ఆ బాధ్యతలు స్వీకరించారు. 1968 వరకు అంటే ఐదేళ్ల 345 రోజులు అధికారంలో కొనసాగారు. అదే పార్టీకి చెందిన డి.దేవరాజ్ ఉర్స్ 1972 నుంచి 1977 వరకు, తర్వాత సిద్ధరామయ్య 2013 నుంచి 2018 వరకు పూర్తికాలం ముఖ్యమంత్రులుగా కొనసాగారు.

అయితే 1973 వరకు మైసూరు రాష్ట్రంగానే ఉండేది. అనంతరం కర్ణాటకగా పేరు మార్చారు. ఇదిలా ఉంటే కర్ణాటకలో అతి తక్కువ కాలం పనిచేసిన ముఖ్యమంత్రులూ ఉన్నారు. ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాని సందర్భాల్లో ఎన్నికల అనంతరం పొత్తులు కుదిరినా అవి నిలబడలేదు. దాంతో ప్రభుత్వాలు కూలిన సందర్భాలున్నాయి. బిఎస్ యడియూరప్ప 2007లో కేవలం వారం రోజులే సిఎం పదవిలో ఉన్నారు. బిజెపి, జెడిఎస్ కూటమిలో సయోధ్య లేక ప్రభుత్వం కూలిపోయింది. వీరేంద్ర పాటిల్ రాజీనామా చేయడంతో 1971లో కొన్ని వారాలపాటు ఎస్ఆర్ కాంతి ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్, జెడిఎస్ నేతృత్వం కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ధరమ్‌సింగ్ ముఖ్యమంత్రి అయ్యారు.

యేడాదిపైగా ఆ కుర్చీలో కొనసాగినా కూటమిలోని వైరుధ్యాలతో ఆ ప్రయాణం సవ్యంగా సాగలేదు. దాంతో ఆయన 2006లో పదవిని కోల్పోయారు. పార్టీలో అంతర్గత రాజకీయాల కారణంగా బిజెపి సదానందగౌడను పక్కనపెట్టడంతో 2012లో జగదీశ్ శెట్టర్ ముఖ్యమంత్రి అయ్యారు. 305 రోజులు పదవిలో ఉన్నారు. తర్వాత అసెంబ్లీ గడువు ముగిసింది.

## భార్యనచ్చలేదని 50 వేలకు అమ్మేసిన భర్త

### బయ్యర్లతోపాటు ఏడుగురిని అరెస్టుచేసిన పోలీసులు

**బనస్కాంత, మే 28:** గుజరాత్‌లో అత్యంత దారుణంగా భార్య నచ్చలేదనే కారణంతో కట్టుకున్న భర్తే ఆమెను రూ.50 వేలకు అమ్మేశాడు. ఈకేసులో బాధితురాలి భర్త నిఖేష్‌భాయ్ పటేల్‌తో పాటు మొత్తం ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బనస్కాంత జిల్లాలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈనెల 11న నిందితుడు నిఖేష్ పటేల్ తన భార్య కనిపించడం లేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రెండు రోజుల తర్వాత నిఖేష్ కూడా అదృశ్యం కావడంతో అతడి తండ్రి మరో ఫిర్యాదు చేశారు. ఈ వరుస పరిణామాలు పోలీసులకు అనుమానం కలిగించాయి.

దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో లోతైన దర్యాప్తు చేపట్టారు. టెక్నికల్ సర్వైలెన్స్, మానవ వనరుల ద్వారా సమాచారం సేకరించిన పోలీసులు నిఖేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. తన భార్య ప్రవర్తన నచ్చకపోవడంతో, ఆమెను వదిలించుకోవాలనే ఉద్దేశంతోనే స్నేహితులైన సంజయ్ ఠాకూర్, అశోక్ ఠాకూర్, సచిన్ దర్బార్‌ల సహాయంతో అమ్మేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుల చెర నుంచి బాధితురాలిని పోలీసులు సురక్షితంగా కాపాడారు. తనను అమ్మేసిన తర్వాత ఒకచోట బంధించి, నిరంతరం లైంగిక దాడి చేశారని బాధితురాలు తన వాంగ్మూలంలో పేర్కొంది.

తన బంగారు ఆభరణాలను లాక్కొని అమ్మేశారని తెలిపింది. ఈ కేసులో పోలీసులు హ్యూమన్ ట్రాఫికింగ్, మోసం, నేరపూరిత కుట్ర వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడు నిఖేష్ పటేల్‌కు ఇదివరకే పెళ్లయిందని, ఇతర మహిళలను లోబరుచుకోవడం, కిడ్నాప్ చేయడం వంటి నేర చరిత్ర ఉందని పోలీసులు గుర్తించారు. ఈ కోణంలో కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## నాలుగు రాష్ట్రాలకు బిజెపి చీఫ్‌ల నియామకం

**న్యూఢిల్లీ, మే 28:** పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరిలో బిజెపిజెండా ఎగరేసిన కాషాయ పార్టీ ఇప్పుడు మిగతా రాష్ట్రాలపై ఫోకస్ చేసింది. పార్టీ సంస్థాగత బలోపేతంపై కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల్ని నియమిస్తూ గురువారం బిజెపి జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ ఆదేశాలు జారీ చేశారు. నాలుగు రాష్ట్రాలకు వేర్వేరు నోటిఫికేషన్ల ద్వారా కొత్త అధ్యక్షుల్ని నియమిస్తున్నట్లు వెల్లడించారు. దీని ప్రకారం ఢిల్లీ బిజెపి అధ్యక్షుడిగా హర్ష్ మల్హోత్రాను, పంజాబ్ బిజెపి అధ్యక్షుడిగా కేవల్ సింగ్ ధిల్లాన్‌ను, హరియానా బిజెపి అధ్యక్షురాలిగా అర్చనా గుప్తాను, త్రిపుర బిజెపి అధ్యక్షుడిగా అభిషేక్ దేవ్‌రాయ్‌ను నియమించారు. ఇంతకుముందు ఢిల్లీకి అధ్యక్షుడిగా వీరేంద్ర సచ్‌దేవా, పంజాబ్ అధ్యక్షుడిగా సునీల్ ఝకార్, హరియాణా అధ్యక్షుడిగా మోహన్ లాల్ బదోలి, త్రిపుర అధ్యక్షుడిగా రజీబ్ భట్టాచార్జీ ఉండేవారు. వీరి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ బిజెపి నిర్ణయం తీసుకుంది. పంజాబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కేవల్ సింగ్ ధిల్లాన్ గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అంతకుముందు కాంగ్రెస్‌లో ఉండేవారు. తర్వాత పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు.

అలాగే, పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్ సింగ్‌కు సన్నిహితుడు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడిగా నియామకమైన హర్ష్ మల్హోత్రా తొలిసారి ఎంపీగా గెలిచారు. ఆయన పార్టీ కోసం చాలా శ్రమించారు. కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. హరియాణా అధ్యక్షురాలిగా ఎన్నికైన అర్చనా గుప్తా రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా పని చేస్తున్నారు. ఆమెకు ఈసారి అధ్యక్షురాలిగా ప్రమోషన్ లభించింది. త్రిపురలో అత్యంత కీలక నియోజకవర్గమైన మతార్బారి నుంచి పోటీ చేసి గెలిచారు. ఆయనకు తాజాగా అధ్యక్షుడిగా పదవి దక్కింది.

## దేశ రహస్యాలు చేరవేస్తున్న యువకుడి అరెస్టు

**న్యూఢిల్లీ, మే 28:** పాకిస్థాన్‌కు చెందిన ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) పన్నిన హనీట్రాప్ వలలో చిక్కుకుని, దేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని చేరవేస్తున్న ఓ యువకుడిని జమ్మూ పోలీసులు అరెస్ట్ చేశారు. జమ్మూ ప్రాంతంలోని మక్వాల్ గ్రామానికి చెందిన 23 ఏళ్ల కరణ్, చదువు మధ్యలోనే ఆపేశాడు. కొన్ని నెలల క్రితం స్నాప్‌చాట్‌లో ఓ యువతి అతనికి పరిచయమైంది. తాను పంజాబ్‌లో పనిచేస్తున్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) సైనికురాలినని నమ్మబలికింది.

తరచూ చాటింగ్, అసభ్యకరమైన వీడియో కాల్స్‌తో కరణ్‌ను పూర్తిగా తనవైపు తిప్పుకుంది. కరణ్ తన అధీనంలోకి వచ్చాడని నిర్ధారించుకున్న తర్వాత, ఆ ఐఎస్ఐ ఏజెంట్ అసలు నాటకానికి తెరతీసింది. తనకు రాజౌరిలోని సుందర్‌బని సెక్టార్‌కు బదిలీ అయిందని, అక్కడ మొబైల్ సిగ్నల్ సరిగ్గా ఉండదని చెప్పింది. అందువల్ల తన కుటుంబ సభ్యుల్లో ఒకరి వాట్సాప్ వన్ టైమ్ పాస్‌వర్డ్ (ఓటిపి) పంపమని కోరింది. ఆమె మాటలను గుడ్డిగా నమ్మిన కరణ్, ఏమాత్రం అనుమానించకుండా తన తల్లి వాట్సాప్ ఓటిపిని ఆమెతో పంచుకున్నాడు. దీంతో ఆ వాట్సాప్ అకౌంట్ యాక్సెస్ పాక్ హ్యాండ్లర్‌కు చిక్కింది. ఆ తర్వాత జమ్మూ ప్రాంతంలోని ఆర్మీ బంకర్లు, రక్షణ శాఖకు చెందిన కీలక నిర్మాణాలు, ఫ్లైఓవర్లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు పంపాలని కరణ్‌ను ఆదేశించింది. అతను పంపిన మొదటి బ్యాచ్ చిత్రాలకు బదులుగా, అతని బ్యాంకు ఖాతాలో రూ.2వేలు జమ చేసింది. మరిన్ని ఫొటోలు, వీడియోలు పంపాలని ఆమె ఒత్తిడి చేయడంతో మిలిటరీ ఇంటెలిజెన్స్ (ఎంఐ) వర్గాలకు అనుమానం వచ్చింది. దీంతో ఎంఐ అధికారులు కరణ్‌పై రహస్యంగా నిఘా పెట్టారు. అతను గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని నిర్ధారించుకున్నాక, జమ్మూ పోలీసులను అప్రమత్తం చేశారు. ఆర్మీ, పోలీసుల సంయుక్త బృందం మక్వాల్ గ్రామంలో కరణ్‌ను అరెస్ట్ చేసింది. అతని మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, సోషల్ మీడియా ఖాతాలను, డిజిటల్ లావాదేవీలను పరిశీలిస్తున్నారు. విచారణలో తాను సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు కరణ్ అంగీకరించినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## విమానం రెండుసార్లు ల్యాండింగ్ విఫలం

**బొగోటా, మే 28:** కొలంబియాలోని ఓ విమానానికి అనూహ్య పరిస్థితి ఎదురైంది. పర్వత శిఖరాల్లో ఉన్న విమానాశ్రయం వద్ద ల్యాండింగ్ సమయంలో వాతావరణం అనుకూలించకపోవడంతో రెండుసార్లు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పైలట్ అప్రమత్తతతో విమానానికి ప్రమాదం తప్పింది. ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ విమానం కొలంబియాలోని బొగోటా నుంచి పాస్టోలోని విమానాశ్రయానికి బయల్దేరింది. ఈ ఎయిర్‌పోర్టు సముద్ర మట్టానికి దాదాపు 6 వేల అడుగుల ఎత్తులో ఉంది. దట్టమైన పొగమంచు, బలమైన గాలులు వీయడంతో పైలట్ తొలుత విమానాన్ని ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. రెండోసారి ప్రయత్నించినా కుదరలేదు. దీంతో అందులోని ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనలకు గురయ్యారు.

## భారత్ మామిడిపై జపాన్ నిషేధం



**టోక్యో,మే 28:** భారత మామిడి ఎగుమతిదారులకు జపాన్ ప్రభుత్వం షాకిచ్చింది. ఈ సీజన్‌కుగాను భారత మామిడి పండ్ల దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోని క్రిమిసంహారక కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని జపాన్ తనిఖీ బృందం గుర్తించింది. ఈ పరిణామంతో మామిడి ఎగుమతిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని రెహ్మాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్లాంట్‌లో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ప్రక్రియలో లోపాలు ఉన్నట్లు జపాన్ అధికారులు గుర్తించారు. పండ్లను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడానికి ఈ ప్రక్రియ చాలా కీలకం. ఈ నేపథ్యంలో మార్చి 2 తర్వాత జారీ చేసిన భారతీయ సర్టిఫికెట్లతో వచ్చే మామిడి షిప్‌మెంట్‌లను అంగీకరించబోమని జపాన్‌కు చెందిన యొకోహామా ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ స్పష్టంచేసింది.

## బీహార్‌లో పడవ ప్రమాదం.. ఏడుగురు గల్లంతు

**పాట్నా, మే 28:** బీహార్‌లో ఘోర పడవ ప్రమాదం జరిగింది. గంగా నదిలో పడవ బోల్తా పడి పలువురు గల్లంతయ్యారు. పాట్నా జిల్లా, బార్హ్ సబ్ డివిజన్ పరిధిలోని ఉమానాథ్ ఘాట్ వద్ద గంగా నదిలో గురువారం జరిగింది. స్థానిక అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం గంగా నదిలో 14 మంది ప్రయాణికులతో వెళ్తున్న చిన్న పడవ బోల్తా పడింది. నీటి ప్రవాహం, గాలి, అలల ధాటికి పడవ బోల్తా పడింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ పడవ బోల్తా పడటంతో అక్కడే ఉన్నవారు ఇతర చిన్న పడవల ద్వారా కొందరిని రక్షించారు. ఏడుగురు గల్లంతయ్యారు. నదిలో గల్లంతైన వారికోసం స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డీఆర్ఎఫ్) బృందం గాలింపు చర్యలు చేపట్టింది.

## టిఎంసి మాజీ ఎంపి డా.శంతనుసేన్ రాజీనామా



**కోల్‌కత్తా, మే 28:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నాయకులు వరుసగా రాజీనామా చేస్తున్నారు. తాజాగా సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ శంతను సేన్ పార్టీ జాతీయ అధికార ప్రతి నిధి పదవికి రాజీనామా చేశారు. నిన్న కకోలీ దస్తీదార్ ఘోష్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని పదవులకు రాజీనామా చేశారు. ఈ రాజీనామా మరుసటి రోజే శంతను సేన్ షాకిచ్చారు. 2024 నాటి ఆర్జీకర్ హత్యాచార కేసు, పార్టీపై వస్తున్న నిరంతర అవినీతి ఆరోపణలతో తాను తీవ్ర మనస్తాపం చెంది ఈ నిర్ణయం తీసుకున్నానని శంతను సేన్ పేర్కొన్నారు.

## తృణమూల్ ఎంపి కకోలిఘోష్ పార్టీ పదవులకు రాజీనామా

**కోల్‌కతా, మే 28:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన తృణమూల్ కాంగ్రెస్‌లో కలకలం రేగింది. ఆ పార్టీలోని అన్ని కీలక పదవులకు సీనియర్ ఎంపి కకోలిఘోష్ దస్తీదార్ రాజీనామా చేశారు. అంతేకాదు పార్టీలో పలు అవకతవకలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సహచర ఎంపి కల్యాణ్ బెనర్జీపై తీవ్ర ఆరోపణలు చేశారు. తనను తృణమూల్ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలి పదవి సహా అన్ని పదవుల నుంచి తప్పించాలని కోరుతూ ఆమె పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు సుబ్రత్ బక్షీకి లేఖ రాశారు.

29-5Pg6exHMNWJQE.qxd:29-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:20 AM Page 1





ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

**- రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ**

**తిరుపతి,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుజాతి గౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయనకు భారతరత్న అవార్డు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ సూచించారు. ఎన్టీఆర్103వ జయంతి సందర్భంగా తిరుపతిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అటు సినీ రంగంలో రాజకీయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకోవడం జరిగిందని గుర్తు చేశారు. తిరుపతి మహానగరంలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. వాటిలో ప్రధానంగా సిమ్స్, బర్డ్స్, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. తెలుగుదేశం పార్టీ పరిశీలకు రాలు పర్వీన్ తాజ్ ప్రజలకు విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలుగు జాతిలో చిరస్థాయిగా ఎన్టీఆర్ నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు బుల్లెట్ రమణ, రూపేష్ కుమార్, రాము, మన్నెం శ్రీనివాసులు పాల్గొన్నారు.



## విశ్వవిఖ్యాత ఎన్టీఆర్‌కు రాయలసీమ రంగస్థలి ఘన నివాళులు

**తిరుపతి,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్గీయ ఎన్టీఆర్‌జయంతిపురస్కరించుకుని గురువారం తిరుపతి ప్రధాన తపాలా కార్యా లయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్ర పటానికి కళాకారులు, అభిమానులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి గర్వకారణమైన ఎన్టీఆర్ కేవలం సినీ నటుడే కాకుండా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడని కొనియాడారు. పురాణ పాత్రలకు ప్రాణం పోసిన మహానటుడిగా, తెలుగు సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కళాతపస్విగా ఎన్టీఆర్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, కర్ణుడు వంటి పాత్రల్లో ఎన్టీఆర్ నటన ప్రేక్షకులను భక్తి భావంలో ముంచెత్తింది. ఆయన సంభాషణ శైలి, వ్యక్తిత్వం, ప్రజల పట్ల చూపిన సేవా భావం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి కళాకారులు చెన్నూరు సుబ్రహ్మణ్యం, ఎం గురునాథ నాయుడు, మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, డీఎంకే గణేష్ రాయల్, సాంబోల హరినాథ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, కే ఎన్ రాజా, బ్రహ్మానంద రెడ్డి, కస్పా పద్మనాభం, మాజీ కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, పురోహితుడుసురేష్ స్వామి, పొన్నాల జేజిరెడ్డి, ముని కృష్ణయ్య, ఆర్ ఎం ఎస్ భాస్కర్, చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**తిరుపతి శాప్ స్పోర్ట్స్ అకాడమీ - 2026**

## రైఫిల్ షూటింగ్, లాన్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి ఎంపికలు

**తిరుపతి క్రీడ, మే 28 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ స్పోర్ట్స్ అకాడమీ - 2026 రైఫిల్ షూటింగ్, లాన్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి ఎంపికల ఈ రోజు శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా ప్రారంభమైనాయి. 15 సంవత్సరాల నుంచి 19 వరకు గల బాలబాలికలు రైఫిల్ షూటింగ్, లాన్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి ఎంపికల నిర్వహించారు. ఈ ఎంపికలకు క్రీడాకారులు, శిక్షకులు, సిబ్బంది, తల్లితండ్రులు కలిపి సుమారు 100 మంది పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికేనా క్రీడాకారులు ఎంపికైన అభ్యర్థులకు క్రీడా సదుపాయాలు కల్పించబడును. రాష్ట్ర స్థాయిలో ఎపికేనా క్రీడాకారులు కారుల వివరాలు త్వరలో తెలియజేసామన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్. శశిధర్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులు గుర్తించి,

వారి నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడం ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు సైనికుల్లా పనిచేస్తాం

**- తిరుపతి పార్లమెంట్ 11క్లస్టర్ లో ఎన్టీఆర్ జయంతి**



**తిరుపతి,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీరామారావు అని రాష్ట్రకార్యదర్శి వి.పుష్పావతియాదవ్, తుడచైర్మన్, టిడిపి పార్లమెంట్ కార్యదర్శి సి.దివాకర్‌రెడ్డి తెలిపారు. కిలో 2 రూపాయలకి బియ్యం పథకాన్ని కూడా ప్రవేశ పెట్టిన ఘనత ఆయనదేనన్నారు. ఎన్టీ రామారావు రాజకీయ పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అవ్వడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మహానాడు వర్చువల్ ద్వారా 7. 50 కోట్లమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని వివరించారు. తిరుపతిలోని 11వ క్లస్టర్‌లో పుష్పావతియాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వర్చువల్ మహానాడు రెండవ రోజు గురువారం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం ఆమె అన్నదానం చేపట్టారు. తొలుత పసుపురంగులో కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. వర్చువల్ మహానాడులో తుడా ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి ఈ మహానాడు వేదికగా మహిళా నాయకులు, కార్యకర్తలు తమ ఐక్యతను చాటారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని క్లస్టర్ మహిళలతో కలిసి ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. క్లస్టర్ 11 పరిధిలోని మహిళా నాయకురాళ్లు, స్థానిక టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు, మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేసారు.. చిరస్థాయిగా నిలిచారు

**- కల సందేశాన్ని అమలుకు పూనుకున్న ప్రవక్త - బక్రీద్ ప్రార్థనల్లో మత గురువుల బోధ**



ఈదుల గుంట ఈద్‌గాహ్ వద్ద నమాజు సందర్భంగా హాజరైన భక్తులు

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త** గురువారం బక్రీద్ పండగ సందర్భంగా ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రవక్తల త్యాగనిరతి మార్గదర్శకం కావాలి: గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో హాఫీజే ఖుర్‌ఆన్ రేహాన్ సాహెబ్ బక్రీద్ పండగ ప్రాధాన్యత గురించి వివరించారు. నియోజకవర్గంలోని వేలాది మంది ముస్లిం సోదరులు ఇక్కడ హాజరై అల్లాహ్ ఎదుట మోకరిల్లి ప్రార్థించారు. ఈ సందర్భంగా రేహాన్ మహనీయులు,ప్రవక్తల త్యాగనిరతి భావి తరాలకు మార్గ దర్శకం కావాలన్నదే అల్లాహ్ సందే శం అని వివరించారు. ప్రవక్తల సత్యసంధతను వివరిస్తూ అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేయటం ఒకటైతే కలలో వచ్చిన సందేశాన్ని తూచ తప్పక భావితరాల హృదయాలో చిరస్థాయిగా నిలిచారు. ఇబ్రహీం ఖలీలుల్లా సొల్లె అలా సొల్లం. ముఖ్యంగా బక్రీద్ అంటే 'ఖుర్బాని' అని అర్థంగా వివరించారు. స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వని వారి జీవితం నిరర్థకమన్నారు. 'దైవాజ్ఞతో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి కూడా వెనుకాడని మహనీయుని జ్ఞాపకార్థం జరుపుకునే పండగే బక్రీద్ అని వివరించారు. అలాంటి మహనీ యుల సంతతి నేడు ఎలా ఉందో మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆర్థిక స్థో మత కల్గిన వారు హాజ్ చేయాలి: ఆర్థిక స్తోమత కల్గిన వారు 'హాజ్' చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని దివ్యఖుర్ ఆన్ సూచిస్తుందని అయితే ఎందరు ఆచరిస్తున్నారో ఆత్మపరిశీలన చేసు కోవాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే దైవం మనల్ని కాపాడుతాడని గ్రహించాలన్నారు. మతం మంచిని నేర్పుతుందని అయితే దాన్ని వక్రమార్గాన్ని నడుపుటకు కొన్ని దుష్టశక్తులు పాటుపడుతున్నాయన్నారు. ఈమాయాజాలాన్ని విడనాడి దైవ మార్గంలో పయనించాలన్నారు. . ఏర్పాట్లను కమిటి అధ్యక్షులు హాజీ బియస్ అక్రమ్‌సాహెబ్, ఖలీలుల్లా హుసేని,అంజద్ బాషా,ఉమర్ తాజుద్దీన్, వారి సహచరులు పర్యవేక్షించారు. భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగల్ని హిందూ ముస్లిలు కలసి జరుపు కోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలోముస్లింల బక్రీద్ పండగ సందర్భంగా పలువురు స్నేహితులు ఈద్‌గాహ్‌ల వద్ద హాజరై శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తును పర్యవేక్షించగా మున్సిపాలిటి శానిటేషన్‌ను పర్యవేక్షించారు.

# పెట్రోల్, గ్యాస్ భారం - కేంద్ర నిరంకుశ విధానాలపై జూన్ 9న రాష్ట్ర వ్యాప్త రాస్తారోకోలు

**విజయవాడ,మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో నిరంకుశ చర్యలు, పౌరహక్కులు, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు.గురువారం సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు హరినాథ్‌రెడ్డి, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పొలారి, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు హరినాథ్, ఎంసిపిఐయు నాయకులు గణేష్ పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొనలేకపోయిన ఆరఎస్‌పి, ఫార్వార్డ్ బ్లాక్, న్యూడెమొక్రసీ, ఎస్‌యుసిఐ(సి) నాయకులు సమావేశ నిర్ణయాలకు మద్దతు ప్రకటించారు.అనంతరం బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో నిరంకుశ చర్యలు, పౌరహక్కులు, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని తెలిపారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలను ఇప్పటికి నాలుగుసార్లు పెంచడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు. మరలా ధరలను పెంచుతున్నట్లు వచ్చిన వార్తల పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా జూన్ 1 నుండి ఏడోతేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం కరపత్రాల పంపిణీ, సమావేశాలు, సదస్సుల రూపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కేజీ బేసిన్ గ్యాస్ సాధన కోసం పాశర్లపూడి ప్రాంతంలో వామపక్షాలు జూన్ మొదటివారంలో పర్యటిస్తాయని వివరించారు. కేంద్రం పెట్రోలు ధరలను రోజువారీ లెక్కన పెంచుతోందని, దీనివల్ల రోజువారీ ఉపాధిపై ప్రభావం పడుతోందని, రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగులు, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.కేరళం మాజీ సిఎం పినరయి విజయన్‌పై దాడి వెనుక కేంద్రం కుట్ర ఉందని శ్రీనివాసరావు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా మార్చి ప్రతిపక్ష నేతలపై దాడులకు ఉసిగొల్పుతున్నారని, ప్రజలు దీన్ని చూస్తూ ఊరుకోరని తెలిపారు. కేంద్రం యువత విషయంలో వ్యవహరిస్తున్న విధానాలపై ఆగ్రహంతో వ్యంగ్యాస్త్రంగా ప్రారంభమైన కాక్రోచ్ జనతాపార్టీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోందని తెలిపారు. ప్రజల్లో అసంతృప్తి ఏజెండాగా ముందుకు వచ్చిందని తెలిపారు. దీన్ని సహించలేని కేంద్రం ఒకవైపు కాక్రోచ్ జనతాపార్టీ ఎక్స్ ఖాతాలను బ్లాక్ చేయించి మరోవైపు దీన్నుండి దృష్టి మళ్లించడానికే విజయన్ ఇంటిపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను చూసి ప్రభుత్వం ఎంత భయపడుతుందో దీన్ని బట్టే అర్థం అవుతుందని పేర్కొన్నారు. అవినీతిపరులు బిజెపిలో చేరితే పునీతులు: సిపిఐ నాయకులు హరినాథ్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా అవినీతిపరులని ముద్రలు వేసిన బిజెపి వారి పార్టీలో చేరగానే పునీతులు అన్నట్లు ముఖ్యమంత్రి పదవులు కట్టబెడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పి.హరినాథ్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత బెంగాల్, అస్సాం సిఎం ఇద్దరూ గతంలో అవినీతి కేసుల్లో ఉన్నారని, బిజెపిలో చేరగానే నిజాయితీ పరులంటూ సర్టిఫికెట్లు ఇచ్చేస్తున్నారని వివరించారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వివరించారు

# ఈశాన్య రాష్ట్రాల ప్రగతికి, మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

**విజయవాడ,మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మూడు రోజుల ఈశాన్య రాష్ట్రాల అధికారిక పర్యటన విజయవంతంగా ముగిసింది. పర్యటనలో భాగంగా మొదటి రోజు అస్సాంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన తదుపరి రెండు రోజుల పాటు మేఘాలయ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో ఈశాన్య రాష్ట్రాల సమగ్ర ప్రగతి కోసం సౌత్ వెస్ట్ ఖాసీ హిల్స్ జిల్లాలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విస్తృతంగా పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతరం ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ (నరేగా) పనులు, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కార్యక్రమాల ద్వారా క్షేత్రస్థాయిలో మహిళా సాధికారత ఏ విధంగా సాగుతుందో ఉన్నతాధికారులతో కలిసి సమగ్రంగా సమీక్షించారు. గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, ప్రగతిని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అధికారులకు స్పష్టం చేశారు. మేఘాలయ అధికారిక పర్యటనలో భాగంగా మావ్రాంగ్లాంగ్ లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన వాహ్రిలాంగ్ వ్యూ పాయింట్ ను శ్రీనివాస వర్మ సందర్శించారు. అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, కనువిందు చేసే జలపాతాలు, ఆహ్లాదకరమైన ప్రకృతి దృశ్యాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. సుస్థిర ఎకోటూరిజం అభివృద్ధికి మేఘాలయ ఒక ప్రధాన గమ్యస్థానంగా మారేందుకు ఇక్కడ అపారమైన అవకాశాలు ఉన్నాయని, పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇక్కడ పర్యాటక మౌలిక వసతులను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి సాధికారత వైపు నడిపించడానికి తద్వారా ఈశాన్య ప్రాంతాన్ని ప్రపంచ పర్యాటక పటంలో సగర్వంగా నిలపడానికి ఎన్డీఏ (విదీతి) ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత ప్రభుత్వాల హయాంలో భౌగోళిక పరిస్థితుల నెపంతో ఈశాన్య రాష్ట్రాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈశాన్య రాష్ట్రాల రూపురేఖలు మారిపోయాయని గుర్తుచేశారు. ఒకప్పుడు వెనుకబాటుతనానికి గురైన ఈశాన్య భారతం, నేడు ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో దేశ ప్రగతికి ఒక నూతన గ్రోత్ ఇంజిన్‌గా ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఈశాన్య రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విరివిగా నిధులను మంజూరు చేస్తోందని, కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం మరింత వేగంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# జాతీయ రహదారుల టెండర్లలో అధికారుల అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి కేంద్ర మంత్రికి బిజెపినేత విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి** శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణకు సంబంధించిన టెండర్లలో అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడినట్లు బీజేపీ సీనియర్ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో పాటు, ఆ శాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ జారీ చేసిన షార్ట్ టర్మ్ మెయింటెనెన్స్ టెండర్లలో అధికారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ టెండర్ ద్వారా ఎన్ హెచ్42, ఎన్ హెచ్340 పరిధిలోని సత్యసాయి జిల్లా ప్రాంతాల్లో పలు రహదారులు, ఆర్‌ఓబీ నిర్వహణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అయితే టెండర్ ప్రక్రియలో పాల్గొన్న నిర్మాణ సంస్థలు సిండికేట్ గా మారి అధికారుల సహకారంతో టెండర్ విలువను కృత్రిమంగా పెంచేందుకు కల్పిత బిడ్లు దాఖలు చేశాయని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. రూ. 10.69 కోట్ల టెండర్లలో భారీ అవినీతి, టెండర్ రిగ్గింగ్, రోడ్డు అంచనాల్లో అవకతవకలు జరిగాయన్నారు. కొంతమంది బిడ్డర్లను కావాలనే సాంకేతిక కారణాలతో అనర్హులుగా ప్రకటించి, చివరకు తాము అనుకున్న సంస్థలకే టెండర్ దక్కేలా కుట్ర పన్నారని పేర్కొన్నారు. త్వరలోనే ఈ టెండర్ల బిడ్డింగ్ ఓపెన్ చేయాల్సి ఉందని, ఈ వ్యవహారంలో సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ ఈ) కూడా కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. ప్రజాధనాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని, ఎం ఓ ఆర్ టి హెచ్ కార్యదర్శిని కోరడం జరిగిందన్నారు.

# తిరుమల సమాచారం

## ధ్వజారోహణంతో ప్రారంభమైన నారాయణవనం బ్రహ్మోత్సవాలు



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి జిల్లా నారాయణవనంలోని పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.30 నుండి 9 గంటల మధ్య శుభ మిథున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద విశేష పూజలు, భేరితాడనం, ధ్వజపటం, ఆస్థానం వంటి కైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, వివిధ పండ్లరసాలతో అభిషేకాలు నిర్వహించి విశేషారాధనలు చేపట్టారు. సాయంత్రం ఊంజల్‌సేవ భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తగా, రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు పెద్దశేష వాహనసేవ వైభవంగా జరిగింది.బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వాహన సేవలుగా రాత్రి పెద్దశేష వాహనంనిర్వహించారు. నేడు చిన్నశేష వాహనం, హంస వాహనం, జూన్ 4వ తేదీ రాత్రి 8.30 గంటలకు నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవానికి టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, ప్రసాదాల పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## హనుమంత వాహనంపై గోవిందరాజస్వామి దివ్య విహారం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం 7 గంటలకు గోవిందరాజస్వామి హనుమంత వాహనంపై దివ్యమంగళ స్వరూపంతో భక్తులకు దర్శనమిచ్చి అభయప్రదానం చేశారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకుని పరవశించారు. త్రేతాయుగంలో శ్రీరాముడికి పరమభక్తుడిగా వెలుగొందిన హనుమంతుడు భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా నిలిచాడు. బుద్ధి, బలం, ధైర్యం, ఆరోగ్యం, నిర్భయత్వం, వాక్పటిమ హనుమత్స్మరణతో సిద్ధిస్తాయని పురాణాలు వివరిస్తున్నాయి. అందుకే స్వామివారు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు శరణాగతి మహిమను చాటిచెప్పారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామికి స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు వసంతోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం స్వామివారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు.

## తిరుమల ఆలయంపై హనుమంతుని రూపంలో మేఘమాల



**తిరుమల, మే 28ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగంలో సాక్షాత్తు కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవారి ఆలయంపై అద్భుతమైన దృశ్యం కనువిందుచేసింది. ఎప్పుడో త్రాతాయుగంలో శ్రీరాముడి ఆజ్ఞమేరకు హనుమంతుడు సంజీవని పర్వతం ఎత్తుకొచ్చిన రీతిలో గురువారం వేకువజామున సుప్రభాతవేళ ఆకాశంలో ఆలయంపై మేఘమాల అదేరీతిలో ప్రత్యక్షమవ్వడం భక్తులను నివ్వెరపరచింది. ఈ అద్భుత దృశ్యాన్ని భక్తులు తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించి భక్తికి తన్మయత్వం చెందారు. నిజంగా కలియుగవైకుంఠంలో ఇదో దేవుని శక్తికి నిదర్శన మని భక్తులు కొనియాడారు.

## 12లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పణ

**- మే నెలలోనే అత్యధికంగా భక్తులు మొక్కులు చెల్లింపు**




**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకు వస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా స్వామివారికి సమర్పించుకుంటున్న కానుకల్లో తలనీలాలు ఇవ్వడం మరింత విశ్వాసంతో కూడుకుంది. అసలే వేసవి సెలవులు ఆపై విపరీతమైన భక్తుల రద్దీ కొనసాగుతుండటంతో శ్రీవారి దర్శనాలతోబాటు తలనీలాలు సమర్పించుకున్న భక్తులు కూడా అధికంగానే ఉన్నారు. ఈ వేసవిలో 27రోజులకు గాను 12 లక్షల మంది పైగా భక్తులు తలనీలాలు సమర్పించుకోవడం విశేషం. టిటిడిలో ఈ రికార్డులు "నల్ల బంగారం"తిరగరాసింది. కల్యాణకట్టల్లో నిరంతరాయంగా క్షురకులు సేవలు అందిస్తున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటోంది. ఈ "నల్ల బంగారాన్ని" గత సంవత్సరాల కంటే ఈ ఏడాది మే నెలలో అత్యధికంగా సమర్పించడం విశేషం. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి పటిష్ట ఏర్పాట్లు చేపట్టి, నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఈ ఏడాది మే నెలలో 27వ తేది వరకు 12,43,063 మంది భక్తులు తలనీలాలు సమర్పించడం విశేషం. గత ఏడాది 2024 మే నెలలో మొత్తం 10,65,729 మంది భక్తులు తలనీలాలు సమర్పించగా, 2025 మే నెలలో 10,18,370 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఇటీవల వేసవి సెలవులు, వారాంతపు రద్దీ కారణంగా తిరుమలలో భక్తుల రాక భారీగా పెరిగింది. మే 18 నుండి 23 వరకు వరుసగా ఆరు రోజుల పాటు ప్రతిరోజూ 50 వేలకుపైగా భక్తులు తలనీలాలు సమర్పించారు. ముఖ్యంగా మే 23వ తేదీన ఒక్కరోజే 57,580 మంది భక్తులు తలనీలాలు సమర్పించడం జరిగింది.

## జూన్ 4 నుండి ఆన్‌లైన్‌లో వస్త్రాలు ఇ వేలం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతో బాటు టిటిడి ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలు ఇ వేలం నిర్వహించనున్నారు. ఆలయాలకు భక్తులు సమర్పించుకున్న కొత్తవి / ఉపయోగించినవి / పాక్షి కంగా దెబ్బతిన్నవి 147 లాట్ల వస్త్రాలు ,న్యూఆర్ట్‌సిల్క్‌చీరలు,సిల్క్ శారీలు జూన్ 4నుండి 6వతేదీ వరకు టిటిడి ఆన్‌లైన్‌లో ఇఎఐడి ఎన్ఓఎస్ 25918నుండి 25923 ఇ వేలం వేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ కొనుగోలు పోర్టల్ లో రిజిస్టర్ అయిన ఆసక్తి కల్గిన బిడ్డర్లు వస్త్రాల ఆన్‌లైన్‌లో పాల్గొనడానికి అర్హులు. స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు) / ఎఇఒ(వేలములు), టిటిడి, హరేకృష్ణ మార్గ్ , తిరుపతిలో 0877 -2264429 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాల్సి ఉంటుంది.

## కొనసాగుతున్న రద్దీ - శ్రీవారి సర్వదర్శనానికి 24గంటలు



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఇష్టదైవమ్ శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. బుధవారం రాత్రివరకు 89,403 మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 4.99 కోట్ల రూపాయలు లభించింది. సర్వదర్శనానికి 24గంటల సమయం కంపార్ట్‌మెంట్లు నిండి క్యూ లైన్లు బయటకు చేరాయి. తిరుమల కొండభక్తులతో కిటకిటలాడుతోంది. వేసవి సెలవుల కారణంగా తిరుమలకు భక్తులు పోటెత్తడంతో రద్దీ కొనసాగుతోంది. తిరుమలకు వచ్చే భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాన్ని 2.52 లక్షల మంది స్వీకరించారు. భక్తుల రద్దీ కారణంగా సర్వదర్శనం కోసం వేచి ఉండే సమయం గణనీయంగా ఉంది. టోకెన్లు లేని సర్వదర్శనం కోసం కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు బయట కృష్ణ తేజ గెస్ట్ హౌస్ వరకు విస్తరించాయి.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 29, మే 2026




రెండో రోజు మహానాడు హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి కీలారి రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, మీడియా కోఆర్డినేటర్ బివి. వెంకట రాముడు తదితర నాయకులు (విశాఖపట్నం-ప్రభాతవార్త)

## సమాజాభివృద్ధిలో మేధావుల తోడ్పాటు అవసరం




## చీడిగుమ్మలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

### తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్: స్పీకర్ అయ్యన్నపాత్రుడు




## చింతకాయల విజయ్‌కు రాజ్యసభ సీటే సరైన గౌరవం..!

### ఉత్తరాంధ్ర టీడీపీకి యువశక్తి..



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గత కొన్నేళ్లుగా పార్టీ బలోపేతానికి నిశ్శబ్దంగా కానీ అత్యంత చురుకుగా పనిచేస్తున్న యువ నాయ కుడిగా గుర్తింపు తెచ్చుకుం టున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, యువతను టీడీపీ వైపు ఆకర్షిం చడంలో విజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పార్టీ బలపడేందుకు ఆయన చేసిన కృషి విశేష మని నాయకులు అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియా, గ్రౌండ్ లెవల్ కార్య కలాపాలు, పార్టీ శిక్షణా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందన-ప్రతి విషయంలోనూ విజయ్ యాక్టివ్‌గా ఉండటం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.

**అయ్యన్న వారసత్వమే కాదు.. తనకంటూ సొంత ఇమేజ్ కూడా..**

చింతకాయల అయ్యన్నపాత్రుడు రాజకీయ వారసత్వాన్ని 8వ పేజీలో

**పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న యువ నేత -అయ్యన్న వారసత్వానికి తగ్గట్టే విజయ్ దూకుడు -మినీ మహానాడులో రాజ్యసభ డిమాండ్‌తో రాజకీయంగా హాట్ టాపిక్ -బీసీ యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న టీడీపీ శ్రేణులు**

## మహిళా సాధికారతకు ఎన్టీఆర్ ఆశయాలే మార్గదర్శకం : విశాఖ ఎంపీ శ్రీభరత్



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మహిళా సాధికారత, సామాజిక న్యాయం, ప్రజాకేంద్ర పాలన అనే స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలతోనే తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా కొనసాగుతోందని విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం విశాఖ బీచ్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడులో శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన శ్రీభరత్, ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ 44 ఏళ్ల తర్వాత కూడా జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపడం ప్రతి తెలుగు వ్యక్తికి గర్వకారణమన్నారు. ఎన్డీఏలో బీజేపీకి అతిపెద్ద భాగస్వామ్య పార్టీగా టీడీపీ 8వ పేజీలో

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు..

### మత సామరస్యాన్ని చాటిన వేడుకలు




## మహానాడు కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం-ప్రభాతవార్త

29వ వార్డు టీడీపీ అధ్యక్షులు ఉరుకుటి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు చి.వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 8వ పేజీలో

## మహానాడు విజయంతో.. టీడీపీ శక్తి మరోసారి నిరూపితం : విశాఖ ఎంపీ శ్రీభరత్

(ప్రభాతవార్త-గాజువాక)

తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించడం పార్టీ బలం, కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమని విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. గురువారం మహానాడు కార్యక్రమం అనంతరం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, క్లస్టర్ వైస్ హైబ్రిడ్ ఫార్మాట్‌పై మొదట్లో సందేహాలు వ్యక్తమైనప్పటికీ కార్యకర్తల విశేష స్పందనతో అది సక్సెస్ అయిందని తెలిపారు. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోనే సుమారు 25 వేల మంది కార్యకర్తలు క్లస్టర్లలో పాల్గొనగా, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది మహానాడులో పాల్గొనడం విశేషమన్నారు. ప్రత్యక్ష ప్రసారాల ద్వారా కూడా లక్షలాది మంది వీక్షించారని చెప్పారు. మహానాడులో ప్రవేశపెట్టిన తీర్మానాలపై స్పందిస్తూ, నారా లోకేష్ ప్రతిపాదించిన 33 శాతం మహిళా రాజకీయ రిజర్వేషన్ అంశం మహిళా సాధికారతపై తెలుగుదేశం పార్టీ కట్టుబాటుకు నిదర్శనమని అన్నారు. 2029 ఎన్నికల నాటికి మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ అమలు చేస్తామని పార్టీ ప్రకటించిందని తెలిపారు. దీనికి సీఎం నారా చంద్రబాబు నాయుడు పూర్తి మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి వైఎస్సార్సీపీ అసత్య ప్రచారాలకు 8వ పేజీలో



## భోగాపురం ఎయిర్పోర్ట్ రహదారుల అనుసంధానం పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



## వేకువజామున ఉరుములు, మెరుపులతో.. ఈదురుగాలుల బీభత్సవం




### కూలిన వృక్షాలు రోడ్లపై పలుచోట్ల విరిగిన చెట్లు కొమ్మలు

విశాఖపట్నం, మే 28 ప్రభాతవార్త

ఎండ వేడి ఉక్కపోతతో విలవిలాడుతున్న నగరవాసులకు వరుస వర్షాలతో ఉపశమనం కలిగింది. కొంతమేర వాతావరణం చల్లబడిన గురువారం వేకువజామున ఉరుములు, మెరుపులు, గాలి తో కూడిన వర్షం వలన కొన్ని చెట్లు కొమ్మలు విరిగి రోడ్డున పడ్డాయి. ఉదయాన్నే వ్యాపారస్తులు తమ వ్యాపారాలకు కొంతమేర ఆటంకం కలిగింది. ఉరుములు మెరుపుల తో గాలి కారణంగా కొన్ని ప్రాంతాల్లో చెట్టుకొమ్మలు విరిగి రోడ్డుపై ఆపి ఉన్న వాహనాలపై కూడా పడిపోయాయి. దీంతో ఆ వాహనాలు స్వల్పంగా మరమ్మతులకు గురయ్యాయి. చెట్లు కూలడంతో పాటు కొన్ని చోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడటం వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలిగాయి.

## ఘనంగా రెండో రోజు మహానాడు

విశాఖపట్నం-ప్రభాతవార

మహానాడు రెండవ రోజైన గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలోని వివిధ వేదికలను సందర్శించారు. పద్మనాభం, గెద్దపేట, భీమిలి, ఆనందపురం, జీవీఎంసీ 4వ వార్డులో వర్చువల్ మహానాడు జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వారి కోసం ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య రూపకాలను తిలకించారు. గెద్దపేట, ఆనందపురం వేదికల వద్ద కార్యకర్తలు, నాయకు లకు వడ్డించడానికి సిద్ధం చేస్తున్న వంటకాలను పరిశీలిం చారు. ఎంతమంది హాజరవుతున్నారు, ఎందరికి భోజన సదుపాయం సిద్ధం చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఆనందపురం మండలంలో స్వయంగా భోజనం వడ్డించారు. మహానాడు ప్రధాన వేదికపై ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు. సీనియర్ టీడీపీ నాయకులకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. పద్మనాభం వేదిక వద్ద మాజీ మంత్రి స్వర్గీయ ఆర్.ఎస్.డి.పి. అప్పల 8వ పేజీలో



## ఆర్గానిక్ మ్యాంగో మేళా ప్రారంభం

**ప్రారంభించిన 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ -రకరకాల వెరైటీలతో ఆకట్టుకుంటున్న మేళ**



# చీడిగుమ్మలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

నర్సీపట్నం – ప్రభాతవార్త

నందమూరి తారకరామారావు జయంతి, మహానాడు సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గం, గొలుగొండ మండలం, చీడిగుమ్మల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి గోవిందు, యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని, ఆయనొక వ్యక్తి కాదని ఒక శక్తి అని కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, వృద్ధులకు పెన్షన్లు, పెంకుటిళ్లు మంజూరు చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పద్మావతి యూనివర్సిటీ స్థాపనతో పాటు.. పాలనను చేరువ చేసేందుకు మండల వ్యవస్థ ఏర్పాటు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆయనదేనన్నారు. అద్భుత నటనతో పాటు, సినిమాల ద్వారా సామాజిక మార్పుకు కృషి చేసిన మహానుభావుడి ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. ఇదే వేదికపై నియోజకవర్గ, గ్రామ అభివృద్ధి పనులను స్పీకర్ వివరించారు. గత రెండేళ్లలో గొలుగొండ మండలానికి 353 పనుల కోసం రూ.44.20 కోట్లు మంజూరు చేశామన్నారు. చీడిగుమ్మల గ్రామంలో 1983లో కరెంటు ఏర్పాటు నుండి.. హౌసింగ్, మంచినీటి ట్యాంక్, రోడ్లు, శ్మశాన వాటిక, జెడ్పీ పాఠశాల తదితర సదుపాయాలు కల్పించామన్నారు. వీటితో పాటు రూ.1.93 కోట్లతో పీహెచ్‌సీ భవనం, ముస్లిం కమ్యూనిటీ హాల్ (మసీదు) కోసం రూ.20 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. అలాగే గత రెండు సంవత్సరాలలో గ్రామంలో రూ.1.50 కోట్ల వ్యయంతో 22 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతకాయల విజయ్‌కు..

7వ పేజీ తరువాయి ..

ముందుకు తీసుకెళ్తూనే, తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను నిర్మించుకోవడంలో విజయ్ సక్సెస్ అయ్యారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. 2024 ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ టికెట్ రాకపోయినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని అంటున్నారు. ఇటీవల స్థానికంగా నిర్వహించిన టీడీపీ మినీ మహానాడులో విజయ్‌కు రాజ్యసభ సీటు ఇవ్వాలంటూ వచ్చిన తీర్మానం కూడా ఆయనపై ఉన్న విశ్వాసాన్ని స్పష్టం చేస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన విద్యావంతుడైన యువ నేతకు అవకాశం ఇస్తే పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న దృక్పథంతో చూస్తే, విజయ్‌కు రాజ్యసభ అవకాశం కల్పించడం ద్వారా తెలుగుదేశం పార్టీ బలమైన రాజకీయ సందేశాన్ని ఇవ్వగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఆర్గానిక్ మ్యాంగో మేళా ప్రారంభం

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

రకరకాల వెరైటీలు, విభిన్న రుచులతో విశాఖ వాసులను ఎంతగానో ఆకట్టుకుంటున్న ఆర్గానిక్ మ్యాంగో మేళ గురువారం సాయంత్రం ప్రారంభమైంది. గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం నేతృత్వంలో లాసెన్సుబే కాలనీ కామత్ హోటల్ పక్కన ఉన్న బిజెపి కార్యాలయం ఆవరణలో ఈ మేళాను రాష్ట్ర 20 సూత్రాల అమలు కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ ప్రారంభించారు. 20 స్టాళ్లతో ప్రారంభమైన ఈ మేళా విశాఖ వాసుల మామిడి దాహార్తిని తీర్చనుందని ఈ సందర్భంగా లంకా దినకర్ అన్నారు. పూర్తిగా సేంద్రియ పద్ధతుల్లో ఎరువులు, రసాయనాలు, క్రిమిసంహారక మందులు లేకుండా ప్రకృతి పరంగా పండించిన మామిడి అందుబాటులోకి రావడం విశాఖ వాసుల అదృష్టమని పేర్కొన్నారు. ఈ మామిడిని పండించడానికి కూడా ఎటువంటి కెమికల్స్ వాడకపోవడం నిజంగా మంచి పరిణామం అని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదం చేస్తుందని అన్నారు.

### ఎన్నో రకాలు...

గురువారం ప్రారంభమైన ఈ మేళ శుక్ర శని ఆదివారాల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని గో ఆధారిత వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ చెప్పారు. ఈ మేళాలో బంగినపల్లి, సువర్ణరేఖ, రసాలు, ఇమామ్ పసంద్, అమృతం, స్వాగతం, చిలుకలు మామిడి, పంచదార కలిసా, మల్లిక, కొబ్బరి మామిడి, దసేరి, పలుకులు, జహంగీర్, ఆల్ఫా న్సో, మియాజాకి, పలు నాటు వెరైటీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ పూర్తిగా సేంద్రయంగా పండించినవేనని స్పష్టం చేశారు. బిజెపి నగర అధ్యక్షుడు పరుశురామరాజు మాట్లాడుతూ, సేంద్రియ మామిడి పళ్ళమేళా కు బిజెపి కార్యాలయం వేదిక కావడం హర్షనీయమని అన్నారు. విశాఖ నగర ప్రజల ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయల సంఘం కార్యదర్శి సవ్వాకుల అశోక్, వ్యవసాయదారుల సంఘం రాష్ట్ర నాయకుడు పీఎల్ఎన్ రాజు, మామిడి పంట నిపుణుడు అప్పాజీ, పలు మామిడి రకాల అభివృద్ధి చేసిన రైతు శాస్త్రవేత్త కొంగర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి..

7వ పేజీ తరువాయి ..

మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రెండో రోజు మహానాడు

7వ పేజీ తరువాయి ..

నరసింహరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను పార్టీ వర్కింగ్ అధ్యక్షుడి హోదాలో నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో హర్షం ప్రకటిస్తూ మహిళ నాయకురాళ్లతో గంటా కేక్ కట్ చేయించి తినిపించారు. పద్మనాభం మండలంలో కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ, గోపీ రాజు, మజ్జి నందీష్, కురుమిన లీలావతి, గెద్ద ప్రసాద్, భీమిలిలో చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, ఆనందపురంలో తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, శ్రీకాంత్ రాజు, మీసాల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లికార్జునరావు, కోరాడ వైకుంఠం, మహంతి శివాజీ, 4వ వార్డులో పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ఎన్టీఆర్ ఆశయాలే మార్గదర్శకం

7వ పేజీ తరువాయి ..

కొనసాగడం పార్టీ బలాన్ని చాటుతోందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన మహానేత ఎన్టీఆర్ అని గుర్తుచేసిన ఆయన, మహిళా సాధికారత కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారన్నారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు స్వయం సహాయక సంఘాలకు అందించిన ప్రోత్సాహం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో టీడీపీ ప్రభుత్వాల పాత్ర విశేషమని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ విషయంలో టీడీపీ ఎప్పటికప్పుడు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వచ్చినా రాకపోయినా పార్టీలో 33 శాతం అవకాశాలు మహిళలకే కల్పిస్తామని స్పష్టం చేశారు. శాసనసభ, పార్లమెంట్ స్థాయిల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాలన్నది పార్టీ సంకల్పమన్నారు. మహిళా సాధికారతపై నారా లోకేష్ ప్రతిపాదించిన తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని శ్రీభరత్ వెల్లడించారు. ఎన్టీఆర్ ప్రారంభించిన సిద్ధాంతాలను చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.

## ఘనంగా హైబ్రిడ్ మహానాడు ముగింపు

అగనంపూడి ప్రభాత వార్త

గాజువాక నియోజవర్గం క్లస్టర్ వన్ 85,79, వార్డుల యొక్క హైబ్రిడ్ మహానాడు నేహా హోటల్ లో రెండో రోజు ఘనంగా నిర్వహించారు. వార్డ్ అధ్యక్షుడు కర్రి దసరా, వార్డు కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అగనంపూడి మెయిన్ రోడ్డు, పెదమడక, పైలాన్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరణం సత్య రావు, జిల్లా టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జునరావు, జిల్లా అధికారి ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అప్పలరాజు, గల్లా రుద్ర కుమారు, 79 వ వార్డు వార్డు అధ్యక్షులు జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు, అండబోయన మంగరాజు, కడవల రమణ, కోర్రాయి జగదీష్, పూడి యుగంధ ర్, చిత్త కనకరాజు, దేగల నర్సింగ్, చందు రమేష్, పలక అచ్చుత్, గొల్లవిల్లి నాగరాజు కమాండ్, గల రాజు, గజ్జల నూకరాజు, సింగిడి సింహాచలం, ఆర్మీ మహేష్, ఇ ల్లపు అప్పారావు, కడవల రాజు,గొల్లవిల్లి వెంకటరావు , డొక్క రమేష్, మామిడి అప్పారావు, కరణం అప్పారావు, 79 మహిళా అధ్యక్షురాలు హని త, మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, నియోజవర్గం అధ్యక్షురాలు గొల్లవిల్ల గంగాభవాని, ఉపఅధ్యక్షురాలు సత్యవతి, అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అగనంపూడి పునరావాస కాలనీలో ఘనంగా జరిగిన ఎన్టీఆర్ జయంతి

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



అగనంపూడి –ప్రభాతవార్త

85 వార్డు అగ నంపూడి పునరావాస పెద మడక మినీ జగదాంబ సెంటర్లో విశాఖపట్నం టిడిపి సీనియర్ నాయకులు నెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి అధినేత పద్మశ్రీ డాక్టర్ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి నాయకులు ఇల్లపు ప్రసాద్, కర్రి దశాంద్ర, బలిరెడ్డి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. బర్త్డే కేకు కటింగ్ చేయడం జరిగింది. అనంతరం వారు ప్రసంగిస్తూ బడుగు బలహీన పేద వర్గాల గుండె చప్పుడు నుండి తెలుగుదేశం పార్టీ నుండి ఎన్టీఆర్ స్థాపించారు. ఆయన ముఖ్యమంత్రిగా అయిన తర్వాత సమాఖ్య ఆంధ్రను అభివృద్ధి పరిచే ప్రపంచ దేశాల్లో తెలుగువారిని గుర్తింపు తీసుకురావడం ఘనత ఆయనకి చెందింది నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా కేంద్రంలో వీపీ సింగ్ ప్రధానమంత్రిగా చేసి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కృషి చేశారు మన సంస్కృతి సాంప్రదాయాలకు ఆదర్శంగా ఎన్నో పౌరాణిక పాత్రలు ప్రదర్శించడం జరిగినది. అటువంటి మహాత్ముడికి భారతరత్న అవార్డు ఇవ్వాలి అని అన్నారు. అనంతరం 85 వార్డు పారిశుద్ధ్య కార్మికులకు విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా బట్టలు పంపిణీ చేయడం జరిగినది. ఎన్టీఆర్ అభిమాని బేత హనుమంతరావు సభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిడిపి నాయకులు దానబాల పైడికొండ,కొర్రాయి నాగార్జునరావు,విందుల రాజు డొక్కా రమేష్,ఆలమండ శ్రీను సరందాసు చెల్లయ్య, పలక రాము,పూడి సత్యారావు గంతకూరు అప్పారావు వడ్డాది శ్రీను, బందారు చందు రమేష్ మొల్లి, కోటి త్రినాథ్,ఎం పైడ్రాజు మేడిశెట్టి పద్మ, శిరీష మరియు నాయకులు టిడిపి కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యలంతా ఒక్కటై ఎదగాలి

## వైభవంగా వీబీజీ వార్షికోత్సవం -ముఖ్య అతిథిగా ఫౌండర్ రాజు -నెట్ వర్క్ ఈజ్ నెట్ వర్క్ అంటూ నినాదాలు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



ఆర్యవైశ్యులంతా ఒక్కటై సంఘటితంగా ఎదగాలని వైశ్యాస్ బిజినెస్ గ్రూప్ (వీబీజీ) వ్యవస్థాపక అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. సంఘాన్ని ఏర్పాటు చేసి ఏడాదవుతున్న సంద ర్భంగా విశాఖలో సంబరాలు జరిపారు. మధుర వాడలోని వీ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం రాత్రి జరిగిన ఈ వేడుకలకు హైదరాబాద్ నుంచి ఆ సంఘం వ్యవస్థాపకులు రాజు విచ్చేసి వివిధ విభాగాల్ని ఏర్పాటు చేశారు. కొత్త కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఆర్యవైశ్యులంతా తమ కుటుంబాలతో సహా హాజరు కావడంతో అక్కడంతా పండగ వాతావరణం తలపించింది. మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమం ఆశాంతం 'నెట్ వర్క్ ఈజ్ నెట్ వర్క్' అంటూ సంఘం సభ్యులు నినాదాలు చేశారు. ఆర్యవైశ్యులంతా సంఘటితశీగా ఉంటూ ఒకరి కష్ట సుఖాల్లో మరొకరు తోడుగా ఉండాలన్నదే ఈ వీబీజీ సంఘం ముఖ్య ఉద్దేశ్యమని సంఘం వ్యవస్థాపకులు రాజు స్పష్టం చేశారు. అందరూ కలిసి విందారగించారు.

# భోగాపురం ఎయిర్పోర్ట్ రహదారుల అనుసంధానం పనులు వేగవంతం చేయాలి

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్పోర్ట్ జూలై మొదటి వారంలో ప్రారంభం జరగనున్నందున సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి జూన్ 30 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ రోడ్లు, వి.ఎం.ఆర్.డి.ఏ. ల్యాండ్ పూలింగ్, లేఔట్స్ అంశాలపై వీఎమ్ఆర్డిఏ, జీవీఎంసీ, ఆర్ అండ్ బి, భోగాపురం ఎయిర్పోర్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ అనుసంధానం రోడ్ల పురోగతిని నిశితంగా సమీక్షించారు.ఆయన మాట్లాడుతూ విశాఖ నగరం నుండి భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధానం చేసే ఏడు రోడ్లతోపాటు ఇతర రోడ్లను కూడా అభివృద్ధి చేయాలని కలెక్టర్ కోరారు. అధికారులు సమన్వయంతో మిషన్ మోడ్ తో పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్ల నిర్మాణం, సైన్ బోర్డులు ,విద్యుత్ దీపాలు, బస్సు టెర్మినల్, చార్జింగ్ పాయింట్లు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రాపిడో, ఊబర్, ఓలా సర్వీసుల ఏర్పాటుకు ఆ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాల న్నారు. ఇకపై ప్రతివారం సమీక్ష చేస్తామని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని లేదా ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని కోరారు. విఎంఆర్డీఏ ద్వారా చేపడుతున్న ల్యాండ్ పూలింగ్ సమగ్రంగా చేపట్టాలని, లేఅవుట్ల అభివృద్ధి వేగవంతం చేయాలని, ఆర్డీవో భూమి అప్పగించాలని, విఎమ్ఆర్డిఏ అధికారులు లేఔట్లకు నంబర్లు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వీఎమ్ఆర్డిఏ కమిషనర్ తేజ్ భరత్. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వర్చువల్‌గా, భీమిలి ఆర్డీఓ సంగీత్ మాధుర్, విఎం ఆర్డిఏ ఎస్ఈ వినయ్, జీవీఎంసీ సీఈ సత్యనారాయణ రాజు, ఆర్టీసి ఆర్ఎం అప్పల నాయుడు, ఎస్ఈ ఏపిఈపీడిసిఎల్ శ్యాంబాబు, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్ పాల్గొన్నారు.

# విమ్స్‌లో ఆకట్టుకుంటున్న బుద్ధుడి విగ్రహం



ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త

విమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో బుద్ధుడి విగ్రహంతో పాటు చుట్టూ ఆరు ఏనుగులు ఉన్న అద్భుతమైన శిల్పకళాకాండాన్ని విమ్స్ డైరెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఆవిష్కరించారు. దీంతో ఆ ప్రాంగణం పచ్చదనం తో పాటు నూతన అందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. నగరంలో ఆంధ్ర యూనివర్సిటీలో ఫైన్ ఆర్ట్స్ లో పీజీ చేసి అనేక కళాఖండాలు రూపొందించిన ఏకైక మహిళ శిల్పి చౌదరి సంధ్యా పట్నాయక్ రూపకల్పన చేసిన ఈ నమూనా చూసి అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నెలరోజుల క్రితమే ఈ కళాఖండాలు సిద్ధంగా ఉన్న ఈ ప్రాంగణం చుట్టూ పచ్చదనాన్ని విస్తరింప చేయడానికి డాక్టర్ రాంబాబు ప్రారంభోత్సవాన్ని పొడిగించారు. తూర్పుగోదావరి జిల్లాలో కడియం నుంచి పచ్చదనాన్ని విస్తరించడానికి అవసరమయ్యే గడ్డి వనరులను విశాఖకు తెప్పించి ఈ విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బు ఖర్చు కాకుండా ఆయన కార్పొరేట్ సంస్థల నుంచి సిఎస్ఆర్ నిధులు సేకరించి ఈ గొప్ప కళాకాండాన్ని విమ్స్ ఆసుపత్రికి ఆభరణంగా అందించారు. ఈ కళాఖండాన్ని రూపకల్పన చేయడానికి రూ ఆరు లక్షల ఖర్చయింది. బుద్ధుని విగ్రహావిష్కరణ అనంతరం డాక్టర్ రాంబాబును ఆసుపత్రి వైద్యుల సిబ్బంది అభినందించి సత్కరించారు.

# ఎస్ఎస్ఎన్ నగర్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం బయటపడింది. ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... బి.ఆర్.టి.ఎస్ రహదారిలో శ్రీకృష్ణాపురం సమీపం ఉన్న ఎస్ ఎస్ ఎన్ నగర్ వద్ద బుధవారం ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందడంతో అక్కడకు వెళ్లి వారు పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. ఆయన హిందీ మాట్లాడేవాడని బీహార్ కు చెందిన వాడని స్థానికులు పోలీసులకు తెలియజేశారు. ఆధారాలు లేకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి మార్చురీలో భద్రపరిచామని ఎస్సై తెలిపారు. బంధువులు గాని, స్నేహితులు గాని, కుటుంబ సభ్యులు గానీ ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపట్టినట్లయితే ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావును సంప్రదించాలని ఎస్సై కోరారు.

# ఆర్టీసీ ఎన్ఎంయు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జె.ఎం.నాయుడు



(ప్రభుతవార్త –విశాఖపట్నం)

రాష్ట్ర రవాణా సంస్థ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జెఎం నాయుడును నియామకం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు నియామక పత్రాన్ని విడుదల చేశారు. సంస్థలో నాయుడుకు ఉన్న మంచి గుర్తింపు, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో విధుల నిర్వహణ, కార్మికుల సంక్షేమ సంఘంతో సుదీర్ఘ అనుభవం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా జెఎం నాయుడ్ని అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# సమాజాభివృద్ధిలో మేధావుల తోడ్పాటు అవసరం

## సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మధుర్ -కొత్త రైల్వే జోన్ ద్వారా ప్రత్యేక రైళ్లను విశాఖ నుంచి నడపాలి : ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

విశాఖపట్నం –ప్రభాతవార్త

సమాజ అభివృద్ధిలో మేధావులు అందించే తోడ్పాటు అవసరమని సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మధుర్ అన్నారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ పి శోభన్ ప్రకాష్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో సభ్యులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అందిస్తున వివరాలను తెలియజేశారు. కొత్త రైల్వే జోన్ ఏర్పాటు నేపథ్యంలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని కోరారు. వందే భారత్ స్లీపర్ కోచ్ ను ప్ర ప్రథమంగా విశాఖ నుంచి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం నుంచి బెంగళూరు, విశాఖపట్నం నుంచి తిరుపతి రాత్రి జర్నీ చేసే విధంగా ట్రైన్లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. విశాఖపట్నం నుంచి అరకు వ్యాలీకి పూర్తి స్థాయి విస్టాడోమ్ సౌకర్యాలతో రైలును నడపాలని కోరారు.త్వరలోనే ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించే కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. అనంతరం సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మధుర్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బి ఎస్ కే రాజ్ కుమార్ ను ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు గ్రంధి సురేష్, వై గీత, పవన్ కార్తీక్, త్రినాధ రావు పాల్గొన్నారు.

## మహానాడు విజయంతో.. టీడీపీ శక్తి మరోసారి నిరూపితం

7వ పేజీ తరువాయి ..

దిగుతోందని విమర్శించారు. ఎన్డీఏ మిత్రపక్షాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయితే టీడీపీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ మిత్రపక్షాలతో కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకుముందు విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని కొత్త నక్కవానిపాలెం, శ్రీహరిపురం, గాజువాక నియోజకవర్గంలోని కూర్మానపాలెం, వడ్లపూడి ప్రాంతాల్లో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాల్లో శ్రీభరత్ పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు..

విశాఖపట్నం, మే 28 ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా నిలిచే (ఈద్–ఉల్–అజ్హా ) బక్రీద్ పండుగను ముస్లింలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఉదయాన్నే మసీదులు, ఈద్గాలకు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, స్థానిక యంత్రాంగాలు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. ముస్లింలు ఒకటినొకరు ఆ లింగం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మసీదులను శోభాయమానంగా అలంకరించారు. విద్యుత్ దీపాలతో మసీదులు కళకళలాడాయి. స్నేహితులకు పండ్లు మిఠాయిలు పంచి పెట్టుకున్నారు.

# రేపు విశాఖ రమాదేవి స్కూల్‌లో జాబ్ మేళా

## 14కంపెనీల ఆధ్వర్యంలో 700 ఉద్యోగాల భర్తీ

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ నెల 29శుక్రవారం ఉదయం 9గంటలకు విశాఖలోని డాబాగార్డెన్స్‌లో ఉన్న రమాదేవి బానోజిరావు ప్రాథమిక పాఠశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు విశాఖ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మొత్తం 14 ప్రముఖ కంపెనీలు 700ఖాళీల భర్తీకి ప్రయత్నిస్తున్నాయన్నారు. పదో తరగతి నుంచి పీజీ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ మేళాకు హాజరు కావచ్చన్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఐటీఐ, డిప్లమో, అభ్యర్థులకు ఏడాదికి రూ.1.8లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకేజీలుఎ అందుకునే అవకాశముందన్నారు. విశాఖ, అచ్యుతాపురం, శ్రీసిటీ, చెన్నై, విజయనగరం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో అభ్యర్థులు ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. తమ వెబ్‌సైట్‌లో పేర్లు దరఖాస్తు చేసుకుని, సంబంధిత అడ్మిట్ కార్డును మేళాకు తీసుకు రావాలని చాముండేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మేళా రోజే స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉంటుందని, మరిన్ని వివరాలకు 99487 68778, 9966965502, 87901 17279, 87126 55686 తదితర ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చన్నారు. విద్యార్హతల సర్టిఫికెట్లతో పాటు ఆధార్, ఫొటోలు, రెజ్యూమ్‌తో సహా అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.

# ఆరో వార్డులో ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన టీడీపీ నాయకులు

పిఎం పాలెం, మే 28, ప్రభాతవార్త



నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పట్టణంలోని ఆరో వార్డు క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ సహా ఇతర నాయకులు పాల్గొని ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# మహానాడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## 5వ వార్డులో క్లస్టర్ ఇంచార్జ్ మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో డిజిటల్ వేదికగా ఘనంగా నిర్వహణ

పిఎం పాలెం, మే 28, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు మహానాడు కార్యక్రమం లో భాగంగా 5వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డు పరిధిలోని పరదేశిపాలెం, వైఎస్సార్ కాలనీలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మొల్లి హేమలత ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ దేశ చరిత్రలోనే సంచలనాత్మక నిర్ణయం తీసుకున్న దూరదృష్టి గల నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. మహిళల గౌరవం, స్వాభిమానాన్ని పెంపొందించే విధంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. తెలంగాణ లాంటి ప్రాంతంలో సంవత్సరాల తరబడి కొనసాగిన పటేల్–పట్వారి వ్యవస్థను రద్దు చేసి సామాన్య ప్రజలకు న్యాయం చేసిన గొప్ప సంస్కరణవాది ఎన్టీఆర్ అని కొనియాడారు. 5వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్థానిక సాయి సూర్య ఫంక్షన్ హాల్లో డిజిటల్ వేదికగా జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలను నాయకులు అభినందించి, కార్యకర్తలు అందరికీ పసందైన విందు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాండ్రాసి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ,ఈగల రవి,నమ్మి శ్రీను తదితరులు భారీ సంఖ్యలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ జయంతిని పండుగ వాతావరణంలో నిర్వహించారు.


LIC HFL
LIC HOUSING FINANCE LTD

**LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం - 530004.

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

**LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL)** యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.

1 ఋణగ్రహీత పేరు : శ్రీ కొండలరావు కోటపల్లి & శ్రీమతి కోటపల్లి పుష్పలత (సహ-ఋణగ్రహీత)
లోన్ ఖాతా నెం.: 7003150002828 ఏరియా ఆఫీస్: విశాఖపట్నం
ఆస్తి చిరునామా మరియు వివరములు : విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వేపగుంట, సర్వే నెం.13/1, ఎల్.ఆర్.సి. ఫీల్డ్ స్కెచ్ ప్రకారం సర్వే నెం.13/పార్ట్, పట్టా నెం.74, ప్లాట్ నెం.22 లోని 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.083 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "ఈశ్వర్ ఎన్‌క్లేవ్-2" మూడవ అంతస్తు నందు 1000 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.302. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు : 30 అ॥ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.21, పడమర : ప్లాట్ నెం.3, ఉత్తరం : ప్లాట్ నెం.23. మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.302 నకు హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, పడమర : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK7003150002828, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd, Visakhapatnam

రిజర్వు ధర : రూ.42,10,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.4,21,000/-

| | |
|---|---|
| ఇ-వేలం యొక్క వెబ్‌సైట్ | https://www.bankeauctions.com |
| ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం | 05.06.2026 ఉ॥11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల మధ్యన |
| టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది | 15.06.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే) |
| ఇ-వేలం తేది మరియు సమయం | 16.06.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు |

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన ఆసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9392222077/9490738398.

*వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు అధికారిక వెబ్‌సైట్‌లో అనుబంధం -2 గా పేర్కొనబడ్డాయి – https://online.lichousing.com/eauction/

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 28.05.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## గాజువాకలో మే 30, 31న బీజేపీ జిల్లా ప్రశిక్షణ తరగతులు



గాజువాక, మే 28, ప్రభాతవార్త

కూర్మన్నపాలెం దామా కన్వెన్షన్‌లో మే 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు "విశాఖ జిల్లా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్- 2026" నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశు రామరాజు, నాయకులు కరణంరెడ్డి నరసింగ రావు, దామా సుబ్బారావు పరిశీలించారు. రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ సూచనల మేరకు జరిగే ఈ కార్యశాలలో జిల్లాలోని మండల అధ్యక్షులు, పైస్థాయి నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, కేంద్ర మంత్రి బి.శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. కార్యక్రమంలో సిరసపల్లి నూకరాజు, దానేష్, సోంబాబు పాల్గొన్నారు.

## ఓట్ల సవరణపై బీజేపీ సమన్వయ కమిటీ భేటీ

గాజువాక, మే 28,ప్రభాతవార్త



వడ్లపూడి, ఉక్కునగరం మండలాల 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'పై బీజేపీ కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. చేబ్రోలు అశోక్, అనిత భువనేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో నియోజకవర్గ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బూత్‌కు నియమించిన ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓట్ల నమోదు చేపట్టాలని, అలాగే దొంగ ఓట్లు, మరణించిన వారి ఓట్లను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సోంబాబు, సతీష్, నాగేశ్వరరావు, అప్పలరాజు, మనోహర్ పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం.. 75వ వార్డులో టీడీపీ సంబరాలు



గాజువాక, మే 28,ప్రభాతవార్త

రాష్ట్ర రాజకీయాలకు మహానాడు-2026 కొత్త దిశను చూపిస్తోందని, మహిళలకు పెద్దపీట వేయ దంతో ఇదొక 'మహిళా మహానాడు'గా నిలిచిపోతుం దని విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు పేర్కొన్నారు. గాజువాక 75వ వార్డు టీడీపీ ఆధ్వర్యంలో రెండో రోజు మహానాడు సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ యువత, రైతులు, మహిళల అభివృద్ధే లక్ష్యంగా మహానాడులో కీలక తీర్మానాలు చేశారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేస్తున్నామని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలే టీడీపీకి అసలైన బలమని కొనియాడారు. అనంతరం 75వ వార్డు మాజీ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి రమణారెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, మహిళల కోసం పార్టీ తీసుకున్న నిర్ణయాలకు మద్దతుగా కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, నాయకులు గోక్యాడ ముత్యాలు, వంగలపూడి అప్పలరాజు, నంబరు పైడయ్య, పెద్దడా సోమినాయుడు, ఊరుకూటి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ళు, కణితి సన్యాసమ్మ, పెద్దడా సరోజిని తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రెండో రోజు మహానాడు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



మహానాడు రెండవ రోజైన గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలోని వివిధ వేదికలను సందర్శించారు. పద్మనాభం, గెద్దపేట, భీమిలి, ఆనంద పురం, జీవీఎంసీ 4వ వార్డులో వర్చువల్ మహానాడు జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వారి కోసం ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య రూపకాలను తిలకించారు. గెద్దపేట, ఆనందపురం వేదికల వద్ద కార్యకర్తలు, నాయకులకు వడ్డించడానికి సిద్ధం చేస్తున్న వంటకాలను పరిశీలించారు. ఎంత మంది హాజరవుతున్నారు, ఎందరికి భోజన సదుపాయం సిద్ధం చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఆనంద పురం మండలంలో స్వయంగా భోజనం వడ్డించారు. మహానాడు ప్రధాన వేదికపై ప్రసంగాలను కార్య కర్తల తో కలిసి వీక్షించారు. సీనియర్ టీడీపీ నాయకులకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. పద్మనాభం వేదిక వద్ద మాజీమంత్రి స్వర్గీయ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను పార్టీ వర్కింగ్ అధ్యక్షుడి హోదాలో నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో హర్షం ప్రకటిస్తూ మహిళ నాయకురాళ్లతో గంటా కేక్ కట్ చేయించి తిని పించారు. పద్మనాభం మండలంలో కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, మొకర అప్పల నాయుడు, కాళ్ల సత్యనారాయణ, గోపీ రాజు, మజ్జి నందీష్, కురుమిన లీలావతి, గెద్ద ప్రసాద్, భీమిలిలో చిక్కాల విజయ్‌బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, ఆనందపురంలో తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, లొడగల వెంకట్రావు, శ్రీకాంత్ రాజు, మీసాల సత్యనారాయణ, గంధ్రెడ్డి సోంబాబు, బలిరెడ్డి మల్లికార్జునరావు, బమ్మిడి ఉమాదేవి, సూరల సత్య వరప్రసాద్, కోరాడ వైకుంఠం, మహంతి శివాజీ, 4వ వార్డులో పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాల్లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమెతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు, టూరిజం అధికారిణి మాధవి, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి ఇతర అధికారులు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సేవ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎన్టీఆర్ చేసిన కృషిని స్మరించుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రజా జీవితంలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్లోని పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం ఎన్టీఆర్‌కు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘన నివాళులు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త:



తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మాజీ ముఖ్య మంత్రి, మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ప్రధాన కార్యాలయంలో గురువారం జీవీఎంసీ అదనపు కమిషనర్లు పిఎం. సత్యవేణి, డి.వి.రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి.నల్లనయ్య, ఇతర అధికారులతో కలసి ఎన్. టి .రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ సత్యవేణి మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన గొప్ప నటుడు, దర్శకుడు, నిర్మాత , ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 1923 మే 28 న కృష్ణా జిల్లాలోని నిమ్మకూరు గ్రామంలో జన్మించారన్నారు. తన అద్భుత నటనతో తెలుగువారి గుండెల్లో 'నటసార్వభౌముడు' గా నిలిచిన ఎన్టీఆర్, రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, వృద్ధాప్య పింఛన్లు, మద్యపాన నిషేధం,మహిళల సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెట్టి సామాన్య ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని, ఆయన చిరస్మరణీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు గంగాధర్, అసిస్టెంట్ ఇంజనీర్ ,ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు శ్రీ దుర్గాలమ్మ గుడి వద్ద ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డు నాయకులు, కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీనగర్ అరవ లక్ష్మీ కళ్యాణం మండపంలో మహానాడు వేదిక వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు అందరికీ పంచిపెట్టారు. అనంతరం మహానాడు కార్యక్రమంను ఆన్‌లైన్‌లో వర్చువల్ ద్వారా వీక్షించడం జరిగింది. మధ్యాహ్నం 2 వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా వెలగపూడి ప్రతాప్ రుద్ర హాజరై ఆయన చేతులు మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 11వ వార్డు అధ్య క్షులు ముగడ రాజారావు, వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, 10వ వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, 10వ వార్డు అధ్యక్షులు గాదు అప్పలనాయుడు, రేఖా జ్యోతి, కొండమ్మ, మహిళా అధ్యక్షురాలు రమణి, సిహెచ్. ఆదినారాయణ రాజు, పేపర్ నాయుడు, రంగాల మంగరాజు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జీవీఎంసి 69వ వార్డులో ఘనంగా అన్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు



గాజువాక, మే 28,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు పరిధి లోని తుంగ్లంలో దివంగత ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో వార్డు పరిధిలోని ముఖ్య నేతలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శంకర్ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేసి దృష్టి లోపాలను కంటి వైద్య నిపుణులు గుర్తించారు. దృష్టిలోపాలు ఉన్నవారికి కళ్ళజోడు సిఫార్చేసి, శుక్లాలు ఉన్నవారికి శ స్త్ర చికిత్సలు కూడా ఉచితంగా నిర్వహిస్తామని శంకర్ ఫౌండేషన్ తెలిపిశీది రాజు తెలిపారు. ఆరిలోవ, పెదగదిలి, చినగదిలి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఆలయ చైర్మన్ వానపల్లి ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు పర్యవేక్షణలో ఈ శిబిరం జరిగింది.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామా రావు 13వ జయంతి సందర్భంగా గురువారం అక్కయ్యపాలెం ప్రియదర్శిని వృద్ధాశ్రమం లో టిడిపి జిల్లా మాజీ కోఆర్డినేటర్ కె.గోపాల్ రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో 42వ వార్డు ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ తెలుగు యువత అధ్యక్షుడు బంగారి నవీన్ కుమార్ శ్రీ లక్ష్మీ గణేష్ ఆలయం ట్రస్టి సూర్యప్రకాష్ స్థానిక నాయకులు పోతిన రాము ముక్కి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానాడు సంబరాలు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



55వ వార్డులో వార్డు క్లస్టర్ మరియు రాష్ట్ర కార్యదర్శి ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో కొత్త రెడ్డి కంచరపాలెం, ఎల్లబిల్లి వీధి పాత రామారావు హాస్పిటల్ దగ్గర జరిగిన రెండవ రోజు మహానాడు కార్యక్రమం టిడిపి వ్యవస్థాపకులు, కీ"శే "లు నందమూరి తారకరామారావు పుట్టిన రోజు సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి వృద్దులకు చీరలు, పండ్లు అందచేసి పోస్టర్ ఆవిష్కరించి మహానాడు కార్యక్రమాన్ని డా.సుజాత ప్రారంభించారు మధ్యాహ్నం సీనియర్ కార్యకర్త లకు శాలువా కప్పి మెమెంటో, క్యాలెండర్ అందచేసి ఘనంగా సన్మానించారు, సాంస్కృతిక కార్యక్రమం, కోలాటం డాన్స్ ఏర్పాటు చేశారు. తీన్మార్ వాయిద్యాలతో ఘనంగా మహానాడు నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో కో కన్వీనర్ టి.నగేష్, ఈ.ఈశ్వరరావు, జి.వీరుబాబు, పి.సత్యవతి, బి.శ్రీకాంత్, కె.రాము, మాజీ కార్పొరేటర్ ఎన్.అప్పారావు, కె.అప్పారావు, వై.వెంకటరమణ, చుక్కా సింహాచలం, జె.ప్రకాష్, పి.చంద్రరావు, డి.శేషగిరి, ఎస్, చిన్నారెడ్డి, ఎస్.కుమార్ రెడ్డి, కె.కోటేశ్వరరావు, ఎం.సుధ, డి.లీలా, వి.అప్పలర్సమ్మ, సి హెచ్.రమా, సి హెచ్.వీరమ్మ, తదితర వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌కి ఆధ్యాత్మిక పురస్కారం

విశాఖపట్నం మే 28 ప్రభాతవార్త



గత 36 సంవత్సరాలుగా మహనగర విశాఖలో ఆలయాలకు, ఆధ్యాత్మిక సంస్థలకు, సాంస్కృతిక సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు నిస్వార్థమైన సేవలందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్తగా పేరుగాంచిన ఎంవి రాజశేఖర్ విశాఖపట్నం వారిజ ఆశ్రమంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళాశాసనములతో వారి చేతుల మీదుగా ఉత్తమ ఆధ్యాత్మిక సేవా పురస్కారాన్ని అందుకున్నారు. వీరితోపాటు జి శేషాచార్య స్వామివారు, వారిజ ఆశ్రమ కమిటీ సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు, అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు పాల్గొన్నారు.

## 39వ వార్డులో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు పాత లక్ష్మీ టాకీస్ పార్కు జంక్షన్ వద్ద నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పేదలకు వివిధ సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాసేవే ఎన్టీఆర్ ఆశయమని, అదే మార్గంలో పార్టీ ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మైలిపిల్లి శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ వాసుపల్లి దానయ్య, వార్డు బూత్ కన్వీనర్లు తిత్తి సాయి బలరాం, గోవిందమ్మ, అరుణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## ఒక టీచర్ ..ఈనాడు ఒక హోం మంత్రి.. అనితను చూస్తే సంతోషం కలుగుతుంది

### మహానాడులో రాష్ట్ర ముఖ్యమంత్రి" నారా చంద్రబాబునాయుడు"

(నక్కపల్లి ప్రభాతవార్త)



టిడిపి జాతీయ పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగిన మహానాడు వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తున్న సమయంలో ఒకనాడు అనిత టీచర్.. ఈనాడు ఒక హోం మంత్రి.. ఆమెను చూసి మహిళ లోకం సంతోష్ పడాలి, ధైర్య శీలి, పార్టీలో కష్టపడి పనిచేసే వ్యక్తి అని చెబుతూ ఈమెను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలు పాయకరావుపేట నియోజకవర్గంలో రెండు రోజులుగా పలుచోట్ల క్లస్టర్ల పరిధిలో జరిగిన మహానాడు కార్యక్రమాల్లో కార్యకర్తలు నాయకులు సంతోషానికి అవధులు లేవు.! ఆ మహానాడు వేదికలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రాజకీయ తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ ఒక మహానుభావుడి రూపకర్త, ఇంకొక్క విజనరీ నాయకుడు కార్యదక్షత, ఇంకొక్క నాయకుడి భవిష్యత్తు ప్రణాళిక.. వీళ్ల ముగ్గురిని నడిపించి.. నడిపిస్తున్న పార్టీ కోసం ప్రాణ త్యాగానికి అయిన సిద్ధపడిన కార్యకర్త.. ఇవ్వన్నీ కలిపిన తెలుగుజాతి గర్వపడే తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశంపార్టీ ఏటా జరుపుకునే ఈ 'మహానాడు' నిజంగా ఒక పండుగ, జాతర అనే చెప్పాలి. ఈ మహానాడు అనేది రాజకీయ సభ కాదు.. బలప్రదర్శన కాదు.. తెలుగు జాతి కోసం పెట్టిన పార్టీకి దిశానిర్దేశం ఇచ్చుకుని, భవిష్యత్తు ప్రణాళికలను ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లడాలనే చెప్పేందుకు ఉపయోగపడే ఒక సభ అని ప్రసంగించారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ .. యువగళం అధినేత, ఎంతోమంది యువకుల గళంగా నిలబడిన నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహానాడు వేదికగా రాజకీయ తీర్మానాన్ని బలపరిచే అవకాశం సామాన్య కార్యకర్తను అయిన నాకు అవకాశం కల్పించినందుకు పార్టీ జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు అనిత తెలిపారు. ఈ మహానాడును మహిళలకు అంకితం చేసిన విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కి తెలుగు మహిళలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచే మహిళలు ప్రాధాన్యతనిస్తూ వచ్చారు అన్నారు. నేడు దేశంలో ఎక్కడ లేని విధంగా చట్టసభల్లో మహిళలు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీది అని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు కూడా తెలుగుదేశం పార్టీ వేసిన బాటలో వచ్చి వారి సత్తా ఏంటో నిరూపించుకోవాలి అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం పని చేసి.. ప్రజలకు సంక్షేమం అందజేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమే అని చెప్పారు. ఈ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో చంద్రబాబు నాయుడు ఎన్నో అవమానాలు, అటుపోట్లను తట్టుకుని నిలబడ్డారు దానికి ప్రధాన కారణం తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త కోసమే అనేది తెలుసుకోవాలని అన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అంశాలను తీసుకుంటే ఎన్నో సినిమాలు తీయొచ్చు అని సంతోషంతో అన్నారు. 2014లో రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అనుభవం కలిగిన నాయకుడు కావాలని రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు కి విజయాన్ని అందించారు ఈ విజయం మర్చిపోలేని అనిత సంతోషం వ్యక్తం చేస్తూ చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికి అన్నిటిని అధిగమించి మన రాష్ట్రానికి అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. పోలవరం పనులను కూడా పరుగులు పెట్టించారు. అ రోజు రూ.200 ఉన్న పెన్షన్ ను రూ.2 వేలకు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దే అని చెప్పారు. అ రోజు నుంచి చంద్రబాబు నాయుడు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారి ఓటమికి గురైన తరువాత రాష్ట్రంలో విధ్వంసాక పాలన మొదలైంది. ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన పాలన ఐదేళ్లు అలానే కొనసాగింది. అమరావతే రాజధానిగా ఉండాలని మహిళలు బయటకి వస్తే బుటు కాళ్లతో తన్నించాడు. యువనేత నారా లోకేష్ "యువగళం" పాదయాత్ర మొదలుపెట్టినప్పుడు అధికార మదంతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. అనాడు నారా లోకేష్ యువగళం కోసం పంపించిన నారా భువనమ్మకి నిజంగా చేతులెత్తి దండం పెట్టాలి అన్నారు. ఆయనకు ఆధికారంలో కొత్తేమి కాదు.. తాత సీఎం, తండ్రి సీఎం, ఆయనే మంత్రిగా చేశారు.. అయిన కూడా రాష్ట్ర యువత కోసం ముందుకు వచ్చారు. రోజుకు ఒక్కసారి రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్న వాళ్లకి లాగా గొడళ్లు చేతుల్లో పెట్టి బయటకు పంపించే పార్టీ మాది కాదు ఇది తెలుసుకోవాలని మహానాడు వేదిక ప్రజలకు పిలుపునిచ్చారు. నా చేతులు రాజ్యాంగం ఉంది.. దానికి అనుగుణంగానే ముందుకు సాగుతానని చెప్పిన నాయకుడు మా తెలుగుదేశం పార్టీ యువనేత అధికారంలో ఉన్నప్పుడు ఒకలా... అధికారం పోయిన తరువాత ఒకలా ఉంటుంది గొడ్డలి పార్టీలో దళితుడిని చంపేసి డోర్ డెలివరీ చేసిన మనిషిని పక్కన పెట్టుకుని తరువాత మండలికి పంపిన నీచపు ఘనత గొడ్డలి పార్టీది. కానీ, మా నాయకుడు పీ4 విధానంలో బంగారు కుటుంబాలను తయారు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాడు. అధికారం ఉన్న.. లేకపోయినా కూడా నేను పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని చెప్పిన నాయకుడు మా నారా చంద్రబాబు నాయుడు రానున్న 15 ఏళ్లు కాదు.. 20 ఏళ్లు ఇదే ప్రభుత్వం కొనసాగితే.. 2047 నాటికి దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో మన ఆంధ్రప్రదేశ్ నిలబడుతుంది... రాసిపెట్టుకోండి అని ధైర్యంగా అనిత ప్రసంగించారు.

## 50వ వార్డులో ఘనంగా మహానాడు

మాధవధార, మే 28, ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి 50వ వార్డులో ఘనంగా మహానాడు వార్డు అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా బిర్లా జంక్షన్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం మురళి నగర్‌లో గల ఓ ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా 20 మంది తెలుగుదేశం సీనియర్ నాయకులు, ఉత్తమ కార్యకర్తలకు విశాఖపట్నం పార్లమెంటరీ నాయకులు మతుకుపల్లి శ్రీ భరత్ సన్మానించారు. అనంతరం శ్రీ భరత్ మాట్లాడుతూ టిడిపి పార్టీ బలోపేతం కావడానికి కార్యకర్తలే ప్రధాన కారణమన్నారు. ఆనాడు ఎన్టీఆర్ కార్యకర్తలకు పేరుపేరునా పిలిచి ఆప్యాయంగా పలకరించాలని గుర్తు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 49వ వార్డ్ అధ్యక్షుడు సంగు వాసు 49, 50వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ మన్యపురి శ్రీనివాస్ రావు, వీరన్న చౌదరి పైడి పుణ్యవతి, రామ రాజ్యం ఉమభారతి, రామచంద్రరావు, ఎండ దాత్రి స్వామి, వి.సత్యనారాయణ, పొట్నూర్ కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైజాగ్ వైద్యుడికి అంతర్జాతీయ గౌరవం

విశాఖపట్నం, ప్రభాతవార్త




విశాఖపట్నం నగరానికి గర్వకారణంగా నిలుస్తూ, సీతామ్మధారలోని కిమ్స్ హాస్పిటల్స్ చీఫ్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.గణేష్ కాశినాధుని ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ వేదికపై ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారు. ఫ్రాన్స్‌లోని ప్యారిస్ నగరంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో ప్రపంచం లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన, ప్రముఖమైన సదస్సులలో ఒకటిగా గుర్తింపు పొందిన "యూరోపీసీఆర్ 2026" ఘనంగా జరిగింది. ఈ అంతర్జాతీయ సదస్సులో, కిమ్స్ సీతామ్మధార హాస్పిటల్‌లో విజయవంతంగా నిర్వహించిన రెండు అత్యంత సవాలుతో కూడిన, క్లిష్టమైన గుండె చికిత్సల వివరాలను డాక్టర్ గణేష్ విజయవంతంగా సమర్పించారు. గుండెలోని ప్రధాన ఎడమ ధమని (లెఫ్ట్ మెయిన్ స్టెమ్), దాని అనుబంధ నాళాలలో తీవ్రమైన క్యాల్షియం పేరుకుపోయిన (క్రిటికల్లీ కాల్సిఫైడ్) బ్లాకేజీలకు అధునాతన సాంకేతిక పద్ధతులతో చేసిన చికిత్స విధానాలను ఆయన తన ప్రెజెంటేషన్ల ద్వారా వివరించారు. వైజాగ్‌కు చెందిన ఈ ప్రముఖ వైద్యుడు సమర్పించిన చికిత్సా విధానాలలో... గుండె నాళాల లోపలి భాగాలను స్పష్టంగా చూసేందుకు ఓసీటీ, ఐవూస్ వంటి అధునాతన ఇంట్రావాస్కులర్ ఇమేజింగ్ పద్ధతులను ఉపయోగించారు. వీటితో పాటు క్యాల్షియం నిల్వలను తొలగించేందుకు రొటేషనల్ అథెరెక్టమీ (రోటాబ్లేషన్), ఇంట్రావాస్కులర్ లిథోట్రిప్సీ, ప్రత్యేకమైన బెలూన్ల వంటి అత్యాధునిక క్యాల్షియం మాడిఫికేషన్ సాంకేతికతలను సమర్థవంతం గా జోడించిన తీరును వివరించారు. ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ అవసరం లేకుండా, ఇటువంటి అధునాతన సాంకేతికతలతో అత్యంత ప్రమాదకరమైన, తీవ్రమైన బ్లాకేజీలను ఎలా విజయవంతంగా నయం చేయవచ్చో చూపించిన ఈ ప్రెజెంటేషన్లు అంతర్జాతీయ వైద్య నిపుణుల నుండి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ "యూరోపీసీఆర్" అంతర్జాతీయ వేదికపై డాక్టర్ గణేష్ కాశినాధుని ప్రెజెంటేషన్ ఇవ్వడం ఇది వరుసగా మూడో ఏడాది కావడం విశేషం. ఈ అరుదైన హ్యాట్రిక్ విజయం ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో ఆయనకున్న అద్భుతమైన ప్రతిభను, నిరంతర కృషిని మరియు రోగుల సంరక్షణ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్పష్టం చేస్తోంది. ఇంతటి క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసి, అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించడం ద్వారా కిమ్స్ హాస్పిటల్స్ (సీతామ్మధార) ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ బృందం యొక్క అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం మరోసారి నిరూపితమైంది. అత్యంత ప్రమాదకరమైన గుండె జబ్బుల అత్యవసర పరిస్థితులను స్థానికంగానే ఎదుర్కొనేందుకు అవసరమైన అత్యాధునిక సాంకేతికత, ఆధారిత చికిత్సా విధానాలు (ఎవిడెన్స్ బేస్డ్ ట్రీట్‌మెంట్) వైజాగ్‌లోని కిమ్స్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని ఈ ఘటన చాటిచెప్పింది. విశాఖపట్నం పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రపంచ స్థాయి గుండె చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడానికి, రోగులకు మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించడానికి కిమ్స్ హాస్పిటల్స్ కట్టుబడి ఉందని ఈ మైలురాయి మరోసారి నిరూపించింది.

vsp10:vsp10.qxd 28-05-2026 22:09 Page 1



## ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి

### ఘన నివాళులు అర్పించిన ప్రగడ నాగేశ్వరరావు



**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త:**

పట్టణంలోని స్థానిక గుర్రప్ప కళ్యాణమం డపంలో నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం రెండో రోజు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103 జయంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహా నాయకుడని, కృషి ఉంటే మనుషులు రుషులవుతారని మహాపురుషులవుతారనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్, తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వవిఖ్యాత మహా మనిషి నందమూరి తారక రామారావు అని అన్నారు. రెండవ రోజు హైబ్రిడ్ మహానాడుకు తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, గొంతిన వెంకట హరీష్, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జిలు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, సేనాపతి రాజా మహేష్, సేనాపతి తులసీరామ్, శివ, కొటారు సూర్యప్రకాష్, ముప్పిన కృపారావు, గుర్రాల రాము, అశోక్, భారీ స్థాయిలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## మహా నాయకుడు ఎన్టీఆర్ : ధూళి రంగనాయకులు



**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త:**

నియోజకవర్గం రాంబిల్లి మండలం క్లస్టర్ 4 నారాయ ణపురం కళ్యాణ మండపం వద్ద మహానాడు రెండో రోజు కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి, నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి పురస్కరిం చుకుని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లస్టర్ నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కరెడ్ల ఈశ్వరరావు, కో క్లస్టర్ చిన్న, అందుకూరి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు వేయి రాము, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ ఆశయ సాధనలో మహానాడు



**(అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త) :**

అచ్చుతాపురం మండలంలో మోసయ్యపేట తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మోసయ్యపేట గ్రామంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెండో రోజు జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్-9 ఆధ్వర్యంలో డిజిటల్ స్క్రీన్ ద్వారా నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజాన రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్, రాజాన నానాజీ, పతివాడ చిన్నయ్య నాయుడు, పుర్రె శ్రీను, లాలం నాగేశ్వరావు, రెడ్డి నగేష్, కూనిశెట్టి రమణ తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు మహానాడు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## మునగపాకలో ఎన్టీఆర్ జయంతి



**అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త ):**

ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాకలో యుగ పురుషులు, నటసార్వభౌముడు, భారతరత్న స్వర్గీయ నందమూరి తారకరామా రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు, ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిరునా మాగా నిలిచిన మహానేత ఎన్టీఆర్ ఆశయాలే నేటికీ తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకాలు. పేద ప్రజల సంక్షే మం, సమాజ అభ్యున్నతి, స్వాభిమాన పరిరక్షణ కోసం ఎన్టీఆర్ చేపట్టిన సంస్కరణలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి” అని పేర్కొన్నారు. మహానాడు వేళ పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లో సేవాభావంతో ముందుకు రావాలని, ప్రజల సమస్యల పరిష్కారమే నిజమైన రాజకీయమన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. మహానాడు స్ఫూర్తితో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## పినరయి విజయన్‌పై ఈడీ దాడులు ఖండనీయం

### సీపీఎం నేతల ఆగ్రహం



**( అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త ):**

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ నివాసాలపై ఈడీ దాడులు నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని సీపీఎం నాయకులు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రొంగలి రాము, కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ... దేశానికి ఆదర్శంగా నిలిచిన కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకే మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇంటితో పాటు కుటుంబ సభ్యుల ఇళ్లపై ఈడీ దాడులు నిర్వహించడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపి రాజకీయ ప్రతీకార చర్యలకు దిగుతున్నాయని ఆరోపించారు. ప్రజల మద్దతుతో బలంగా నిలిచిన వామపక్ష ప్రభుత్వాన్ని బలహీనపర్చాలనే ఉద్దేశంతోనే ఈ దాడులు చేపట్టారని అన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని, రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు పెంచుతాయని పేర్కొన్నారు. కుట్రపూరిత ధోరణిలో సాగుతున్న ఈడీ దాడులను సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందని, వెంటనే ఇటువంటి రాజకీయ వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజన్న సత్తిబాబు, ధర్మరెడ్డి చినబాబు, ఆర్.రాజశేఖర్, కె.సత్తిబాబు, రెడ్డి ఒనుములు నాయుడు, వి.కిషోర్, ఆర్.సత్యం, లాలం శీను, పి.అప్పలరాజు, ఎల్.రామునాయుడు, డి.అప్పలనాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

### జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో పాడేరులో అవగాహన బైక్ ర్యాలీ



**పాడేరు, మే 28, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వ ర్యంలో పాడేరు ప్రధాన కేంద్రంలో హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ కాలేజీ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దర్ స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడుపుతూ ప్రజలకు సందేశం ఇచ్చారు. ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, యువత, ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావుకు ఘన నివాళులు



**(నక్కపల్లి, ప్రభాతవార్త):**

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నక్కపల్లి క్లస్టర్ ఇంచార్జ్, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి నాయకత్వంలో నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మం డపంలో జరిగిన వర్చువల్ మహానాడు సందర్భంగా పాయకరా వుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని మందలాది మంది కార్యకర్తలు నడుమ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, పార్టీ సీనియర్ నాయ కులు దేవరపు కొండలరావు సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు పెంకుల రాజు నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, కక్కిరాల సురేష్, నల్లల నరేష్, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ ), గోసల చిన్న తాతారావు,బద్రి ,బాల, మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు, తోలేటి శ్రీను, జగదీష్ ,అడ్డూరి భూషణం, దేవరపు లోవరాజు, నున్న కాశి, అడ్డూరి పెద్ద , శెట్టి వాసు, పేర్ల శ్రీను, కొడ ఆదిరాజు, కోదండతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అరకలోయలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం



**అరకులోయ, మే 28, ప్రభాతవార్త :**

అరకులోయ మండలంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వడగళ్ల వర్షం కురిసిం ది. ఉదయం నుండి సాయంత్రం వరకు తీవ్ర ఎండ వాతావరణం ఉన్నప్పటికీ, సాయంత్రం 7 గంటల సమయంలో ఒక్కసారిగా వాతావర ణంలో మార్పులు చోటుచేసుకుని ఈదురు గాలులతో కూడిన భారీ వడగళ్ల వాన కురిసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా ఈదురు గాలులతో వర్షం కురవడం, ఇళ్ళులు, దుకాణాలు ముందు ఉన్న వస్తువులు గాల్లో కి ఎగిరిపోవడంతో అసలు ఏం జరుగుతుందో తెలియక గిరిజనులు భయాందోళన వ్యక్తం చేశారు. కాగా అరకులోయలో ఉదయం ఎండ, సాయంత్రం భారీ వర్షం కురవడంతో అరకు అందాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు సంభ్రమాశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

### ర్యాలీలో పాల్గొన్న 200 మంది ఎన్‌సిసి క్యాడెట్లు



**అరకులోయ, మే 28, ప్రభాతవార్త :**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి అమిత్ భర్దర్ ఆదేశాల మేరకు గురువారం అరకులోయలో మహిళల భద్రత, సైబర్ నేరాలు , రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ పై అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి నేతృత్వంలో సబ్ ఇన్స్పెక్టర్ టి .మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బంది, 200 మంది ఎన్ సి సి క్యాడెట్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఇప్పటికే విస్తృత చర్యలు చేపట్టింది. ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్లు వినియోగం తప్పనిసరి అని అవగాహనపరిచి ర్యాలీలు కూడా నిర్వహించారు . దీనిలో భాగంగానే రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు , రోడ్డు భద్రత, మహిళల భద్రత పై అవగాహన పరుస్తూ 200 మంది ఎన్‌సిసి క్యాడెట్లతో కలిసి అరకులోయ ప్రధాన రహదారి మీదుగా పోలీసులు ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి మహిళలపై జరిగే వేధింపులు, బాలికల రక్షణ సోషల్ మీడియా మాసాలు, ఓటీపీ మోసాలు ఫేక్ లింకులు ఆన్లైన్ బుకింగ్ మాసాలు, సైబర్ నారాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి మాట్లాడుతూ యువత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సైబర్ మోసాలకు గురి కావద్దని, ఎవరైనా సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్, లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. అలాగే మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ యుగపురుషుడు

### జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు ఘన నివాళి



**పాడేరు,మే28, ప్రభాతవార్త) :**

టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామా రావు(ఎన్టీఆర్)103 జయంతి సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు,జి. సి సి డైరెక్టర్ బొర్రానాగరాజు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కిండశీగిలో తన నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొర్రా నాగరాజు,పాడేరు మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి దంపతులు పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. నాగరాజు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు గిరిజన,హరిజన బడుగు బలహీన వర్గాలు,పేద ప్రజల ప్రజల అభ్యున్నతి కోసమే పనిచేస్తుందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతూ టిడిపి బలోపేతం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి,పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని బొర్రా నాగరాజు అన్నారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు దంబేరి విశ్వనాథం,బుక్క జగదీష్,పీసా అధ్యక్షులు మొత్యా పాలవిల్లు,కార్యదర్శి సరమండ కృష్ణం రాజు,మండల బి సి సెల్ అధ్యక్షులు మోసాల జగ్గారావు,కాంట్రాక్టర్ కర్రి రమణ, సీకర్ పదాల పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయాల నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**పాడేరు,మే28, ప్రభాతవార్త:**

గత కొద్ది రోజులుగా ఎల్‌నినో ప్రభావం, ఉష్ణోగ్రతల మార్పు వల్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో విద్యుత్ అధిక డిమాండ్ నమోదు అవుతుంది. అదేవిధంగా అకాలంగా వీచే గాలులు మరియు పిడుగులతో కూడిన వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయాలు తరచూ ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేకంగా అల్లూరి సీతారామరాజు సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్‌కు ఏర్పాటు చేసినట్లు పర్యవేక్షక ఇంజనీర్ జి.ఎన్ ప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి సరఫరా అంతరాయాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే క్రింది కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. సెంట్రలైజ్డ్ టోల్ ఫ్రీ నంబర్: 1912 సర్కిల్ స్థాయి కంట్రోల్ రూమ్ నంబర్లు: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాడేరు డివిజన్ -9440812491 , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంపచోడవరం -7382585554 9490610027 (24 గంటలు అందుబాటులో ఉంటుంది).

## కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### మాజీ ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జేసీ శ్రీపూజ



**పాడేరు మే28, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అల్లూరి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్ మీటింగు ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ పూలమాల వేసి నివాళులర్పించా రు. ఆమెతో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ సూపర్ ఇంటెండెంట్ ఇతర అధికారులు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సేవ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎన్టీఆర్ చేసిన కృషిని స్మరించుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రజా జీవితంలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ సూపరిండెంటెంట్ లక్ష్మణరావు, కలెక్టరేట్లోని పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద గొల్లలపాలెంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ, పప్పల చలపతిరావు



**ఎలమంచిలి, మే 28, ప్రభాతవార్త:**

మునిసిపాలిటీ పరిధిలోని పెద్ద గొల్లలపాలెంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. విగ్రహ దాత నమ్మి రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైభవంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ?తెలుగు ప్రజల గుండెల్లో నందమూరి తారక రామారావు స్థానం శాశ్వతమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి ఆడారి ఆది మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, దంట్ల వెంకటస్వామి, బోద్ధపు శ్రీనివాసరావు, అశోక్ ,సురకాసుల రమణ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావుకి ఘన నివాళి





**(నక్కపల్లి /ఎస్. రాయవరం, ప్రభాతవార్త):**స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఎస్. రాయవరం మండలం పార్టీ అధ్యక్షులు అమల కంటి అబద్ధం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. క్లస్టర్ల పరిధిలో జరుగుతున్న మహానాడు వేదికగా కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీ నాయకులు వినోద్ రాజు, వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, కర్రి ఎరకయ్య, కోన అప్పలరాజు, దండు గణపతి రాజు, ఐటిడిపి శ్రీను, వమ్మవరం బుజ్జి, పలువురు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## గూడుపమ్మ దర్శించుకున్న దెందుకూరు కుటుంబీకులు



**(నక్కపల్లి/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త) :** రేబాకలో ఉన్న గూడుపు తల్లిని ఇన్చార్జ్ ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దవర సింగ్ రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు సత్కరించారు.

## ఎలమంచిలి మహానాడులో యువ నేతల మెరుపు

### టీడీపీకి యువతే భవిష్యత్ అని చాటిన గొంతెన వెంకట హరీష్, లాలం భరత్





**( అచ్చుతాపురం, మే 28, ప్రభాతవార్త ):**

ఎలమంచిలి నియోజకవర్గంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా యువ నాయకులు గొంతెన హరీష్, లాలం భరత్ పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుతూకార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... “మా తల్లిదండ్రులు ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందించారు. అదే స్ఫూర్తితో మేము కూడా పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తాం. కార్యకర్తల అండ, ప్రజల నమ్మకం ఉన్నంత వరకు మా ప్రాణం ఉన్నంతవరకూ తెలుగుదేశం పార్టీకే సేవ చేస్తాం” అని స్పష్టం చేశారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించినప్పటికీ తమ జన్మభూమి ఎలమంచిలి నియోజకవర్గమేనని, ఇక్కడి ప్రజల కష్టాలు, సమస్యలు, రాజకీయ పరిస్థితులు తమకు బాగా తెలుసని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. యువతకు అవకాశాలు కల్పిస్తూ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని కొనియాడారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామ రావు ఆశయాలే తమకు స్ఫూర్తి అని చెప్పారు. పార్టీ పెద్దలు, సీనియర్ నాయకుడు అప్పల చలపతిరావు ఆశీస్సులు, ప్రగడ నాగేశ్వరరావు అండతో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తమపై చూపిస్తున్న ప్రేమ, ఆదరణను ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. “కట్టె కాలే వరకు తెలుగుదేశం జెండాను వీడేది లేదు” అని భావోద్వేగంగా పేర్కొన్నారు. మహానాడు వేదికగా యువతను ముందుకు తీసుకువస్తున్న టీడీపీ తీరు కార్యకర్తల్లో కొత్త నమ్మకాన్ని పెంచిందని, రానున్న రోజుల్లో యువశక్తితో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## 28వ రోజుకు చేరిన హాకీ వేసవి క్రీడా శిక్షణ



**( నక్కపల్లి రూరల్, ప్రభాత వార్త) :**

డిస్టిక్ స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో బి ఎస్ హాకీ క్లబ్, ఇన్ఫినిటీ హాకీ అకాడమీ ఆర్గనైజింగ్ లో వేసవి హాకీ ప్రత్యేక శిక్షణ శిబిరం గురువారం తో 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిహెచ్ రాజు మెమోరియల్ హాకీ బాలికల టోర్నమెంట్ నిర్వహించారు. ఈ రౌండ్ రాబిన్ లీగ్ టోర్నమెంట్ మూడు రోజులు పాటు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్ లో వెస్ట్ బెంగాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాల నుండి ఐదు జట్లు పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన జట్లుకు టోర్నమెంట్ అనంతరం బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి లో జరుగుతున్న వేసవి ప్రత్యేక హాకీ శిక్షణ క్రీడా ప్రాంగణంలో వెస్ట్ బెంగాల్ నుండి హాకీ క్రీడాకారులు నక్కపల్లి కి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక ఆకర్షణగా మూడేళ్ల చిన్నారి నిలిచిన గీత శ్రీ తండ్రి బప్ప సహా (వెస్ట్ బెంగాల్ సహస్నా హాకీ అకాడమీ కోచ్ )బాటలోనే నడుస్తూ హాకీ స్టిక్ చేతపట్టి నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో శిక్షణ కనిపించడం విశేషం.!

## టిడిపి సీనియర్ కార్యకర్తలకు మహానాడు వేదికగా సత్కారం



**(నక్కపల్లి ,ప్రభాతవార్త) :**

అత్యంత వైభవంగా జాతీయ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునందుకుని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పార్టీ నియో జకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెం కటేష్ ఆధ్వర్యంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు పర్యవేక్షణలో క్లస్టర్ ఇంచార్జ్ గోశల శ్రీకాంత్ అధ్యక్షతన రెండోరోజు మహానాడు వేదికలో రాజయ్యపేటతో పాటు పలు గ్రామాలకు చెందిన సీనియర్ పార్టీ కార్యకర్తలను ఆయా గ్రామాల నాయకులు ఘనంగా సత్కరించారు. మండలంలోని వేంపాడు క్లస్టర్ పరిధిలోని భారతి కన్వెన్షన్ వేదికగా రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసుపల్లి దేముడు ని ఆ గ్రామ మత్స్యకారులతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు నాయకత్వంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు , ఐ-టీడీపీ అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, చోడిపల్లి కోదండరావు, అప్పలరాజు, పిక్కి కాశి, పెంటయ్య,అప్పన్న, నానీలు,సత్యం, తాతీలు, ముత్యాలు, గింజలా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం



**( నక్కపల్లి ,ప్రభాతవార్త ):**

రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలతో విస్తృతస్థాయి సమావేశం స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం జరగనున్నదని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు, తదితరులు ప్రత్యేక సమావేశం లో నిర్ణయించారు. సమావేశాన్ని కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మధువర్మ, రమేష్,శ్రీను, తదితరులు ఉన్నారు.

## పేట నియోజకవర్గంలో ఘనంగా ముగిసిన మహానాడు





**(నక్కపల్లి/అడ్డు రోడ్డు/పాయకరావుపేట)మే 28:**

పాయకరావుపేట నియోజకవర్గంలో మహానాడు-2026 రెండోరోజు వేడుకలు తెలుగుజాతి ఆరాధ్యదైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 10 క్లస్టర్ల పరిధిలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని తలపించేలా కార్యక్రమాలు చేపట్టాయి. గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నక్కపల్లి పట్నంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తోపాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు కోటవురట్ల మండలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి క్లస్టర్‌లో కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ జెండాలను ఎగురవేసి మహానాడు సందేశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,అమలకంటి అబద్ధం, చించెలపు పద్దు,పెట్ల లింగం నాయుడు, ఏళ్ల వరహాలు, లతోపాటు పలువురు రాష్ట్ర, జిల్లా ,నియోజకవర్గ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, మునిషా బేగం, గోసల శ్రీకాంత్, కొప్పిశెట్టి బుజ్జి ,వైబోయిన వెంకటరమణ ,దేవర సత్యనారాయణ ,కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, సిహెచ్ఆర్ఎస్ రాజు ( పెంకుల రాజు) తో పాటు పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడిగానే కాకుండా పరిపాలకుడిగానూ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పాలనకు నాంది పలికిన మహానీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారని గుర్తుచేశారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం, మహిళా విశ్వవిద్యాలయం స్థాపన వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఎన్టీఆర్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. “కూడు, గూడు, నీడ” అనే నినాదంతో పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని నాయకులు పేర్కొన్నారు. మహానాడు వేడుకల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు కమ్మెల్ల శివరామకృష్ణరాజు సత్యనారాయణ కొలుకులూరి సురేష్ వర్మ మధు కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), పల్లా రాంబాబు, నానేపల్లి రాఘవులు, అడ్డూరి లోవరాజు,కొప్పిశెట్టి వీరబాబు, మీసాల బాబులు, బద్రి, గోసల చిన్న తాతా రావు, పేర్ల శ్రీను, కొడ ఆదిరాజు, సిరిపిల్లి అప్పల రాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు, దత్తుడు అప్పల రాజు, కర్రీ ఆంజనేయులు, గింజల శ్రీనివాసరావు, తిరుమల రాజు రమాదేవి, పొడగట్ల వెంకటరమణ, మునిషా బేగం, పళ్ళ నాగరాజు, చేనేత నాయకుడు సత్యనారా యణ, బాల, తదితరులు ఉన్నారు.



29-5Pg7exHMNWJQE.qxd:29-5Pg7exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1



# నెల్లూరు హైవేపై ఘోర ప్రమాదం

## - బోల్తా పడిన టూరిస్ట్ బస్ - పలువురికి తీవ్ర గాయాలు

**నెల్లూరు క్రైం, మే 28, ప్రభాతవార్త** నెల్లూరు నగర పరిధిలో గురువారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చింతారెడ్డిపాళెం క్రాస్ రోడ్డు సమీపంలోని కలకత్తాచెన్నై జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న ఒక టూరిస్ట్ బస్సు ప్రమాదవశాత్తూ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు నుంచి నాగపట్నం వెళ్తుండగా ప్రమాదం సేకరించిన సమాచారం మేరకు ఈ బస్సు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నుండి తమిళనాడులోని నాగపట్నం వైపు వెళ్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 45 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 39 మంది వరకు ఈ ప్రమాదంలో గాయపడినట్లు సమాచారం. ఒక్కసారిగా బస్సు బోల్తా పడటంతో లోపల ఉన్న ప్రయాణికులు భయాందోళనలతో కేకలు వేశారు. ప్రమాదం జరిగిన వెంటనేస్థానిక ప్రజలు స్పందించి, క్షతగాత్రులను బస్సులోంచి బయటకు తీసేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, డ్రైవర్ నిద్రమత్తే కారణమా లేదా సాంకేతిక లోపమా అనే విషయాలపై నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. బస్సు ప్రమాద విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. గాయపడిన వారు పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు

నియోజకవర్గానికి చెందినవారు కావడంతో అక్కడ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో ఫోన్లో మాట్లాడి వీరి పరిస్థితి వివరించారు.

వారికి దగ్గరుండి వైద్యసాహం అందజేసి క్షేమంగా పంపిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.



# పోలీసుల తనిఖీల్లో 30 కేజీలకు పైగా గంజాయి స్వాధీనం

## రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్ వాహనం, మొబైల్ ఫోన్లు సీజ్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), మే 28 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణాపై ఇచ్ఛాపురం పట్టణ మరియు రూరల్ పోలీసులు గురువారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి మొత్తం 30.680 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.చిన్నం నాయుడు కేసు వివరాలు వెల్లడించారు. 28వ తేదీ సాయంత్రం 4.00 గంటల సమయంలో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఇచ్ఛాపురం పట్టణ పోలీసు ఎస్.ఐ ఎం.ముకుందరావు, అనుమానాస్పదంగా సంచరిస్తున్న రాహుల్ విష్ణు ఇంగ్లే అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద నుండి 22.250 కేజీల గంజాయి మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు మహారాష్ట్ర రాష్ట్రం జల్నా ప్రాంతానికి చెందినవాడని, ఒడిశా రాష్ట్రానికి చెందిన గంజాయి వ్యాపారులతో సంబంధాలు పెట్టుకొని బరంపురం - ఇచ్ఛాపురం మార్గంలో గంజాయిని తరలిస్తూ మహారాష్ట్రకు రవాణా చేస్తున్నట్లు వెల్లడించాడు. రైల్వే మార్గం ద్వారా గంజాయిని తరలించే క్రమంలో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. అలాగే 28వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు జంక్షన్ సమీపంలోని రైల్వే క్రాసింగ్ గేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ఇచ్ఛాపురం రూరల్ పోలీసు ఎస్.ఐ ఆర్.జనార్ధనరావు, లికు బెహరా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద నుండి 8.430 కేజీల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ మరియు హోండా యాక్టివా స్కూటీ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు తన అన్నయ్య గౌర బెహరాతో కలిసి ఒడిశా రాష్ట్రం ఖందమాల్ ప్రాంతం నుండి గంజాయిని తీసుకొచ్చి, రైల్వే మార్గం ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు వెల్లడించాడు. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు గంజాయిని తరలించే క్రమంలో పోలీసులకు పట్టుబడినట్లు తెలిసింది. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,

మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పోలీసు శాఖ, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగిస్తుందని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా గంజాయి అక్రమ రవాణాపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు.

# మాజీ సిఎం పిఎ కెఎన్ఆర్‌ను విచారిస్తున్న సిట్

**విజయవాడ,మే 28,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో ఎప్పటికప్పుడు కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కేసులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన కేఎన్ఆర్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. దీంతో ఆయన గురువారం విచారణకు హాజరయ్యారు. ఆయనను నిన్న కూడా సిట్ అధికారులు తొమ్మిదిగంటల పాటు విచారించినట్లు సమాచారం. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో భారీస్థాయిలో అక్రమాలు జరిగినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో లిక్కర్ ముఠా, వైసీపీ అధినేత మధ్య కెఎన్ఆర్ కీలక వారధిగా వ్యవహరించారని సిట్ అధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు సమగ్రంగా విచారిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, కీలక వ్యక్తులతో సంబంధాలు, అనుమానాస్పద ఒప్పందాలపై సిట్ అధికారులు కేఎన్ఆర్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. రెండోరోజు విచారణలో కూడా పలు కీలక అంశాలపై అధికారులు సమాధానాలు రాబడుతున్నట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం వరకు విచారణ కొనసాగనుంది. అనంతరం ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ విషయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఈ మద్యం కుంభకోణం కేసు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఈ కేసులో మరికొంతమంది కీలక వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశముందని సిట్ అధికారులు చెబుతున్నారు. సిట్ దర్యాప్తు వేగవంతం కావడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠత నెలకొంది.

# మహానాడు వేదికగా సిఎం చంద్రబాబు అబద్ధాల జాతర

## :వైఎస్సార్సీ అధికార ప్రతినిధి కామరాజ్ హారీష్

### - సొంత అజెండా శూన్యం, జగన్ పై ఏడ్వడమే పని

విజయవాడ,మే28,ప్రభాతతెలుగుదేశం పార్టీ పసుపు పండుగ "మహానాడు" కాస్తా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిపై అడ్డగోలుగా నూరిపోసే విష ప్రచార వేదికగా మారిపోయిందని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హారీష్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం నాడు మీడియాకు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో చంద్రబాబు, లోకేష్‌ల వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. మహానాడులో తమ పార్టీ సంస్థాగత బలం గురించి మాట్లాడుకునే దమ్ములేక, ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు కేవలం "జగన్నామస్మరణ" చేయడమే పరమావధిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్ గారి పేరు ఎత్తకుండా, ఆయనపై ఏడవకుండా చంద్రబాబుకు ముద్ద దిగడం లేదని హారీష్ కుమార్ ఎద్దేవా చేశారు. సూపర్ 6 ఒక పచ్చి మోసం - రెండేళ్ల బాబు పాలన దారుణ వైఫల్యం! ఎన్నికల నాడు అధికార దాహంతో ప్రజలకు అడ్డగోలు హామీలిచ్చి, నేడు రెండేళ్లు గడుస్తున్నా ఆ "సూపర్ 6" వాగ్దానాలను తుంగలో తొక్కారని హారీష్ కుమార్ మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ. 1500 ఏమయ్యాయి? ఉచిత సిలిండర్లు, నిరుద్యోగ భృతి హామీలు ఏ కడలిలో కలిశాయి? ఇలాంటి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా, నిస్సిగ్గుగా రెండేళ్లు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడుకు పేద ప్రజల కష్టాలు, కన్నీళ్లు పట్టవా అని నిలదీశారు. నమ్మి ఓట్లేసిన ప్రజలను దగా చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రమంతటా ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి ఉత్సవాలు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 103వ జయంతి ఉత్సవాలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అన్నగారి జన్మస్థలం నిమ్మకూరులో ఎన్టీఆర్ బసవతారకం విగ్రహాలకు గ్రామస్థులతో కలిసి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కర్నూలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి టీజీ భరత్ పూలమాలలు వేశారు. నంద్యాల షాదీఖానాలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో మంత్రి ఫరూక్ కేక్ కట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామలలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆవిష్కరించారు. తిరుపతి టౌన్ క్లబ్ కూడలిలోని నటసార్వభౌముడి విగ్రహానికి టీడీపీ నేతలు పాలాభిషేకం చేశారు. కర్నూలు జిల్లా ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు తెలుగుదేశం కార్యకర్తలు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఉన్న నటసార్వభౌముడి విగ్రహానికి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పుష్పాంజలి ఘటించారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం టీడీపీ కార్యకర్తలు శకపురుషుడి విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. కృష్ణా జిల్లా కోడూరులో బైక్ ర్యాలీ చేపట్టారు. పార్టీ జెండాలు చేతబట్టి జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం అంటూ నినదించారు. అసెంబ్లీలోని టీడీఎల్పీ కార్యాలయ సిబ్బంది ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. శాసనసభ ఆవరణలో సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఇతర అసెంబ్లీ సిబ్బంది, మార్షల్స్ అన్నగారికి నివాళులర్పించారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన చిత్రకారుడు పణిదెపు వెంకటకృష్ణ ఎన్టీఆర్ తల్లిదండ్రులు లక్ష్మయ్య చౌదరి, వెంకట రామమ్మ పేర్లతో ఆయన చిత్రాన్ని గీశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పూలమాల వేసి కేక్ కట్ చేశారు. హిందూపురంలో పార్టీ వ్యవస్థాపకుడి జయంతిని టీడీపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా కాలుస్తూ సందడి చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. విజయవాడ గొల్లపూడిలో దేవినేని ఉమామహేశ్వరరావు కేక్ కట్ చేశారు. గొల్లపూడి సెంటర్‌లో నిర్వహించిన టీడీపీ వ్యవస్థాపకుడి జయంతి వేడుకల్లో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం తామరకొల్లులో తెలుగుదేశం శ్రేణులు ఏర్పాటు చేసిన నటసార్వభౌముడి విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆ తర్వాత కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. నెల్లూరు టీడీపీ కార్యాలయంలో యుగపురుషుడి విగ్రహానికి ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్ రావు నివాళులర్పించారు.

# అధికారులు తమ సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలి : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా



**విజయవాడ, మే 28, ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా అధికారులు ఎప్పటికప్పుడు తమ సామర్థ్యాలను మెరుగుపరచుకోవాల్సి ఉందని ఎన్టీఆర్ కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా సూచించారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంపు, సమర్థవంతమైన పరిపాలన లక్ష్యంగా అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సామర్థ్య నిర్మాణ సెషన్‌లు నిర్వహిస్తున్నారు. ఈమేరకు విజయవాడలోని కలెక్టరేట్ ఆవరణలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల అమలు, కార్యనిర్వహణలో సమన్వయం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. సిబ్బందిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించటంతోపాటు, బాధ్యతాయుత పనితీరు, డిజిటల్ స్కిల్స్‌ను పెంపొందించటం ఈశిక్షణ ముఖ్యఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో సైకాలజిస్టులు డాక్టర్ జి.శంకరరావు, డాక్టర్ టిఎస్.రావు, బి.నవితశ్రీ, వై.జ్యోతికృష్ణ తదితరులు పాల్గొన్నారు. +ఎన్‌టిఆర్ కీర్తిప్రతిష్టలు అజరామరం : తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు కీర్తిప్రతిష్టలు అజరామరమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఎన్‌టిఆర్ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఇళ్ళ జాబితా, ఇళ్ళగణన కార్యక్రమం సజావుగా సాగుతుందని కలెక్టర్ లక్ష్మీశా సంతృప్తి వ్యక్తం చేసారు. గురువారం విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఇళ్ళగణన కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందికి పలు సూచనలిచ్చారు. జిల్లాలో ప్రయివేటు రంగంలోనూ పారిశ్రామికవాడల అభివృద్ధికి చొరవ చూపిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అనువైన స్థలాన్ని కేటాయించేందుకు జాయింట్ వెంచర్ విధానంలో ప్రభుత్వం ప్రయివేటు భూయజమానులతో కలసి పారిశ్రామివాడలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయివేటు రంగంలోని భూయజమానులతో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ప్రభుత్వం డెవలపర్‌గా వ్యవహరించి ఆభూమిలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తామన్నారు.

# నేడు ఇ-సెట్ పరీక్ష ఫలితాలు

## పరీక్షలకు 95.94 శాతం హాజరు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఈ సెట్-2026 ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ఫలితాలను విడుదల చేయనున్నారని ఈ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15న ఈ సెట్-2026 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 95.94 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ కళాశాలలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఫార్మసీ విభాగాలలో అందించే రెగ్యులర్ బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో లాటరల్ ఎంట్రీ ప్రవేశం కోసం డిప్లొమా, బీఎస్సీ(గణితం) డిగ్రీ అభ్యర్థుల కొరకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి తరపున ఈ సెట్-2026 ప్రవేశ పరీక్షనను నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ సెట్ పరీక్షను నిర్వహించింది.

# లేబూరులో కిడ్నాప్ కలకలం

## - నలుగురు చిన్నారుల అపహరణకు యత్నం - ఐదుగురు మహిళా కిడ్నాపర్లు గుర్తింపు

**ఇందుకూరుపేట (నెల్లూరు), మే 28, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం లేబూరు గ్రామంలో గురువారం భారీ కలకం రేగింది. గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులను ఒక మహిళా ముఠా అపహరించేందుకు (కిడ్నాప్) యత్నించడం తీవ్ర సంచలనంగా మారింది. స్థానికులు సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటన వివరాల్లోకి వెళ్తే.. గురువారం రోజున లేబూరు గ్రామంలో నలుగురు చిన్నారులు ఆడుకుంటుండగా, ఐదుగురు గుర్తు తెలియని మహిళలు వారి వద్దకు చేరి అపహరించేందుకు ప్రయత్నించారు. చిన్నారుల కదలికలపై, ఆ మహిళల ప్రవర్తనపై అనుమానం వచ్చిన స్థానికులు తక్షణమే అప్రమత్తమయ్యారు. కిడ్నాపర్ల ప్లాన్‌ను తిప్పికొట్టి, చిన్నారులను వారి చొరవతో సురక్షితంగా రక్షించారు. చిన్నారులను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించిన ఐదుగురు మహిళా నిందితులపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, వారికి అక్కడికక్కడే దేహశుద్ధి చేశారు. అనంతరం ఈ ఘటనపై ఇందుకూరుపేట పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా, గ్రామస్తులు నిందితులను పోలీసులకు అప్పగించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. పట్టుబడిన ఐదుగురు మహిళాకిడ్నాపర్లలో ఇద్దరిపై ఇప్పటికే పాత కిడ్నాప్ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఈ ముఠా వెనుక ఉన్న అసలు సూత్రదారులు ఎవరు..? చిన్నారులను ఎక్కడికి తరలించేందుకు ప్లాన్ చేశారు..? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనతో లేబూరు గ్రామ ప్రజలు ఒక్క సారిగా భయాందోళనకు గురయ్యారు.

# జూన్ 5 నుండి ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమంలో కృష్ణవేణి నది నవహారతులు



**ఇంద్రకీలాద్రి, మే 28, ప్రభాతవార్త :** జూన్ 5 నుండి ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమంలో కృష్ణవేణి నదీ నవహారతులు వైభవంగా పునఃప్రారంభిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. నవహారతుల కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా, ఘనంగా నిర్వహించడానికి దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, దేవస్థానం సహాయ కమిషనర్, పౌర సంబంధాల అధికారి, వైదిక కమిటీతో కలిసి ఉమ్మడిగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి తగు సూచనలు ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ లిఖితపూర్వకంగా సమర్పించాలని ఈవో శీనా నాయక్ ఆదేశించారు.

- ఘాట్ రోడ్డు మరామత్తు పనుల వాయిదా: శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ఘాట్ రోడ్డు టోల్ గేట్ నుండి కొండపైకి ఘాట్ రోడ్డు పునరుద్ధరణ పనులు వాయిదా పడ్డాయి. వాతావరణ పరిస్థితి రీత్యా పనులు కొనసాగించలేమని ఆర్‌అండ్‌బీ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈరోజు దేవస్థానం అధికారులకు లేఖ ద్వారా తెలియజేసారు.

మే 29 ఉదయం నుండి దేవస్థానం ఘాట్ రోడ్ వైపు వాహనాలు యధావిధిగా అనుమతిస్తామని ఇఒ తెలిపారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కే జయశంకర్ శిరీష దంపతులు రూ1,81,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# సరిహద్దు జల వివాదాలను రాష్ట్రాలే పరస్పర సహకారంతో పరిష్కరించుకోవాలి

## ప్రగతి వెబ్‌కాస్ట్ సమావేశంలో ప్రధాని మోడీ రాష్ట్రాలకు సూచన



**న్యూఢిల్లీ, మే 28:** రాష్ట్రాల మధ్య తలెత్తే నీటి వివాదాలను పరస్పర సహకారం, సకాలంలో అనుమతులు ఇవ్వడం, సరికొత్త సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ ద్వారా పరిష్కరించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ విషయంలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మధ్య సాగుతున్న కెన్-బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు దేశానికే ఒక గొప్ప ఆదర్శంగా నిలవాలని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులతో నిర్వహించిన 51వ ప్రగతి వెబ్‌క్యాస్ట్ సమావేశంలో ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షలో రైల్వేలు, విద్యుత్, రహదారి రంగాలకు చెందిన సుమారు రూ.30వేల కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టుల పురోగతిని ప్రధాని సమీక్షించారు. ప్రభుత్వ పనుల అమలులో అనవసర జాప్యం చేయడం వల్ల ప్రాజెక్టు వ్యయం విపరీతంగా పెరిగిపోతుందని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. పనులు ఆలస్యమైతే ప్రజలకు అందాల్సిన సౌకర్యాలు సకాలంలో అందకుండా పోతాయని అధికారులను హెచ్చరించారు. నదుల అనుసంధానం, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, ఆధునిక నీటిపారుదల పద్ధతుల ద్వారా దేశంలో దీర్ఘకాలిక నీటి భద్రతను సాధించేందుకు అన్ని రాష్ట్రాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులపై ఫోకస్ విద్యుత్ రంగాన్ని సమీక్షించిన ప్రధాని పట్టణ ప్రాంతాల్లోని ఇళ్లు, నివాస సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రూఫ్‌టాప్ సోలార్ అమరికను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. కరెంట్ బిల్లుల ఖర్చును తగ్గించడానికి, ఇంధన భద్రతను పెంచడానికి క్లీన్ ఎనర్జీని ఒక మిషన్ మోడ్ ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇందులో భాగంగానే సాగునీటి కాలువల వెంబడి, కాలువలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసే సరికొత్త విధానాన్ని అన్వేషించాలని రాష్ట్రాలకు సూచించారు. దీనివల్ల అదనపు భూమి అవసరం లేకుండానే విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని, ఎండ తీవ్రతకు నీరు ఆవిరైపోకుండా అడ్డుకోవచ్చని వివరించారు. దేశ ప్రవేశ ద్వారంగా వధావన్ పోర్ట్ మహారాష్ట్రలో నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక వధావన్ పోర్ట్ ప్రాజెక్టును కేవలం ఒక ఓడరేవులా కాకుండా, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా మల్టీమోడల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రధాని ఆదేశించారు. ఈ ప్రాజెక్టు తీరప్రాంత షిప్పింగ్, అంతర్గత జలమార్గాలు, ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లు, హైస్పీడ్ రైళ్లు, జాతీయ రహదారులు, విమానాశ్రయాలతో సజావుగా అనుసంధాన మవ్వాలన్నారు. ఇది భారతదేశ రవాణా రంగానికి ఒక అంతర్జాతీయ ప్రవేశ ద్వారంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ 2.0 విజయవంతం కావాలి కేవలం మౌలిక వసతుల కల్పనతోనే సరిపెట్టకుండా, నిరంతర పర్యవేక్షణ, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ భారత్ మిషన్‌అర్బన్ 2.0 లో స్పష్టమైన ఫలితాలు సాధించాలని మోదీ నొక్కిచెప్పారు. పట్టణాల్లో తడి, పొడి వ్యర్థాల శుద్ధి కర్మాగారాలు, గోబర్ధన్ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు. కేంద్ర విభాగాలు, రాష్ట్రాలు మరింత చురుకైన కాలపరిమితి విధానాన్ని అనుసరిస్తూ అడ్డంకులను తొలగించాలని కోరారు. ఎన్టీఆర్ జయంతి వేళ ప్రధాని మోడీ ట్వీట్ సమావేశం ప్రారంభంలో క్యాబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్ మాట్లాడుతూ ప్రధాని ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో సామాజిక రంగ పథకాలపై ప్రతి నెలా సమీక్ష జరిపే నూతన పర్యవేక్షక వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జవాబుదారీతనాన్ని పెంచే ఈ కొత్త విధానంలో భాగంగానే, స్వచ్ఛ భారత్ మిషన్ అమలు.

# జూన్ 2న విలీనం కోసం అపాయింటెడ్ డేట్ ప్రకటించాలి

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించేలా చూడాలి ఎంపి వేం నరేందర్‌రెడ్డికి ఆర్టీసీ జెఎసి విజ్ఞప్తి

గ**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కోసం జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆర్‌టీసీ జేఏసీ నేతలు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డిని కోరారు. జేఏసీ నేతలు గురువారం వేం నరేందర్ రెడ్డి నివాసంలో కలసి ఆర్‌టీసీ ప్రభుత్వంలో విలీనంపై పలు అంశాలను పొందపరిచిన వినతిపత్రాన్ని ఇచ్చారు. ఆయనతోపాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘు రామ్ రెడ్డినీ కలిసిన జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి, కో కన్వీనర్ బి యాదగిరి, వి బాబు, ఎన్ బుద్ధ విశాల్, జి రవికిరణ్ కలిసి ప్రస్తుత ఆర్టీసీ విలీనం గురించి జరుగుతున్న పరిణామాలపై క్షుణ్ణంగా వివరించినట్టు జేఏసీ నేతలు తెలిపారు. జేఏసీ నాయకులను ఉద్దేశించి వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటుందని స్పష్టత ఇచ్చారని జేఏసీ నాయకులు తెలిపారు. అలాగే జూన్ 2 తేదీన అపాయింటెడ్ డేట్ ప్రకటన గురించి, విలీన విధి విధానాలకోసం అధికారులు, కార్మిక సంఘాలతో కమిటి వేసి, విలీనం సక్రమంగా చేపించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆంధ్రాలో ఆర్టీసీ ఉద్యోగులకు జరిగిన నష్టం తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు జరుగకుండా కార్మిక సంఘాలు, అధికారులు , తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారన్నారు. విలీనంతో ఆర్టీసీ కార్మికులకు మేలు చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని అందుకు సక్రమంగా, సజావుగా విలీనం జరగడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారన్నారు. విలీనం గురించి కార్మికుల్లో ప్రస్తుతం నెలకొన్న గందరగోళ పరిస్థితుల గురించి పూర్తి వివరాలు జేఏసీ నాయకులు వివరిస్తున్నప్పుడు ఎంతో ఓపికతో విని ఆర్టీసీ కార్మికుల మనోభావాలను చిరకాల ఆకాంక్షను సహృదయంతో అర్థం చేసుకొని విలీనంపై స్పష్టమైన హామీ ఇచ్చినందుకు ఆర్టీసీ కార్మికుల పక్షాన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జేఏసీ నేతలు తెలిపారు.

# సుప్రీం కోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తులు

## సుప్రీం కొలీజియం సిఫారసులు

**న్యూఢిల్లీ, మే 28:** సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియా మకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీ జియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి.

29-5Pg8exHMNWJQE.qxd:29-5Pg8exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



# అకాల వర్షాలనూ మీ రాజకీయాల కోసం వాడుకోవద్దు

### అది రైతు గోస కాదు.. బిజెపి నాయకుల రాజకీయ ఘోష

### ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ డైవర్షన్ పాలి'ట్రిక్స్'

### ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలది దుష్ప్రచారం: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** అకాల వర్షాలనూ మీ రాజకీయాల కోసం వాడుకోవద్దని ప్రతిపక్షాలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చురకలంటించారు. పన్నెండేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా ఎరువుల ధరలు పెంచి, నల్ల చట్టాలతో తీవ్ర అన్యాయం చేసిన బిజెపి ఇవాళ తెలంగాణలో రైతు గోస - బిజెపి భరోసా పేరిట పొలిటికల్ యాత్రలు చేస్తోందని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో విమర్శించారు. అది రైతు గోస కాదని... అధికారం కోసం బిజెపి నాయకులు పెడుతున్న రాజకీయ గోష్టి అని మండిపడ్డారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా అన్నదాతలకు అన్యాయం చేస్తుందెవరో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నాడు తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయమని అడగటానికి వెళ్తే మీ వాళ్లకు నూకలు తినటం అలవాటు చేయండంటూ అవమానించిన మీ కేంద్ర మంత్రుల చరిత్రను మర్చిపోయారా? అని బిజెపి నాయకులను మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. అప్పట్లో మన రైతుల పక్షాన నిలబడకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారా అంటూ ఎద్దేవా చేశారు. నిజంగా రైతులపై ప్రేమ ఉంటే ఇక్కడ పొలిటికల్ టూర్లు చేస్తూ కాలక్షేపం చేయొద్దని హితవు పలికారు. ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ రైతాంగానికి న్యాయంగా రావాల్సిన హక్కులను, నిధుల్ని సాధించుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు తలెత్తినప్పుడు రైతాంగానికి ధైర్యం చెప్పి, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా అన్నదాతలకు అండగా నిలవాల్సిన బిఆర్ఎస్ ఆ పని పక్కనబెట్టి, కేవలం రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పారదర్శకంగా, రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరుపుతుంటే ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా డైవర్షన్ పాలిట్రిక్స్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎన్ని కుట్రలు చేసినా చివరి గింజ కొనే వరకు అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బిజెపి, బిఆర్ ఎస్ నాయకుల దుష్ప్రచారాన్ని నమ్మి ఆందోళనకు గురి కావొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.



## అంతర్జాతీయ స్థాయిలో సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి

### ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను

### పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిలో ఆధునిక ఎక్విప్‌మెంట్, వైద్యసదుపాయాలు, ఇన్‌ఫ్రా, లాబరేటరీ, బ్లడ్ బ్యాంకులను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం స్వయంగా పరిశీలించారు. ఆస్పత్రిలో చేపట్టిన సివిల్ వర్క్‌లను శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సనత్‌నగర్‌లోని హాస్పిటల్ ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆస్పత్రి ప్రాంగణంలో డాక్టర్లకు విడివిడిగా బాయ్స్, గర్ల్స్ హాస్టల్ బ్లాక్స్‌లను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశం చారు. ఆస్పత్రికి వచ్చే ఔట్ పేషంట్, ఇన్ పేషంట్‌లకు అవసరమైన టాయిలెట్ బ్లాక్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మల్టీ లెవెల్ పార్కింగ్ సిస్టంను అభివృద్ధి చేయాలి. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకుల కోసం ధర్మశాల, ఆస్పత్రిలో రెండు క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఆస్పత్రిలో పరిపాలన భవనం, టీబీ హాస్పిటల్ బోర్డు ఆఫీసు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆస్పత్రి ప్రధాన ద్వారంలో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రిలో విదేశీ రోగుల కోసం ఏర్పాటు చేసిన బ్లాక్స్‌లో ఆధునిక సౌకర్యాలకు పెద్దపీట వేయాలని మంత్రి అధికారాలకు సూచించారు. టిమ్స్ ఆస్పత్రి పూర్తి స్థాయిలో ప్రారంభించేందుకు అవసరమైన కొనసాగింపు పనులు పూర్తి చేసేందుకు అంచ నాలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టిమ్స్ ఆస్పత్రి పర్యటనలో రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రామయ్య సేవలో మంత్రి సీతక్క

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని గురువారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ మరియు పంచాయతీరాజ్ శాఖల మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) దర్శించు కున్నారు. భద్రాచలం కు చేరుకున్న ఈమెకు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సాదర స్వాగ తం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న సీతక్కకు దేవస్థానం మర్యాదలతో కార్య నిర్వహణాధికారి కే.దామోదర్‌రావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా సీతక్క ధ్వజపీఠమును దర్శించు కుని అంతరా యం చుట్టూ ప్రదక్షణ గావిం చారు. అంతంాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు భద్రా చలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థాన ప్రాసస్త్యాన్ని వివరించారు. అనంతరం బేడ మండపం ఎడమవైపున నున్న శ్రీ సీతారామ చంద్రుల విగ్రహం వద్ద వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వాహణా ధికారి దామోదర్ రావు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని, మహా లడ్డు ప్రసాదాన్ని, కళ్యాణ అక్షతలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ దొర, డి.ఎస్.పి అరుణ్ కుమార్, సిఐ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### లేదంటే ఉద్యమ కార్యాచరణ తప్పదు:

### టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే ఉద్యమ కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా వేతన సవరణ ప్రకటన, హెల్త్ కార్డులు, కోటి రూపాయల ప్రమాద బీమా పథకాలను అమలుపరుస్తున్నట్టు ప్రకటించకపోతే ఉద్యోగుల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని శ్రీపాల్ రెడ్డి హెచ్చరించారు. పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం హైదరాబాద్‌లోని సంఘ కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ఎన్నో హామీలను పొందుపరచిందని, కానీ రెండున్నర సంవత్సరాలుగా అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయుల జేఏసీతో సమావేశం నిర్వహించి వేతన సవరణ, హెల్త్‌కార్డులు జూన్ 2 నుండి అమలుచేస్తామని మాట ఇచ్చారని, అదేవిధంగా ఉద్యోగ విరమణ పొందినవారికి రావలసిన బకాయిలను 100 రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ హామీలన్నీ నిలబెట్టుకోకపోతే పిఆర్‌టియు టిఎస్ తరఫున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంఘ నిర్మాణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా ముఖ్యమైందన్నారు. ప్రస్తుతం 72 వేల సభ్యత్వంతో రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా పిఆర్‌టియు టిఎస్ ఉందని ఈ సభ్యత్వాన్ని మరింత పెంచాలని జిల్లా బాధ్యులకు సూచించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి, గుండు లక్ష్మణ్, పత్రిక ప్రధాన సంపాదకులు జగన్మోహన్ గుప్త, ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు తదితరులు

## కేంద్రం బెదరింపులకు భయపడం

### పినరై విజయన్ నివాసాలపై ఇడి దాడుల పట్ల బివి రాఘవులు నిరసన

**హైదరాబాద్ (చిక్కడపల్లి) మే 28, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ బెదరింపులకు, ఇడి కేసులకు వామపక్షాలు భయపడబోవని, ప్రతిఘటనా ఉద్యమాలతోనే మరింత బలోపేతమవుతామని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు స్పష్టం చేశారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు పినరై విజయన్ నివాసాలపై ఇడి దాడులను నిరసిస్తూ గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో సీపీఎం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చిక్కడపల్లిలోని సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్డు వరకు పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా తరలివచ్చారు. బీవీ రాఘవులు మాట్లాడుతూ.. పినరయి విజయన్‌పై ఒక్క అవినీతి కేసు కూడా లేదని, ఇడి చెబుతున్న కేసులో ఎక్కడా ఆయన పేరు ప్రస్తావనకు రాలేదని పేర్కొన్నారు. కేరళలో సీపీఎంను బలహీనపరిచేందుకు బీజేపీ, కాంగ్రెస్ చేతులు కలిపాయా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. నిరసన కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి, ఎస్.వీరయ్య, జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి గర్వించే మహనీయుడు సురవరం

### 130వ జయంతిలో కొనియాడిన మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

### నందిని సిధారెడ్డికి సురవరం పుస్కారం ప్రదానం

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 28, ప్రభాతవార్త:** బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి నిజాం నిరంకుశ పాలలో తెలుగు మాట్లాడానికే భయపడుతున్న రోజుల్లో గోల్కొండ పత్రిక స్థాపించి ప్రజలను చైతన్య పరిచేందుకు విశేషంగా కృషి చేశారని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కొనియాడారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు సురవరం ప్రతాప్‌రెడ్డిని, తెలుగు జాతిని ప్రభావితం చేసిన వారిలో అత్యంత ప్రముఖుడు కూడా ఈయనేనని చెప్పారు. సాహిత్య వైజయంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సురవరం 130వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగు జాతి అనగానే గుర్తు వచ్చే ముగ్గురు వైతాళికులు కందుకూరి విరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, సురవరం ప్రతాప్‌రెడ్డి అని చెప్పారు. సాహిత్యంపైన మక్కువ, చరిత్రపైన పట్టుదల కలిగియున్నప్పుడు ఆయన గోల్కొండ కవుల సంచిక అనే అపూర్వ గ్రంథాన్ని వెలువరించారని తెలిపారు. తెలంగాణలో కవులు లేరన్నప్పుడు ఆ మాటకు సమాధానం అక్షరాల్లో రాసి చూపారని, 354 మంది కవుల జీవిత విశేషాలు సేకరించి వారిని ప్రపంచానికి సురవరం పరిచయం చేశా రని వెంకయ్యనాయుడు గుర్తు చేశారు. ప్రస్తుతం మీడియా రంగం రాజకీయ ప్రలోభాలకు తలవొగ్గి ప్రజా సమస్యలను గాలికి వదిలివేసి సత్యాన్ని తక్కువగా, అసత్యాన్ని ఎక్కువగా ప్రసారం చేసున్నాయని మండి పడ్డారు. పత్రిక విలువలు క్షీణిస్తే ప్రజాస్వామ్య వి లువలు కూడా క్షీణి స్తా యని ఆయన హెచ్చరిం చారు. మీడి యా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, కే ంద్ర సా హిత్య అకాడమీ పురస్కా రాల గ్రహిత డా.నందిని సిధారెడ్డి, శాంతా వసం తా ట్రస్ట్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డా.వర ప్రసాద్‌రెడ్డి, ట్రస్ట్ కార్య దర్శి సురవరం పుష్ప లతరెడ్డి తదితరులు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని సురవరం చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం నందిని సిధారెడ్డికి వెంకయ్యనాయుడు సురవరం ప్రతాప్‌రెడ్డి సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేశారు.



నందిని సిధారెడ్డికి సురవరం ప్రతాప్‌రెడ్డి సాహిత్య పురస్కారాన్ని అందజేస్తున్న ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

## వాణిజ్య పన్నుల శాఖలో పునర్వ్యవస్థీకరణ

### 19 డివిజన్లు, 121 సర్కిళ్లుగా సంస్కరణ

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** మరింత పగడ్బందీగా పన్నుల వసూళ్లను పెంచే నిమిత్తం తెలంగాణలోని కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ (వాణిజ్య పన్నుల శాఖ) లో సంస్కరణలు చేపడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాణిజ్య పన్నుల వసూళ్లను మరింత సమర్థంగా ప ర్యవేక్షించేందుకు, భారీగా పన్నులు చెల్లించేవారిపై ప్రత్యేక నిఘా ఉంచనుంది. ఇందుకు గాను హైదరాబాద్‌లోని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయంలో స్టేట్ లార్జ్ ట్యాక్స్ పేయర్స్ యూనిట్‌ను అధికారులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అలాగూ రాష్ట్రంలో లార్జ్ ట్యాక్స్ పేయర్స్ యూనిట్ ఏర్పాటుకు అనుగుణంగా వాణిజ్య పన్నుల శాఖను 19 డివిజన్లు, 121 సర్కిళ్లుగా పునర్వ్యవస్థీకరిస్తూ అధికారులు నప్రతిపాదనలను రూపొందించారు.

డివిజన్ స్థాయిలో ప్రత్యేక పన్ను చెల్లింపుదారుల విభాగం ద్వారా అగ్రశ్రేణి పన్ను చెల్లింపుదారులను పర్యవేక్షిస్తున్నప్పటికీ, రాష్ట్రస్థాయిలో ఇలాంటి సమగ్రమైన వ్యవస్థ ఇప్పటివరకు లేదు. ఈ మేరకు రెవెన్యూ (వాణిజ్య పన్నులు1) శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఆదేశాలు జారీ చేశారు.

నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా పన్ను చెల్లింపుదారులను రాష్ట్రస్థాయి ఎల్‌టీయూ పరిధిలోకి తీసుకొస్తారు. ఈ విభాగానికి జాయింట్ కమిషనర్ లేదా అడిషనల్ కమిషనర్ హోదా గల అధికారి నేతృత్వం వహిస్తారు. అన్ని రకాల జీఎస్టీ చట్టాల కింద ఏటా నిర్దేశిత పరిమితికి మించి రీఫండ్లు పొందే వ్యాపారులతోపాటు పెట్రోలియం ఉత్పత్తులు, మానవ వినియోగానికి ఉపయోగించే మద్యం వంటి నాన్‌జీఎస్టీ వస్తువుల వ్యాపారం చేస్తూ వ్యాట్ చట్టం కింద భారీగా పన్నులు చెల్లించే ప్రముఖులు కొత్త విభాగం పరిధిలోకి వస్తారు.

యేటా నిర్దేశిత మొత్తం కంటే ఎకువ ఎస్‌జీఎస్టీ రెవెన్యూ అందించే అగ్రశ్రేణి పన్ను చెల్లింపుదారులు ఈ యూనిట్ పరిధిలోకి రానున్నట్లు వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

## రోజుకు 16 లక్షలకు చేరిన కూలీల హాజరు

### 8 కోట్ల పనిదినాల లక్ష్యంపై ప్రభుత్వం ఫోకస్

### అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలి

### నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం పనులు వేగంగా కొనసాగు తున్నాయి. మంత్రి సీతక్క వరుస సమీక్షలతో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధీ పనుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ప్రతిరోజూ మంత్రి సీతక్క జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఎంపిడిఒ లతో పంచాయతీ రాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దానకిషోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ పనుల పురోగతిని సమీక్షిస్తున్నారు.మే నెల ప్రారంభంలో మండుతున్న ఎండలు, సాంకేతిక సమస్యలు, మొబైల్ ఫోటో క్యాప్చరింగ్ ఇబ్బందులతో కూలీలు ఉపాధీ పనులకు రావడంలో ఆసక్తి చూపలేదు. ఆ సమయంలో రోజుకు లక్ష మంది కూలీలు కూడా పనులకు రావడం కష్టంగా మారింది.అయితే మంత్రి సీతక్క వరుస సమీక్షలు, అధికారుల ప్రత్యేక డ్రైవ్‌తో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కనీసం 16 లక్షల మంది కూలీలు ఉపాధీ హామీ పనులకు హాజరవుతున్నారు. మే మొదటి వారంలో 7 లక్షల పరిధిలో ఉన్న హాజరు, క్రమంగా పెరిగి ఇప్పుడు 16.24 లక్షలకు చేరడం ప్రభుత్వ చొరవకు నిదర్శనంగా నిలిచింది.కూలీల హాజరు తక్కువగా ఉన్న జిల్లాలు, మండలాలను ప్రత్యేకంగా గుర్తించి అధికారులతో సమావేశాలు నిర్వహించారు. గ్రామాల వారీగా ఇంచార్జ్‌లను నియమించి ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకున్నారు.రాష్ట్ర స్థాయి సమీక్షల్లో కొన్ని జిల్లాలు అద్భుత ప్రదర్శన కనబరుస్తుండగా, మరికొన్ని జిల్లాలు ఇంకా మెరుగుదల అవసరమని ప్రభుత్వం గుర్తించింది.అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తూ వికారాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ, రాజన్న సిరిసిల్ల జిల్లాలు మంచి పురోగతి సాధించాయి. నల్గొండ జిల్లాలో ప్రతి రోజు ఏకంగా 1.23 లక్షల మందికి పైగా కూలీలు పనులకు హాజరుకావడం విశేషం. కూలీల సంఖ్య కాస్త తక్కువగా ఉంటున్న గద్వాల్, రంగారెడ్డి, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కూలీల హాజరు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పని అడిగిన ప్రతి కుటుంబానికి పని ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. ఏ గ్రామంలోనూ పని లేకుండా ఉండకూడదు. అందుకే అధికారులను ప్రతిరోజూ సమీక్షిస్తూ కూలీల హాజరు పెంచుతున్నామని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. పెండింగ్ బకాయిల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. మంత్రి సీతక్క కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేయడంతో ప్రస్తుతం వేతనాల సమస్యలు లేకుండా పనులు కొనసాగు తున్నాయి.ప్రస్తుతం ఉపాధీ పనుల్లో భూగర్భ జలాలను పెంచే పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. జూలై 1 నుంచి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం స్థానంలో కొత్త విధానం అమలులోకి తీసుకురానున్నట్లు కేంద్రం ఇప్పటికే నోటిఫై చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కేటాయించిన 8 కోట్ల పని దినాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం పట్టుదలగా పనిచేస్తోంది.ఇప్పటి వరకు రాష్ట్రంలో సుమారు 4.5 కోట్ల పని దినాలు పూర్తయ్యాయి.

## 'గాంధీ'లో ఐవిఎఫ్ అద్భుతం ఆవిష్కరణ

### దశాబ్దకాల నిరీక్షణకు పుట్టిన మగబిడ్డ

### పిల్లల కోసం తపించే దంపతులకు ఆశాకిరణం

**హైదరాబాద్(సికింద్రాబాద్), మే 28, ప్రభాతవార్త:** సంతానలేమితో బాధపడు తున్న కుటుంబాలకు గాంధీ ఆస్పత్రి కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. పిల్లల కోసం తపించిపోతున్న దంపతులకు ఆశాకిరణాలు ఆవిష్కృతమవుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా సంతానలేమితో దశాబ్ద కాలంగా బాధపడుతున్న ఓ దంపతుల జీవితాల్లో గాంధీ వైద్యులు సరికొత్త వెలుగులు నింపారు. భువనగిరి జిల్లాకు చెందిన రవి, సౌమ్య దంపతులకు తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లయి ఇన్నేళ్లవుతున్నా సంతానం కలగకపోవడంతో వారు ఎన్నో ఆశలతో పలు ప్రైవేటు ఫర్టిలిటీ సెంటర్లను ఆశ్రయించారు. అక్కడ సుమారు 12 సార్లు ఓఐ, ఐయూఐ వంటి రకరకాల ప్రొసీజర్లు చేయించుకున్నప్పటికీ ఫలితం దక్కలేదు. ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకుని తీవ్ర నిరాశకు గురైన ఈ దంపతులు, గతేడాది గాంధీ హాస్పిటల్‌లోని ఐవీఎఫ్ సెంటర్‌ను ఆశ్ర యించారు.వారి మెడికల్ హిస్టరీని క్షుణ్ణంగా పరిశీలించిన గాంధీ వైద్యులు, దంపతుల సమస్య ను గుర్తించి ఐవీఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) ప్రక్రియను ప్రారంభించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ, శ్రమ ఫలితంగా తొలి ప్రయత్నంలోనే ఐవీఎఫ్ సక్సెస్ అయి సౌమ్య గర్భం దాల్చినట్లు గైనకాలజీ విభాగం డాక్టర్లు శోభ, ఫాతిమా వెల్లడించారు. ఐవీఎఫ్ ప్రక్రియ ప్రారంభం నుండి యాంటినాటల్ చెకప్స్, అవసరమైన ఖరీదైన మందుల వరకు అన్నీ గాంధీ ఆసుపత్రిలోనే పూర్తి ఉచితంగా అందజేశారు. ఈ క్రమంలోనే ఈ నెల 27న సౌమ్య గాంధీ హాస్పిటల్‌లోనే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. సాధారణం కంటే ఎక్కువ బరువుతో, సుమారు 3.6 కిలోల (దాదాపు 4 కిలోలు) బరువుతో పుట్టిన బిడ్డను చూసి తల్లి దండ్రులు మురిసిపోతున్నారు. ప్రస్తుతం తల్లి, బాబు ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని వైద్యులు ప్రకటించారు. ప్రైవేటులో లక్షలు ఖర్చు పెట్టినా కాని పని, గాంధీ ఆసుపత్రిలో రూపాయి ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా విజయవంతం కావడం పట్ల దంపతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ ఐవీఎఫ్ సెంటర్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందుతోందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి కొనియాడారు.



ఐవిఎఫ్ ద్వారా పుట్టిన బిడ్డ

## వడగాడ్పులను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

### బెంగళూరులో క్లైమేట్ ఇన్నోవేషన్ సమిట్‌లో పాల్గొన్న మాజీ ఎంపి సంతోష్ కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులపై పోరాటం విషయంలో భారతదేశంలో అద్భు తమైన విధానాలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలి తాలు ఎందుకు రావడం లేదు? కచ్చితంగా ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం బెంగళూరులోని ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంబి) వేదికగా జరిగిన క్లైమేట్ ఇన్నోవేషన్ సమిట్ 2026లో ఆయన ప్యానెల్ స్పీకర్‌గా పాల్గొని పలు కీలక అంశాలను లేవనెత్తారు. సదస్సులో సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. 'ఢిల్లీలో రూపొందించే ప్రభుత్వ విధానాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న తెలంగాణ రైతుకు లేదా కర్ణాటక విద్యార్థికి మధ్య ఉన్న అగాధమే మన ముందున్న అతిపెద్ద సవాలు' అని వ్యాఖ్యానించారు.

ఎటువంటి ప్రభుత్వ సర్క్యులర్లు లేకుం డానే, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 4.4 కోట్ల మంది భాగస్వామ్యంతో 19.6 కోట్ల మొక్కలు నాటడాన్ని ఆయన ఉదాహరణగా చూపిస్తూ, పర్యావరణ పోరాటం అనేది ఒక ప్రజల ఉద్యమంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా 2026 ఏప్రిల్ నెలలో 6 నగరాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయని సంతోష్ కుమార్ గుర్తుచేశారు. వరదలు, భూకంపాల కంటే కూడా వడగాల్పుల వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతోందని, అయినప్పటికీ ఎస్‌డిఆర్‌ఎఫ్/ఎన్‌డిఆర్‌ఎఫ్ నిధుల పరిధిలో వడగాల్పులను విపత్తుగా గుర్తించకపోవడం ప్రభుత్వ విధానాల వైఫల్యమని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మీటింగ్‌లో దీనిపై నిర్ణయం తీసుకునేలా అన్ని రాష్ట్రాలు ఒత్తిడి తేవాలని కోరారు. భారతదేశం కొత్తగా తీసుకొస్తున్న కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ స్కీమ్ కేవలం బడా కార్పొరేట్ సంస్థలకే పరిమితం కాకూడదని సంతోష్ కుమార్ సూచించారు. పర్యావరణాన్ని కాపాడే స్థానిక పంచాయతీలు, కమ్యూనిటీ ఆధారిత ప్రాజెక్టులకు కూడా కార్బన్ మార్కెట్లో పాల్గొనే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే దేశంలోని ప్రతి కాలేజీ క్యాంపస్‌ను ఒక క్లైమేట్ గవర్నెన్స్ యూనిట్‌గా మార్చాలని పిలుపునిచ్చారు. భారతదేశంలోనే తొలిసారిగా ఒక క్లైమేట్ సదస్సును కార్బన్‌నెగెటివ్ ఈవెంట్‌గా మార్చిన ఘనతను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ దక్కించుకుంది.

సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరి పేరుతో పునర్వసు ప్రాజెక్ట్ కింద జియోట్యాగ్ చేయబడిన వెదురు మొక్కలను నాటారు. సాధారణ చెట్ల కంటే వెదురు నాలుగు రెట్లు ఎక్కువ కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుని, 35 ఎక్కువ ఆక్సిజన్‌ను ఇస్తుంది. ఈ మొక్కల పెంపక బాధ్యతను 1,000 రోజుల పాటు తమ సంస్థ తీసుకుంటుందని సంతోష్ కుమార్ ప్రకటించారు.2026 డిసెంబర్‌లో హైదరాబాద్ హెచ్ఐసిసి వేదికగా జరగనున్న ప్రతిష్ఠాత్మక హైదరాబాద్ క్లైమేట్ యాక్షన్ వీక్‌కు విచ్చేయాల్సిందిగా సదస్సు భాగస్వాములందరినీ సంతోష్ కుమార్ సాదరంగా ఆహ్వానించారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఇగ్నైటింగ్ మైండ్స్ ఆర్గనైజేషన్ లాభాపేక్షలేని సంస్థ. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో, మాజీ డీఆర్‌డీవో ఛైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి మార్గదర్శకత్వంలో పనిచేస్తున్న ఈ సంస్థ 33 దేశాల్లో 22 వేలకుపైగా వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

29skl13:29skl13.qxd 28-05-2026 21:19 Page 1



## విద్యార్థులు లక్ష్యాన్ని చేరేందుకు దగ్గర మార్గం ఉండదు

### ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వాహ్



టెక్కలి, మే 28 ప్రభాతవార్త :

యువతరం, విద్యార్థులు తమ గమ్యాన్ని చేరుకొని లక్ష్యాన్ని సాధించేందుకు దగ్గర మార్గాలు ఉండవని, కృషి, అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగడం ఒక్కటే మార్గమని ఎన్‌సిసి 14వ ఆంధ్ర బెటాలియన్ శ్రీకాకుళం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ శశాంక్ కుష్వాహ్ అన్నారు. నౌపడ ఆరఎస్ దరి ప్రణవి డిగ్రీ కళాశాల ఆవరణంలో అత్యాధునిక వసతులతో నిర్మించిన ఎన్.సి.సి సబ్ యూనిట్ నూతన కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్.సి.సి కేడేట్లును ఉద్దేశించి ప్రసంగించారు. దేశభక్తి, క్రమశిక్షణ అలవడేందుకు యువతరం ఎన్.సి.సిలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రణవి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఎన్.సి.సి సబ్ యూనిట్ కార్యాలయాన్ని అత్యాఆధునికంగా నిర్మించారని యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కళాశాలలో ఉన్న ఈ సదుపాయాన్ని డిగ్రీ చదివే పరిసర ప్రాంతాల విద్యార్థులు వినియోగించుకోవాలని శశాంక్ కుష్వాహ్ కోరారు. ఎన్.సి.సి 14 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రదీప్ కే.మీనన్, సుబేదార్ మేజర్ బల్వంత్ సింగ్, పేడాడ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామారావు, సిటిఓ కే.రుక్మంగధరరావు, ఈ.ఎస్.ఎమ్. బి.మల్లేశ్వరరావు, పీ.బి.దేవి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వి.భోగస్వామి, అధ్యాపకులు నర్తు కృష్ణారావు, హేమారావు, జి.కుమారి, ఎస్.రాజా, ఎం.అప్పన్న, హెచ్.స్రవంతి, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఖ్యాతిని నిలబెట్టిన వ్యక్తి ఎన్టీఆర్



కంచిలి, మే 28 ప్రభాతవార్త :

ప్రపంచ దేశాల్లో తెలుగుజాతి ఖ్యాతిని నిలబెట్టిన వ్యక్తి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కంచిలి మఠం కంచిలిలో ఆయన విగ్రహానికి రెండు వర్గాలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ముందుగా జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించగా కొంత సమయం తర్వాత మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు వర్గం కూడా పూలమాలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకలను వేరువేరుగా చేసుకోవడంతో దేశం పార్టీలో గ్రూపులు గోల ఉందని అందరు చర్చించుకున్నారు.

## రెండో రోజూ... అదే జోరు



### వీరఘట్టంలో ఘనంగా మహానాడు వేడుకలు

వీరఘట్టం, మే 28 ప్రభాతవార్త :

మహానాడు కార్యక్రమం కార్యకర్తలలో మంచి జోష్‌నే నింపింది. వీరఘట్టంలో రెండో రోజు కూడా అదే జోరుగా ముగింపు కొనసాగింది. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టిడిపి పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవి నేతృత్వంలో వీరఘట్టం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సాసుబిల్లి వెంకటరమణ (బుజ్జి) అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలోని స్వామి థియేటర్‌లో డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. దృశ్య శ్రవణం ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో టిడిపి పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేసిన సందేశంతో పాటు, ఇతర నాయకులు చేసిన ప్రసంగాలని వందలాదిమంది పాల్గొన్న టీడీపీ కుటుంబ సభ్యులు ఎంతో ఆసక్తిగా విని తిలకించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 103వ జయంతి కావడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు ఖండాపు వెంకటరమణ, గేదెల రమేష్ నాయుడు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బుజ్జి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను వారు గుర్తు చేసుకుంటూ ఆయనను కొనియాడారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారు అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు గుడివాడ మహేష్ ,గేదెల గజేంద్ర నాయుడు, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు పప్పల మహేష్, తమరాపు అప్పలనాయుడు, సాధు నారాయణరావు, పోరెడ్డి వెంకట నాయుడు గర్బాన శ్రీనివాసరావు, ముఖలింగం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ తీర్థం పుచ్చుకున్న బెహరా

కంచిలి, మే 28 ప్రభాతవార్త :

టీడీపీపై అభిమానంతో పార్టీలో చేరినట్లు నెయ్యల బెహరా తెలిపారు. గురువారం కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు సమక్షంలో పార్టీ కండువా కప్పి బెహరాను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఆకర్షించాయని, ఇటువంటి ప్రభుత్వం ఎల్లకాలం ఉండాలని కోరారు.

## మనందరి ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్





కోటబొమ్మాళి, మే 28 ప్రభాతవార్త :

మన అందరి ఆదర్శ ప్రాయుడు సర్గీయ నంద మూరి తారక రామారావు అని రాష్ట్ర కళింగకోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. గురువారం ఎన్టీఆర్ జయంతి పుష్కరించు కొని స్థానిక ఎన్టీఆర్ పార్కులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మొట్టమొదటి సారిగా కూడు, గూడు, గుడ్డ కల్పించిన ఏకైక నాయకులు ఎన్టీఆర్ అన్నారు. ఆయన హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. కిలో బియ్యం రూ.2లకే అందించారన్నారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ భవనంలో రెండువరోజు మహనాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యకర్తల జోష్ రెట్టింపు అయ్యింది. ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రసంగిస్తున్న సమయంలో కార్యకర్తలు చప్పట్లు, కేరింతలతో ప్రారంగణమంతా మారుమ్రోగింది. మరీ ముఖ్యంగా వందలాది మంది మహిళా కార్యకర్తలు పాల్గొనడమే కాక ఆద్యంతం తిలకించటం గొప్ప విషయం. అలాగే తిలారులో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ అధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు పాల్గొని అధినాయకుల ప్రసంగాలు చివరి వరకు వీక్షించారు. సుమారు 13 పంచాయతీల నుంచి వందలాది మంది మహానాడుకు తరలివచ్చారు. కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వెలమల కామేశ్వరరావు, నాళ్ళ ఆదినారాయణ (చిన్ని) మాజీ సర్పంచ్ శిమ్మ సింహాచలంలు ప్రసంగించి స్వర్గీయ ఎన్టీ రామారావు చేసిన అభివృద్ధి, సంక్షేమం గూర్చి కార్యకర్తలకు వివరించారు . ప్రాంగణం అంతా పసుపు మయమైంది. మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి, గోవిందపురం డీసి కర్రీ అప్పారావు, కొత్తమ్మతల్లి పాలకమండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, నంబాళ శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ సర్పంచ్ కింజరాపు సురేష్, న్యాయవాధి కింజరాపు అచ్చెన్నాయుడు. పూజారి శైలజ, చల్ల సింహాచలం, శిమ్మ సింహాచలం, పాగోటి ముత్యరాజు, మెండ పాపారావు, జి.నర్సింగరావు, నౌపడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మహా సంబరం సక్సెస్..అచ్చెన్న హ్యాపీ

### రెండ్రోజుల మహానాడు సంగ్రామం విజయవంతం



కోటబొమ్మాళి, మే 28 ప్రభాతవార్త :

రెండ్రోజుల మహానాడు సంగ్రామం విజయవంతం అయ్యింది. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన మహానాడును లైవ్ టెలికాస్ట్ ద్వారా హైబ్రీడ్ పద్ధతిలో పది క్లస్టర్లు ఏర్పాటు చేసి శ్రేణులతో ముఖ్య నాయకులు అనుసంధానమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక ప్రసంగం చేశారు. శ్రేణులకు తన తరఫున అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం దిశానిర్దేశం చేశారు. ఆ రోజు రాక్షస పాలన కారణంగా..ఎన్నో అవస్థలు పడ్డామని వాటిని దాటుకుని ఇవాళ పాలన సాగుతోందని అన్నారు. టెక్కలి కోటబొమ్మాళి నందిగాం సంతబొమ్మాళిలో ఏర్పాటు చేసిన 10, క్లస్టర్లకు అనూహ్య స్థాయిలో కార్యకర్తలు చేరుకుని డిజిటల్ మహానాడును విజయవంతం చేశారు.

## అనుమానాస్పద స్థితిలో మృతి

పలాస, మే 28 ప్రభాతవార్త :

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ జయరామచంద్రపురం గ్రామానికి చెందిన 32 ఏళ్ల పూడి చిన్నబాబు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడైన శేఖర్ అనే వ్యక్తితో పలాస మున్సిపాలిటీలోని తాళభద్రలో జరిగే సంబరాల భోజనాలకు హాజరై, అక్కడ శేఖర్‌తో మందు తాగుతూ ఘర్షణ పడగా, సదరు శేఖర్ చిన్నబాబును కొట్టడంతో తీవ్రమనస్థాపం చెంది చచ్చిపోతానని అన్నట్టు, అనంతరం ఇంటికి వెళ్లకుండా జయరామచంద్రపురం శివారులో టేకు చెట్టుకు తాడుతో ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తాగిన మందు సీసా పరిసర ప్రాంతంలో ఉంది. చినబాబుకు పెళ్లి కాలేదు. రాత్రి 11.30 గంటలకు వారి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎన్టీఆర్ ఆశయాల సాధన టీడీపీ ధ్యేయం

### మహానాడు కార్యక్రమాన్ని వీక్షించిన పట్టణ ప్రజలు



ఆమదాలవలస, మే 28 ప్రభాతవార్త :

టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే పార్టీ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. గురువారం మహానాడు రెండో రోజు సందర్భంగా శ్రీ కామేశ్వరి కళ్యాణ మండపంలో నేతల ప్రసంగాన్ని వీక్షించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌లో మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై మహానాడులో నాయకత్వం ఇచ్చిన విషయాన్ని దేశం కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చిందని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళ సాధికారతకు, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యానికి టిడిపి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, కూన బానోజీరావు, కూన ఆంజనేయులు, పప్పల కృష్ణారావు, బి.రామ్మోహన్‌రావు, బుడుమూరు సీతారాం, తాంద్ర హరి, హనుమంతు బాలకృష్ణ, అన్నెపు భాస్కరరావు, విశాఖపట్నంకు చెందిన బిల్డర్ రోనంకి నారాయణరావు, ఎండ అప్పలనాయుడు, ఎండ భీష్మ, జీడి ప్రసాద్, గురుగుబెల్లి నాగేశ్వరరావు, ఇంజరాపు విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మహనీయుడు : తవిటయ్య



ఇచ్ఛాపురం, మే 28 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మహనీయుడు అని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పత్రి తవిటయ్య అన్నారు. బస్టాండ్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. మహానాడును ఇచ్ఛాపురం మండలం మున్సిపాల్టీ పరిధిలో గల మూడు క్లస్టర్‌ల పరిధిలో నిర్వహించారు. మహానాడు గురువారం ఘనంగా ముగిసింది. పట్టణ పరిధిలో గల కృష్ణతేజ ఫంక్షన్ హాల్‌లో, మండల క్లస్టర్ పరిధిలో గల తేలుకుంచి, ఈదుపురం గ్రామాల్లో మండల అధ్యక్షులు, కార్యదర్శులు ఆధ్వర్యంలో రెండోరోజు జరిగిన మహానాడు పండుగ వాతావరణంలో ముగిసింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరావతిలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలోనే ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రరాష్ట్ర ప్రజలకు న్యాయం చేసేందుకు తమ అదినేత సీఎం చంద్రబాబునాయుడు అనేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారత కేవలం టీడీపీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ వక్తల ప్రసంగాలను డిజిటల్ తెరపై అంతా వీక్షించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి ఎన్ కోటి, సాలిన డిల్లీ, కాళ్ల దర్మారావు. ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్, కె జయదేవ్, నందికి జాని, కె.ధర్మరాజు, జన్నెల సంతు, ఊనా సంతు, గిన్ని చిన్న, శేఖర్, సంతోష్, ధర్మరాజు దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలు అరికట్టి, నీతివంతమైన పాలన అందించాలి

### ఏఐసిసి ఓబిసి జాతీయ కో ఆర్డినేటర్ డా.దువ్వాడ



పలాస, మే 28 ప్రభాతవార్త :

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో భూ కబ్జాలు అరికట్టి నీతివంతమైన పాలన అందించాలని ఏఐసీసీ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ డా. దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ వేరువేరుగా పంచాయితీలుగా ఉన్న కాలంలో మొదట నగర పంచాయతీగా, ఆ తరువాత మున్సిపాలిటీగా అవతరించి ఇప్పటి వరకు నాలుగు సార్లు మున్సిపల్ ఎన్నికలు జరిగాయని ఈ ప్రాంతంలో భూ కబ్జాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో 2000 సంవత్సరం నుండి రియల్ ఎస్టేట్ రంగంలో భూముల విలువ అమాంతంగా పెరగడంతో భూ ఆక్రమణలు..భూ కబ్జాలు మొదలయ్యాయని,ఏ ప్రభుత్వం వచ్చినా ఈ కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉందన్నారు. ఇది అన్ని ప్రభుత్వాల్లో, అన్ని పార్టీల్లో ఉన్న విషయమని అందరికీ తెలిసిన వారిపై చర్యలు శూన్యమని అన్నారు.గతంలో అనేక సంవత్సరాలుగా, అనేకసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, ఇలాగే కబ్జాల పరంపర కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అంగుళం భూమి కూడా మిగలదని, పర్యావరణానికి పెను సవాల్ ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో36 వార్డుల్లోనూ మంచి అభ్యర్థులను నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని,నేర చరిత్ర, భూ కబ్జాల చరిత్ర ఉన్న వారిని పక్కన పెట్టాలని రాజకీయ పార్టీలకు సూచించారు.

## పండగ వాతావరణంలో క్లస్టర్ మహానాడు

### నారాయణపురం ఆయుకట్టు చైర్మన్ సనపల



ఆమదాలవలస, మే 28 ప్రభాతవార్త:

మహానాడు అంటే తెలుగు తమ్ముళ్ల పండగ కార్యక్రమం అని, ఈ రెండవ రోజు మండలంలోని పసుపు సమయంలో ఈ మహానాడు వేడుకలను నిర్వహించుకోవడం మన అందరి అదృష్టమని నారాయణపురం ఆనగట్టు చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు అన్నారు. గురువారం మహానాడు రెండో రోజు కొర్లకోట శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సనపల ఢిల్లీశ్వరరావు మాట్లాడుతూ మహిళలు రాజకీయంగానే గాక అన్ని రంగాల్లోనూ తెలుగుదేశం పార్టీ మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్ అమలు చేయడంపై మహిళా శక్తి మహానాడు విజయవంతమైనట్లేనని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల పక్షాన నిలబడుతుందని అన్నారు. టిడిపి పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషిని గడపగడపకు తీసుకెళ్లవలసిన బాధ్యత ఇది కార్యకర్త పైన ఉందన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ పరిధిలో ఎసఎస్ ఎన్ కళ్యాణ మండపంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్ అధ్యక్షతన మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, కె.వి రాజ్యలక్ష్మి, కనితి విజయలక్ష్మి భాయి, నాగళ్ళ మురళీధర్, రెడ్డి రాంబాబు, కింజరాపు సుప్రియ, సిహెచ్ భారతి, జి.మురళీకృష్ణ, వండాన ఉదయ్ కుమార్, గోండు రమణమూర్తి, గోండు రవి, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, గౌరీపతి, గొర్ల సూర్యం, జి.లక్ష్మణరావు, శెట్టి పద్మావతి, నర్సింగరావు, చేపన సత్యరాజు, కోరుకొండ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజూ ఘనంగా మహానాడు





మెళియాపుట్టి, మే 28 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది జరిపే పసుపు పండగ మహానాడు కార్యక్రమం టీడీపీ జాతీయ అధ్యక్షుడు , సీఎం చంద్రబాబునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ,పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమాన్ని రెండవ రోజున క్లస్టర్ నెంబర్ 3 పడాల శ్రీను మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపిస్తూ ప్రతి గ్రామపంచాయతీ నుండి అత్యధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. అలాగే కార్యక్రమానికి హాజరై తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కుటుంబ సభ్యులకు భోజన వసతి ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు.

## ఘనంగా 2వ రోజు మహానాడు 2026



సంతకవిటి, మే 28 ప్రభాతవార్త :

సంతకవిటి మండలం సురవరం క్లస్టర్-10 మరియు తాలాడ క్లస్టర్-9 పరిధిలో నిర్వహించిన సంతకవిటి మండల వర్చువల్ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడు, ఎమ్మెల్యే సోదరుడు కోండ్రు జగదీష్ సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్ మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహానాడు వేడుకల సందర్భంగా కొల్ల అప్పలనాయుడు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులతో ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గట్టి రఘు బాబు, మొయ్య నారాయణప్పడు, యువ నాయకులు కొల్ల యశస్సు, మండల యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, తమ్మినేని సింహాచలం, క్లస్టర్ యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి పిలుపు



పలాస, మే 28 ప్రభాతవార్త :

పలాస నియోజకవర్గం పరిధిలోని అన్ని క్లస్టర్‌లలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమా లను నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల అప్పల నాయుడు, పలాస నియోజకవర్గ సమన్వయ కర్త వెంకన్న చౌదరితో కలిసి నియోజకవర్గంలో ప్రతీ క్లస్టర్‌ను సందర్శించి ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. మహానాడు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న తీరును అభినందించిన పరిశీలకులు, గ్రామ స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరసాడ, ఎంఎస్ పురం క్లస్టర్ మహానాడులో ఎమ్మెల్యే కోండ్రు

వంగర, మే 28 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు, రెండవ రోజు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో వంగర మండలంలో 2 క్లస్టర్ లలో మహానాడు సందడి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, కట్ చేసి అభిమానులకు స్వీట్లు తినిపించారు. ముందుగా అరసాడ , ఎమ్మెస్సార్ పురం, క్లస్టర్ 1,2 లో గల హైబ్రిడ్ మహానాడు వేడుకలో ఎమ్మెల్యే మాజీ మంత్రి, కోండ్రు. మురళీమోహన్ నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు,మహిళలకు, మహానాడు వేడుకలు సందర్భంగా వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసి వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోండ్రు జగదీష్, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు ఉపాధ్యక్షులు బెజ్జిపురం త్రినాధ, బొత్స వాసుదేవరావు నాయుడు, పైల వెంకటరమణ, ఎలకల దుర్గ బాబు, బెజ్జిపురం శ్రీనివాసరావు, బి.రవి, ఎం.గణపతి, గంగులు, వివిధ గ్రామ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,గురవాణ నారాయణ రావు, కిమిడి అశోక్ దూబ ధర్మారావు, దుప్పల పూడి శ్రీను,లచ్చుభుక్త కృష్ణమూర్తి, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల్లో క్రీడా నైపుణ్యం పెరగాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు



పలాస, మే 28 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా శ్రీకాకుళం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలాస వేదికగా నిర్వహిస్తున్న స్కేటింగ్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు క్రీడా కిట్లు మరియు ప్రోటీన్‌తో కూడిన బెల్లం చక్కీలు పంపిణీ చేశారు. స్థానిక పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు చేతుల మీదుగా స్కేటింగ్ క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారుల్లో క్రీడలు ఒక భాగంగా మారాలని, క్రీడల ద్వారా లభిస్తున్న అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా రోలర్ స్పోర్ట్స్ కార్యదర్శి బి.చంద్రావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని, కడపలోని స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం స్కేటింగ్ క్రీడాకారులకు క్రీడా కిట్‌లను అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ కోచ్ గోపాలకృష్ణ, క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు పలువురు పాల్గొన్నారు.



## దేశం నేతల పండగ మహానాడు

కంచిలి, మే 28 ప్రభాతవార్త :

టీడీపీ నాయకుల పండుగ మహానాడు కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు అన్నారు. గురువారం మహానాడు రెండోరోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు వందల మంది పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కోట్లాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకుల పండుగ కార్యక్రమం మహానాడు అని కొనియాడారు. క్లస్టర్ 7 కర్తలి గ్రామంలో కూడా మహానాడు కార్యక్రమం ఐటీడీపీ అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నేతలకు ఘనంగా సన్మానించారు. బంగారు కురయ్యతో పాటు మండలంలో గల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళి

రాజాం, మే 28, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు రెండవ రోజు హైబ్రిడ్ 'మహానాడు' వేడుకలు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో పది క్లస్టర్‌లలో సందడి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, భారీ కేక్ ను కోసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. కూటమి నాయ కులు కోండ్రు జగదీష్, బొత్స వాసుదేవరావు నాయుడు, నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణ రావు, సుమల వెంకట మన్మథరావు, పిన్నింటి మోహనరావు, కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, దుప్పల పూడి శ్రీను, లచ్చుభుక్త కృష్ణమూర్తి, ధనలక్ష్మీ, చల్లా భుజంగరావు,దుర్గబాబు, ఉరిటి సురేంద్ర , పిల్లా సత్యం నాయుడు , శాసపు రమేష్ కుమార్,ముగడ శ్రీను,కొండవీటి కోటి ,మరిపి జగన్, పెంకి సత్యం నాయుడు, శ్రీను, కిరణ్ రమణ, పొట్నూరు లక్ష్మణ, సోమశేఖర్, బలిమి ఉమా, బి.వెంకట రమణ, నాగార్జున, శ్రీను, తవుడు, శాసపు రాజేష్, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా ముగిసిన మహానాడు

సంతబొమ్మాళి, మే 28 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలం నౌపడ, బోరుభద్ర క్లస్టర్‌లలో ఆయా క్లస్టర్‌లు ఇన్‌చార్జీలు ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు హైబ్రిడ్ మహానాడు సభలు ఘనంగా నిర్వహించారు . ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిడిపి క్యాడర్ మండలంలో ఉన్న ప్రతి పంచాయతీ నుంచి ప్రజలు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనే విధంగా ముందు నుంచి తగిన సూచనలు చేశారు. రాజధాని నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు, ప్రముఖ రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రసంగాలు వీక్షించారు. రెండు చోట్ల జరిగిన మహనానాడు కార్యక్రమంకు ఉత్సాహంతో భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్



ఆమదాలవలస, మే 28 ప్రభాతవార్త:

పేదల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు నిలుస్తారని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మహానాడులో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కోసం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. అమరావతి తెలుగువారి ఆత్మగౌరవానికి ఆదర్శంగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# చెమటకు చుండ్రు తోడైతే..



కాలమేదైనా కొందరిలో చుండ్రు పలకరిస్తూనే ఉంటుంది. ఈ ఉక్కబోతకు అది తోడైతే చిరాకు మామూలుగా ఉండదు. మాడు పొడిబారడం, నూనెలు అతిగా విడుదలవ్వడం వల్లే కాదు.. కొన్నిసార్లు కొన్నిరకాల ఫంగస్‌లు కూడా కారణమవుతాయి. పోగొట్టుకోవాలా.. ఈ చిట్కాలు ప్రయత్నిస్తే సరి!

**యాపిల్ సెడార్ వినెగర్:** ఒక పాత్రలోకి పావుకప్పు చొప్పున నీరు, యాపిల్ సెడార్ వినెగర్ తీసుకోవాలి. తలస్నానం చేసిన తలకు ఆ మిశ్రమాన్ని పట్టించి, పావుగంట ఆరనివ్వాలి. తరవాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరిపోతుంది. దీనిలోని యాంటీ ఫంగల్ గుణాలు ఈస్ట్ వంటి ఫంగస్‌ల కారణంగా వచ్చే చుండ్రును చక్కగా అరికడతాయి.

**కలబంద :** ముఖానికి కాదు.. మాడుకీ ఇది తగినంత తేమను అందిస్తుంది. కలబంద గుజ్జును మెత్తగా మిక్సీ పట్టుకొని మాడు నుంచి కురుల వరకు పట్టిస్తే సరి. అరగంటయ్యాక గాఢత తక్కువున్న షాంపూతో కడగాలి. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రుకు చెక్ పెట్టేస్తాయి. కురులూ మృదువుగా మారి, నిగనిగలాడతాయి.

**టీ ట్రీ ఆయిల్:** ఈ నూనె చుండ్రునే కాదు.. దాని కారణంగా ఏర్పడే దద్దుర్లు, గాయాలనూ మాన్పుతుంది. పావుకప్పు కొబ్బరినూనెకు చిన్న స్పూను టీ ట్రీ ఆయిల్ కలపాలి. ఆపై ఆ మిశ్రమాన్ని మాడుకి పట్టించి, అయిదు నిమిషాలు మృదువుగా మర్దనా చేయాలి. రెండు గంటలయ్యాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. □

# చెత్తబుట్ట దుర్వాసన రాకుండా..



కిచెన్‌లో వంట చేసే క్రమంలో కాయగూరలు వ్యర్థాలు, పాత్రలు శుభ్రం చేసేటప్పుడు మిగిలిపోయిన పదార్థాలు చెత్తబుట్టలో పడేయడం మనకు అలవాటే! అయితే ఇలా రోజంతా పోగైన వ్యర్థాలతో అందులో నుంచి దుర్వాసన వెలువడుతుంది. ఈ వాసన వంటగదిలోనూ విస్తరిస్తుంది. అలాగే ఒక్కోసారి చెత్తడబ్బాను శుభ్రం చేసినా ఆ వాసన పోదు. ఇలాంటప్పుడు కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే కిచెన్‌లో చెత్తబుట్టను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చు. చెత్త తొలగించిన ప్రతిసారీ చెత్తబుట్టను కడగడం చాలామందికి అలవాటు. అయితే ఆపై డబ్బా అడుగున పేపర్ లేక కవర్ వేస్తుంటాం. ఇవి వేసే ముందు కాస్త బేకింగ్ సోడా చల్లితే అందులో నుంచి దుర్వాసన రాకుండా ఉంటుంది. కొంతమంది తడి చెత్త పొడి చెత్త ఒకే చెత్తడబ్బాలో వేస్తుంటారు. ఈ రెండూ కలిసి ఒక రకమైన దుర్వాసన వెలువడుతుంది. కాబట్టి తడి చెత్త పొడి చెత్త వేర్వేరు డబ్బాల్లో వేయడం మంచిది. అలాగే తడి చెత్త వేసేటప్పుడు చెత్త డబ్బా అడుగున మందపాటి పేపర్ వేయడం వల్ల తేమను ఆ పేపర్ పీల్చుకుంటుంది. లేదంటే తమేతో కూడిన వ్యర్థాల్ని ఒక పేపర్‌లో మడిచి డస్ట్‌బిన్‌లో పడేసినా ఫలితం ఉంటుంది. తడి చెత్త కోసం కిచెన్ లోపల కాకుండా బయట ఒక డస్ట్‌బిన్ ఏర్పాటుచేసు కోవడం మంచిది. ఇందులో తడిచెత్త, మాంసం తెచ్చిన కవర్లు.. వంటివి పడేస్తే వంటగదిలో దుర్వాసన రాకుండా జాగ్రత్త పడచ్చు. కాఫీ గింజలకు దుర్వాసనను పీల్చుకునే గుణం ఉంది. కాబట్టి చెత్తబుట్ట అమర్చుకునే క్యాబినెట్ మూలతో కాఫీ గింజలతో నింపిన బౌల్‌ని ఉంచితే ఫలితం ఉంటుంది. .చెత్తను తొల గించిన ప్రతిసారీ డబ్బాను యాంటీ బ్యాక్టీరియల్ స్ప్రే, బ్లీచ్, వెనిగర్, డిస్-ఇన్ఫెక్టెంట్ ద్రావణాలతో శుభ్రం చేయాలి. ఆపై కాసేపు చెత్తడబ్బాను ఎండలో ఆరబెడితే ఇందులో ఏవైనా క్రిములుండే నశిస్తాయి. . పిల్లలు, కుక్కల్ని పెంచుకునే వారి ఇళ్లలో క్యాట్ లిట్టర్స్ (పెట్ బెడ్డింగ్ మెటీరియల్) ఉంటాయి. ఈ మట్టిని కొద్దిగా తీసుకొని చెత్తడబ్బా అడుగున వేసినా దుర్వాసన వెలువడకుండా జాగ్రత్తపడచ్చుట. నిమ్మకాయల్ని స్లైసుల్లా కట్ చేసి చెత్తడబ్బా అడుగున వేయాలి. నిమ్మ సహజ సిద్ధమైన క్లీనింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. దీనివల్ల కూడా అందులో నుంచి దుర్వాసన వెలువడకుండా ఉంటుంది. □

# బంధానికి మూల స్తంభం ప్రేమ



ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి అడుగులు పెడుతుంటాం. ఈ ప్రేమ దీర్ఘకాలం కొనసాగాలంటే దంపతులు ఇరువురూపదేపదే ప్రేమలో పడాలంటున్నాయి అధ్యయనాలు. ప్రేమ ఉంది కదా అందుకే కదా కలిసి ఉంటున్నాం అనుకుంటున్నారా? కానీ బంధం బలపడాలంటేఇద్దరి మధ్యా ప్రేమ మూలస్తంభంగా ఉండాలి.

**కమ్యూనికేషన్..** భార్యాభర్తల మధ్య కమ్యూనికేషన్ ప్రాణ వాయువు లాంటిది. ఇది లేకుండా జీవించడం ఎంత కష్టమో, దాంపత్యంలో భావ వ్యక్తీకరణ లేకపోతే బంధం బీటలు వారుతుంది. ఇలా కాకూడదంటే భాగస్వామి ఆలోచనలనూ, భావాలనూ స్వేచ్ఛగా వ్యక్తరిచేలా మనం మసలుకోవాలి. మా వారంటే నాకు చాలా ఇష్టం, గౌరవం ఉందంటే సరిపోదు. ఎప్పుడైనా ఆతనితో చెప్పారా! బంధంలో ఏ విషయాన్ని అయినా స్వేచ్ఛగా పంచుకున్నప్పుడు మాత్రమే దాంపత్య జీవితం కలకాలం సాఫీగా సాగుతుంది. అంతేకాదు ఈ రోజు వంట బాగుం దనో, లేక ఎందుకు అలసటగా కనిపిస్తు న్నావ్ ఏమైంది అనే చిన్న పలకరింపు ఆమెకెంతో ఊరటనిస్తుంది.

**తగ్గి చూడండి..** ఆలుమగలన్నాక చిన్నాచితకా గొడవలు రావడం సహజమే. ఆ సమయంలో ఎవరో ఒకరు మౌనం పాటిస్తే గొడవలు తగ్గుతాయి. అంత మాత్రం చేత మీరు తప్పు చేసినట్లు కాదు. ఇలా చేయడం వల్ల గొడవ తీవ్రత తగ్గుతుంది. దీని వల్ల ఇద్దరి మధ్యా దూరం పెరగుతుంది. కోపం తగ్గాక మీరు ఆవేశంలో ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు, మాట్లాడే తీరు మార్చుకోమని సున్నితంగా చెప్పాలి. ఈ సూత్రం దంపతులు ఇద్దరికీ వర్తిస్తుంది మరి.

**రాజీపడటం..** ఎంత ప్రేమిస్తే ఏం ప్రయోజనం.. రాజీపడే మనస్తత్వం లేకపోతే అదంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. బంధంలో ముందుకు సాగాలంటే సానుభూతి, అవగాహన, క్షమాపణలు చెప్పడం.. అలవరచుకోవాలి. ప్రస్తుత కాలంలో ఎక్కువ యువజంటలు ఈ కారణాలవల్లే విడాకుల వరకు వెళుతున్నారని అధ్యయనాలు చెబుతు న్నాయ. క్షమాపణ లేని చోటప్రేమ నిలవదు అంటున్నారు నిపుణులు.

**సమన్వయం..** దాంపత్యంలో వృత్తిగత, వ్యక్తిగతి జీవితాన్ని సమనవ్వయం చేసుకోగలిగితేనే మూడుపువ్వులూ ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఆఫీసూ, ఇంటి పనులకు పరిమితులు గీసుకోవాలి. ఆఫీసువేళల్లో ఇంటిపనినీ, ఇంటి దగ్గర ఆఫీసు పనులను చేయకూడదు. ఇలా చేయడం వల్ల కుటుంబంతో గడిపే నాణ్యమైన సమయం దెబ్బ తింటుంది. ఈ నాలుగు సూత్రాలను భాగస్వాములు ఇరువురూ అనుసరించి నప్పుడు బంధం మరింత బలంగా బలపడుతుంది. ఇక అపార్థాలకు తావుండదు. □

# పుష్పక విమానం

పుష్పక విమానం అంటే ఇంద్రాది దేవతలు ఆకాశంలో విహరించేది అని మన అందరికీ తెలుసు. అయితే ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత గురించి తెలుసుకుందాం. ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత ఏమిటి అంటే ఈ పుష్పక విమానం మొదట్లో కుబేరుడు వద్ద ఉండేది. లంకలో మొదట్లో నివసించిన కుబేరుడిని చూసి ఓర్వలేక రాక్షస జాతి నిలయం లంకా నగరం అధినేత రావణాసురుడు లంక నుండి కుబేరుణ్ణి వెళ్లగొట్టాడు. అంతే గాకుండా అతని వద్ద వున్న పుష్పక విమానం సైతం బలవంతంగా తీసుకున్నాడు. అప్పుడు పుష్పక విమానం రావణుడికి శాపం పెట్టిందట. రావణా! విర్ర వీగకు ఈ వాహనం కుబేరుడుది అతని వద్ద బలవంతంగా తీసుకున్నావు నాలుగు అక్షరాల కుబేరుడు కరుణామయుడు అదే నాలుగు అక్షరాల శ్రీ రాముడి చేతిలో నీ చావు తప్పదు. జాగ్రత్త అని సాక్షాత్తు పుష్పక విమానం అయినా నా కాలి కింద నలిగి పోవాల్సిందే. అన్నాడు రావణుడు.. అలా కొద్దిరోజులకు రావణ సంహారంలో శ్రీరాముడు చేతిలో కుప్ప కూలి పోయాడు దుష్టుడైన రావణుడు. అనంతరం శ్రీ రామపట్టాభిషేకం తదుపరి విభీషణుడు సహాయంతో తిరిగి పుష్పక విమానం కుబేరుడికే. అప్పగించాడు శ్రీ రాముడు. ఈ పుష్పక విమానం దేవతలకే పరిమితం అయింది. □

# మెక్కల పోషణ కోసం



మొక్కల ఆరోగ్యం కోసం ఎన్నెన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. పిండి నల్లి సహా కొన్ని కీటకాలు ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. వాటికి ఈ సహజ పురుగుమందులతో చెక్ పెట్టేయండి. రెండు మగ్గుల నీటికి మూడు గుప్పెళ్ల వేపాకు చేర్చి మరిగించాలి. నీళ్లు సగమయ్యాక దించేయాలి. ఇప్పుడు 4-5 వెల్లుల్లి రెబ్బలను మెత్తగా దంచి, వేపాకు నీటికి చేర్చాలి. స్ప్రే బాటిల్‌లో సగం చొప్పున మామూలు నీళ్లు, వేప మిశ్రమాన్ని తీసుకొని దానికి స్పూను చొప్పున రిఫైన్డ్ ఆయిల్, లిక్విడ్ డిస్‌వాష్ చేర్చి బాగా కలపాలి. దీన్ని మొక్కలపై వారానికి రెండుసార్లు పిచికారీ చేస్తే సరి. లీటరు నీటికి స్పూను లిక్విడ్ డిష్‌వాష్ లేదా షాంపూ చేర్చాలి. ఈ మిశ్రమాన్ని మొక్కలపై చల్లినా కీటకాల బెడద తగ్గుతుంది. అయితే పురుగులు మదలైన తొలిదశలోనే ఇది బాగా పనిచేస్తుంది. చిన్న అల్లం ముక్క, నాలుగు వెల్లుల్లి రెబ్బలు, ఒక పచ్చిమిర్చి మెత్తగా దంచు కోవాలి. ఈ మిశ్రమాన్ని లీటరున్నర నీటికి చేర్చి రోజంతా వదిలేయాలి. తరవాత నీటిని వడకట్టి మొక్క లకు పురుగుల మందులా వాడుకోవచ్చు. ఇదీ మంచి కీటక నాశినే అయితే.. పురుగుల మందుల పిచికారీని సాయంత్రం లేదా రాత్రివేళల్లోనే చేయాలి. అప్పుడే ప్రభావవంతంగా పనిచేస్తుంది. □

# కాజూ పనీర్ బుర్జీ



**కావలసిన పదార్థాలు:** పాలు: అర లీటర్ జీడిపప్పు: అరకప్పు నిమ్మకాయ: అర ముక్క ఉల్లిగడ్డలు: రెండుకొత్తిమీర తరుగు: అర కప్పుపుదీనా: గుప్పెడు ఆకులుటమాటాలు: రెండు నూనె: రెండు టేబుల్ స్పూన్లు శనగపిండి: ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర: ఒక టీ స్పూనుఅల్లం వెల్లుల్లి ముద్ద: అర టీ స్పూను ఉప్పు: తగినంత

**తయారు చేసే విధానం:**ముందుగా పాలను కాగబెట్టుకుని అందులో కొద్దిగా నిమ్మరసం పిండాలి. దాంతో పాలు విరిగిపోతాయి. అందులోని నీళ్లను పూర్తిగా పిండేసి.. పనీర్‌ను పక్కన పెట్టుకోవాలి. ఉల్లిగడ్డలు, టమాటాలు, పుదీనా, కొత్తిమీరను సన్నగా తరుక్కోవాలి. పొయ్యి మీద బాణలి పెట్టి, అందులో నూనె వేసి.. జీడిపప్పును వేయించుకొని పక్కన పెట్టుకోవాలి. అదే నూనెలో జీలకర్ర వేసి, వేగాక ఉల్లిగడ్డలు కూడా వేసి ఎర్రగా వేయించుకోవాలి. తర్వాత అల్లం వెల్లుల్లి ముద్దను కలపాలి. తరిగిన టమాటాలు వేసి, కాస్త మగ్గనివ్వాలి.అందులో పనీర్ విరుగును కూడా కలపాలి. సరిపడా ఉప్పు వేసి, కాసేపు మూతపెట్టి ఉంచాలి. ఒక కప్పులో శనగపిండి తీసుకుని, అందులో కొద్దిగా నీళ్లు పోసి జారుగా కలుపుకోవాలి. శనగపిండి మిశ్రమాన్ని బాణట్లోని కూరలో చుట్టూ తిప్పుతూ ఒంపుకోవాలి. కాస్త ఉడికాక ఆ మిశ్రమం దగ్గరగా అవుతుంది. అప్పుడు కొత్తిమీర, పుదీనా కూడా వేసి.. ఒక నిమిషం తర్వాత స్టవ్ ఆపేస్తే.. ఇన్‌స్టంట్ కాజూ పనీర్ బుర్జీ సిద్ధమైనట్టే! □



# 'మిస్టర్ మిడిల్ క్లాస్' కనెక్ట్ అయ్యే సినిమా



శ్రీకాంత్, లయ హీరో హీరోయిన్స్‌గా నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు జి. నాగేశ్వర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్టై నర్ మిస్టర్ మిడిల్ క్లాస్. జీకే సిఎన్ నిర్మిస్తున్న ఈ చిత్రం టీజర్‌ని ఈ రోజు లాంచ్ చేశారు. ప్రముఖ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. డైరెక్టర్ కృష్ణారెడ్డి రెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డికి థాంక్స్. చాలా రోజుల తర్వాత హీరోగా నా సినిమా టీజర్ లాంచ్‌కు రావడం ఆనందంగా వుంది. చాలా కాలం తర్వాత అలాంటి చక్కని సినిమా చేయడం ఎంతో ఆనందంగా ఉంది. హీరోయిన్ లయ మాట్లాడుతూ: ఈ సినిమా చేస్తుంటే ఇంట్లో వాళ్లతో కలిసి పనిచేస్తున్నట్టుగా అనిపించింది. దర్శకుడు జి. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ: కృష్ణారెడ్డి గారికి జీవితాంతం రుణపడి ఉంటాను. ఆయన దగ్గరే నేను అన్నీ నేర్చుకున్నాను. ఆయన లేకపోతే నేను దర్శకుడిగా ఎదిగేవాడిని కాదు. శ్రీకాంత్ గారికి ఇది ఒక గొప్ప కమ్‌బ్యాక్ సినిమా అవుతుంది. నిర్మాత చందూ మాట్లాడుతూ: నాగేశ్వర్‌రెడ్డి కథ చెప్పగానే మాకు చాలా నచ్చింది. చాలా ఫ్రెండ్లీగా, పాజిటివ్ వాతావరణం లో ఈ సినిమాను పూర్తి చేశాం. దర్శకుడు ఎస్.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ: . నాగేశ్వర్ రెడ్డి ఈ సినిమాతో పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. నిర్మాత కె. అచ్చిరెడ్డి మాట్లాడుతూ: నాగేశ్వర్ రెడ్డి మా కుటుంబ సభ్యుడు లాంటి వ్యక్తి. ఆయన అసోసియేట్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడే భవిష్యత్తులో దర్శకుడు అవుతాడని మేము అనుకున్నాం.సంగీత దర్శకుడు సాయి కార్తీక్ మాట్లాడుతూ: ఒకవేళ దేవుడు ప్రత్యక్షమైతే మనం ఏమి కోరుకుంటామనే ఆసక్తికరమైన అంశం ఈ సినిమాలో ఉంటుంది.

# 'విశ్వనాథ్ & సన్స్' ఆగస్టు 14న విడుదల



సూర్య - వెంకీ అట్లూరి కలయికలో రూపొందు తోన్న 'విశ్వనాథ్ & సన్స్ చిత్రం ఈ స్వాతంత్ర్య దినోత్సవ వారాంతంలో ఒక అద్భుత మైన కుటుంబ వినోదాన్ని అందించడానికి ప్రేక్షకుల ముందుకు రానుంది.సూర్య అభిమానుల తో పాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యామిలీ డ్రామా"విశ్వనాథ్ సన్స్ ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 14న ఘనంగా థియేటర్లలో విడుదల కానుంది. బ్లాక్‌బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. టీజర్, టైటిల్ ప్రకటన వెలువడినప్పటి నుంచే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచ నాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా చిన్నారితో కలిసి సూర్య కనిపిం చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు ఆయన వింటేజ్ చార్మ్‌ను గుర్తు చేస్తూ కుటుంబ ప్రేక్షకులను తక్షణమే ఆకట్టుకు న్నాయి. 'సార్/వాథి', 'లక్కీ భాస్కర్+ వంటి వరుస విజయ వంతమైన చిత్రాలను అందించిన దర్శకుడు వెంకీ అట్లూరి, మరోసారి బలమైన కుటుంబ విలువలు, హృద్యమైన కథనం కలిగిన ఒక ఫీల్ గుడ్ ఎమోషనల్ ఎంటర్ టైనర్‌ను అందించబోతు న్నారు.ఈ చిత్రంలో మమితా బైజు, రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరి స్తున్నారు. తమిళనాడులో ఈ చిత్రాన్ని థింక్ స్టూడియోస్ విడుదల చేయ నుండగా, రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

# 'అప్ని హద్ద్ సే' చిత్రంలోని 'తేరా హీ కరమ్ తేరా సహారా చాహియే' మ్యూజికల్ సెన్సేషన్



'అప్ని హద్ద్ సే' చిత్రంలోని పాటకు లభిస్తున్న విశేష స్పందనను చిత్ర హీరో నజీర్ సినిమా మరియు సాంగ్ విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఈ చిత్రంలోని 'తేరా హీ కరమ్ తేరా సహారా చాహియే' అనే పాట సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టు కుంటోంది. కేవలం 3 మిలి యన్ల రీచ్‌తో మొదలైన ఈ పాట, ప్రస్తుతం ప్రేక్షకుల అమితమైన ఆదరణతో ఏకంగా 6 మిలియన్ మైలురాయిని చేరువలో ఉంది. ఈ పాట సోషల్ మీడియా లోనూ, మ్యూజిక్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ ట్రెండింగ్‌లో ఉంటూ సంగీత ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ కార్యక్రమంలో ఎడిటర్ జమీర్ షేక్ మాట్లాడుతూ, పాట నిర్మాణంలోని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ: ఒక పాటను ఎడిట్ చేయడంలో భావోద్వేగమే ప్రధానమైనది. సంగీతానికి మరియు లిరిక్స్‌కు తగినట్లుగా విజువల్స్‌ను పర్ఫెక్ట్‌గా మ్యాచ్ చేయడానికి నేను మూడు వేర్వేరు వెర్షన్‌లపై పనిచేశాను. గీత రచయిత నజీర్ సాహిత్యం, నటీనటుల అభినయం, మా టీమ్ సమన్వయం వల్లే ఈ పాట ఇంతటి ఘనవిజయాన్ని అందుకుంది. ఈ గొప్ప అవకాశం కల్పించిన 'లూమినస్ ఎంటర్‌టైన్‌మెంట్స్' వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు," అని తెలిపారు. ప్రేక్ష కులు తమ పాటకు అందిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పాట సాగుతున్న వేగం చూస్తుంటే, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులను సృష్టిస్తుందని చిత్ర యూనిట్ నమ్మకం వ్యక్తం చేసింది.

# జూన్ 14న శిల్పకళా వేదికలో శోభన నృత్య ప్రదర్శన



కళా, సాంస్కృతిక రంగాలకు కేంద్రంగా నిలిచిన హైదరాబాద్ నగరం మరో అద్భుతమైన సాంస్కృతిక వేడుకకు సిద్ధమవుతోంది. ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభన తన అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన నృత్య ప్రదర్శన 'భావ్ (BHAV)'ను హైదరాబాద్ ప్రేక్షకుల ముందుకు తీసుకురాను న్నారు.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని వేదం ఆర్ట్ ఆధ్వర్యంలో సంగీతం, నృత్యం, థియేటర్ మరియు లైవ్ ఎంటర్ టైన్‌మెంట్ రంగాల్లో అత్యున్నత కళాత్మక అనుభూతులను అందిస్తూ" ఆర్ట్ విత్ ఔట్ బౌండరీస్" అనే భావనతో ముందుకు సాగుతున్న వేదం ఆర్ట్ హైదరాబాద్ ప్రేక్షకు లకు విశిష్టమైన శాస్త్రీయ నృత్య అన ుభూతిని అందించనుంది.ఈ గ్రాండ్ ప్రద ర్శన 2026 జూన్ 14వ తేదీ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరగనుంది.శోభనా స్వయంగా రూపకల్పన చేసి దర్శకత్వం వహించిన 'భావ్' భారతీయ సాంప్ర దాయ నృత్య సౌందర్యాన్ని ఆధునిక స్టేజ్ ప్రెజెంటేషన్, సంగీతం, కథనం, లయతో సమ్మిళితం చేసిన అద్భుత కళారూపం. భారతదేశంలోని అత్యుత్తమ శాస్త్రీయ నర్తకుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన శోభనా, Ensemble' బృందంతో కలిసి తన అద్భుత నృత్య విన్యాసాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయను న్నారు. టికెట్లు బుక్ మై షోలో అందుబాటులో ఉన్నాయి. భారతీయ సాంస్క ృతిక వార సత్వాన్ని ప్రతిబింబించే ఈ అద్భుత నృత్య ప్రదర్శన 'భావ్' ఈ ఏడాది హైదరాబాద్‌లో జరగనున్న అత్యంత విశిష్టమైన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుంది.

# 'ఒక్క అడుగు' చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్..



సిరి క్రియేషన్స్ బ్యానర్ పై శేఖర్ మోడల్ రచనా దర్శకత్వంలో తానే కథానాయకుడిగా నటిస్తూ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం "ఒక్క అడుగు". సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించ నున్న ఈ చిత్రానికి సతీష్ ముత్యాల సినిమాటోగ్రఫీ చేయగా రాఘువేందర్ ఎడిటింగ్ చేస్తున్నాను. ఈ సందర్భంగా నటుడు మురళి మాట్లా డుతూ... 'ఒక టీచర్‌గా దర్శకుడు శేఖర్‌కి ఉన్న కమాండ్ చాలా ఆశ్చర్యపరిచింది. సత్య మాస్టర్ మాట్లాడుతూ... "ఎటువంటి సినిమాకి అయిన పెద్ద వారి ఆశీర్వాదం ఉండాలి. ఎంవి రఘు మాట్లాడుతూ... "ఈ ఒక్క అడుగు సినిమాకు అన్ని విధాలుగా మంచి జరగాలని, సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. నిర్మాత పద్మిని నాగులపల్లి గారు మాట్లాడుతూ... "ఒక సినిమాకు రచయితగా, దర్శక నిర్మాతగా, నటుడిగా రానున్న శేఖర్ మోడల్ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ... "ఒక వ్యక్తి సినిమా చేయడానికి ఎన్నో ఇబ్బందులు వస్తాయి. అటువంటిది ఒక సినిమాకు అన్ని తానై ఒక్క అడుగు సినిమాను చేయడం చాలా పెద్ద విషయం.

# ఇద్దరు స్టార్ హీరోయిన్స్‌తో 'ఆల్ఫా'



ఇద్దరు స్టార్ హీరోయిన్స్‌తో 'ఆల్ఫా' వంటి భారీ యాక్షన్ ఫిల్మ్‌ను ఇండియాలో తీయడం నిజంగా అద్భుతం!.. ఆలియాభట్‌తో పోటాపోటీగా యాక్షన్ సన్నివేశాలు చేయడం చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది యాక్షన్ స్టార్ బాబీ డియోల్ ..యశ్‌రాజ్ ఫిల్మ్ రూపొందిస్తోన్న భారీ యాక్షన్ మూవీ"ఆల్ఫా లో నటించటం చాలా సరదాగా అనిపించిం దని అంటున్నారు బాలీవుడ్ యాక్షన్ స్టార్ బాబీ డియోల్. వ్యక్తులను చంపటానికి శిక్షణ ఇచ్చి పెంచి పెద్ద చేసిన ఓ హంతకురాలి కథతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మరో హీరోయిన్ శర్వారి కూడా నటిస్తోంది. ఈ సందర్భంగా బాబీ డియోల్ మాట్లాడుతూ నాకు రణ్‌భీర్ కపూర్, ఆలియాభట్ అంటే చాలా ఇష్టం. వాళ్లిద్దరితో కలిసి పని చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటుండే వాడిని. రణ్‌భీర్‌కపూర్‌తో అనిమల్ సినిమా చేశాను. ఇప్పుడు ఆలియా భట్‌తో ఆల్ఫా సినిమా చేస్తున్నాను. ఆలియా భట్ యాక్షన్ సన్నివేశాల్లో నటించిన తీరు.. అందుకు ఆమె సన్నద్ధమైన తీరు నన్నెంతగా ఆకట్టుకుంది.. నిర్మాత ఆదిత్య చోప్రా, నిర్మాత శివ్ రవాలికి యాక్షన్ సన్నివేశాలు రా అండ్ రియల్‌గా కనిపించా లంటే ఎలా చేయాలనే దానిపై పూర్తి క్లారిటీ ఉంది. 'ఆల్ఫా' మూవీని గ్లోబల్ హిట్ సిరీస్ రైల్వే మెన్ ఫేమ్ శివ్ రవాలి తెరకెక్కిస్తు న్నారు. అనీల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జూలై 10న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది.

29vzm15:29vzm15.qxd 28-05-2026 22:44 Page 1



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట,మే28,ప్రభాతవార్త:

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు ఎస్.కోటలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించా రు. ముందుగా దేవి జంక్షన్ లోని ఆటో స్టాండ్ వద్ద ఉన్న అన్నగారి విగ్రహానికి ఎమ్మెల్యే కోళ్ల పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పరిపాలన సాగించారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు నేటికీ పేదల గుండెల్లో నిలిచిపోయాయన్నారు.ఎన్టీఆర్ వేసిన అడుగుజాడల్లోనే నడుస్తూ సీఎం చంద్రబాబు పరిపాలన అందిస్తున్నారని తెలిపారు.ఇక నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి,సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని ఆమె హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుప్రజల గుండెచప్పుడు ఎన్.టి.ఆర్ : టౌన్ ప్రెసిడెంట్

సాలూరు, మే28 ప్రభాతవార్త :



సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ నిరంతరం ప్రజల శ్రేయస్సుకై పరితపించిన మహ నాయకుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ పట్టణ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి)స్పష్టం చేసారు.ఈ మేరకు గురువారం స్వర్గీయ ఎన్.టి.ఆర్.103 వ జయంతి సంద ర్భంగా టీడీపీ శ్రేణులతో కలిసి చిట్టీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలసి ఘన నివాళులు అర్పించా రు. అనంతరం మాట్లాడుతు తెలుగు చలనచిత్ర పరిశ్రమలు దిగ్గజనటుడిగా, తెలుగుదేశం పార్టీవ్యవస్థా పకుడిగా,మాజీ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని క్లారిటీ ఇచ్చారు. టీడీపీ నాయకులు వైకుంఠం. హర్షవర్ధన్, అక్యానఅప్పారావు, డబ్బికృష్ణ, నైన శ్రీను, నీలం సన్నీ పాల్గొన్నారు.

## వేపాడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

వేపాడ, మే 28 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం మండల కేంద్ర మైన వేపాడ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నగారికి ఘన నివాళులర్పించారు.మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వేపాడ మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గొంప వెంకటరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.రాజకీయాల్లో విలువలు, ప్రజాసేవలో నిబద్ధత, నాయకత్వంలో ధైర్యసాహసాలు ఎన్టీఆర్‌ను చిరస్మరణీయ నాయకుడిగా నిలబెట్టాయని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి గుమ్మడి భారతి,మండల పార్టీ ఉప అధ్యక్షులు పోతల వెంకటరమణ,బానాది ఎంపిటిసి గొంప తులసి, జి జగన్నాథం నాయుడు, నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు డెక్క ఈశ్వరరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు గుంటుపల్లి దేముదునాయుడు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి కార్యకర్తలు,యువనేతలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



విజయనగరం, మే 28: ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్.టిఆర్ జయంతి పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆయన చిత్రమతానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్.టి.ఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డి.ఆర్. ఓ సత్తిబాబు, సెట్విజ్ సి.ఈ. ఓ విశ్వేశ్వర రావు, కలెక్టరేట్ ఏ. ఓ దేవ్ ప్రసాద్, మహిళలు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ (సర్)కు సిద్ధమైన బిఎల్ఓ కిట్లు

విజయనగరం, మే 28, ప్రభాతవార్త:



సర్ కార్యక్రమం లో భాగంగా బి.ఎల్. ఓ లకు అందజేసే కిట్లను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి గురువారం తన ఛాంబర్లో పరిశీలించారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ లో భాగంగా బి.ఎల్. ఓ లు ఇంటింటికీ సందర్శించడానికి అవసరమగు కి ట్లను అందజేస్తారు. ఆ కిట్లలో స్టేషనరీ సామాగ్రితో పాటు గొడుగు, వాటర్ బాటిల్ కూడా ఒక బాగ్ లో పెట్టి అందజేయనున్నారు. జిల్లాలోని 1847 మంది బి.ఎల్. ఓ లకు శుక్రవారం నుండి పంపిణీ చేయాలని కలెక్టర్ డి.ఆర్. ఓ కు సూచించారు.

## తెలుగు ప్రజల అభ్యున్నతే టిడిపి ధ్యేయం



### ఏపీ మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు

భోగాపురం, మే 28, ప్రభాతవార్త :

తెలుగుజాతి ప్రగతి, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఏపీ మార్క్ఫెడ్ ఛైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పోలిపల్లి గ్రామంలో టిడిపి క్లస్టర్ 9 మినీ మహానాడు కార్యక్రమంలో భాగంగా గురువారం టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత బంగారు రాజు ఎన్టీఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బంగారు రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఏడాదికి ఒక్కసారి అంగరంగ వైభవంగా ఆత్మీయ వాతావరణంలో మహానాడు ను జరుపుకోవడం మనకు ఆనవాయితీ గా వస్తున్నదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే కార్యకర్తలకు అండ, ఓ క్రమశిక్షణ, త్యాగం, బలం సంస్థాగత స్ఫూర్తికి ప్రతిబింబం అని అభివర్ణించారు.నియోజకవర్గంలో ఉన్న 10 క్లస్టర్ల నందు ఘనంగా రెండోవ రోజు మహానాడు వేడుకలను నిర్వహించడం జరిగిందని అని అన్నారు. మాజీ మంత్రి వర్యులు పతివాడ నారాయణస్వామి నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ ,క్లస్టర్ ఇంచార్జ్ దాసరి అప్పలస్వామి , కో ఇంచార్జి కోరాడ తాతారావు , పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చలువతోనే ప్రజలకు రాజకీయ చైతన్యం

### టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్

నెల్లిమర్ల, మే 28, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజలకు రాజకీయ చైతన్యం నేర్పింది నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నాయకులు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు సువాడ రవిశంకర్ అన్నారు, సువాడ రవి శేఖర్ ఆధ్వర్యంలో నెల్లిమర్లలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్థానిక రామ తీర్థం జంక్షన్లోని ఎన్టిఆర్ నిలువెత్తు విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మినీ మహానాడు కార్యక్రమాలు జరుగుతున్న నెల్లిమర్ల, రామతీర్థం, కొండవెలగాడ ప్రాంతాల్లో పర్యటించి ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమంలో రవిశేఖర్ మాట్లాడారు. రాజకీయరంగంలో ఎన్టీఆర్ కొత్త వరవడి సృష్టించారన్నారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ తో పాటు పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, గేదెల గాయత్రి, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), అవనాపు సత్యనారాయణ, తాడ్డి సత్యనారాయణ, దంతులూరి అజయ్‌బాబు, బొంతు వెంకటరమణ, ఆల్తి శ్రీనివాస రావు, కోటపాటి తిరుపతిరావు, మొయిద సత్యనారాయణ (శ్రీను ), పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, రెడ్డి వేణు, వానపల్లి వీరభద్ర రావు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, నల్లి శేఖర్, జమ్ము వెంకటరమణ,నల్లి వెంకటరమణ, లెంక హైమావతి, కాళ్ల సత్యవతి, చందక గౌరీ, కింతాడ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానాడు రెండో రోజు వేడుకలు

కొత్తవలస, మే 28 (ప్రభాతవార్త ):



కొత్తవలసలో మహానాడు రెండో రోజు వేడు కలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని నియోజక వర్గంలోని మొత్తం 10 క్లస్టర్లలో పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాయి. ఇందులో భాగంగా కొత్తవలస మండలం తుమ్మికాపల్లి వద్ద ఉన్న రాంసాయి ఫంక్షన్ హాల్‌లో, చింతలపాలెంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ముఖ్య అతిథిగా విచ్చేశారు, సింహాచలం ట్రస్టు బోర్డు సభ్యులు మాకెన సీతారామ్ పాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన మహానాడు వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రత్నాజీ , ఇతర ముఖ్య నాయకులు కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## తెలుగు జాతి మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

### రామభద్రపురంలో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు



రామభద్రపురం, మే 28, ప్రభాత వార్త :

తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మాజీరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణపా అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతల రామకృష్ణమాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడు కరణం విజయ భాస్కర్ రావు క్లస్టర్ మాజీ ఇన్చార్జివసంతల సన్యాసినాయుడు. చింతల చిన్నమ్మ తల్లి కోట సిర్లం సర్పంచ్ తాడి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు సిరిపురం కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

## గతంలో కలివిడిగా .. ఇప్పుడు విడివిడిగా

### ఎస్.కోట టీడీపీలో అంతర్యుద్ధం.. ఇప్పటికే మూడు వర్గాలు

శృంగవరపుకోట,మే28,ప్రభాతవార్త:



ఎస్.కోట నియోజకవర్గ టీడీపీలో అంతర్యుద్ధం జరుగు తున్న సంగతి అందరికీ తెలిసిందే.ఇప్పటికే మూడు వర్గాలతో టీడీపీ సతమతమవుతున్నట్లు సమాచారం.ఇక గురువారం జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో రెండు వర్గాలు మధ్య వర్గ పోరు మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది.గత ఏడాది క్రితం ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే కోళ్ల,రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి కలిసి కలివిడిగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సంగతి అందరికీ తెలిసిందే.మరి రానురాను వీరిద్దరి మధ్య వర్గ పోరు ఏలా ఏర్పడిందో తెలియని పరిస్థితి.ఈవిధంగా ఈఏడాది జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఇద్దరి మధ్య వర్గ పోరు మరి ముదిరి పాకాన పడినట్లు తెలుస్తోంది.ఎవరికి వారే ఎమునా తీరన్నట్లు ఎస్.కోటలో ఎన్టీఆర్ విగ్రహానికి కోళ్ల,సుధారాణిలు విడివిడిగా వెళ్లి పూలమాలలు వేశారంటే వీరిద్దరి మధ్య వర్గ పోరు ఏస్థాయికి చేరుకుందోనని పార్టీ శ్రేణులుతో పాటు పలువురు పలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఈవిషయం నియోజకవర్గంలో చర్చాంశనీయంగా మారింది.ఎవరి నోట విన్నా ఇదే మాట వినవస్తున్నట్లు తెలుస్తోంది.మరి వీరిద్దరి మధ్య నెలకొన్న వర్గ పోరుకు ఎప్పుడు ముగింపు పలుకుందో లేదా మరింత తీవ్ర స్థాయికి చేరుకుంటుందో వేచి చూడాల్సిందే.

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్



కొమరాడ మే 28 ప్రభాతవార్త;

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి , మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. గురువారం మాదలంగి గ్రామంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాకి ఆమె హాజరయ్యారు. ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూడు, గూడు,గుడ్డ అనే నినాదంతో పుట్టిన తెలుగుదేశం పార్టీ నేటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు పెట్టే విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. నియోజకవర్గ పరిశీలకులు వెంకటేష్, కొమరాడ మండల తెదేపా కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు, క్లస్టర్ కన్వీనర్ బలరాంతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై నువ్వుంటే నీ తలపై హెల్మెట్ ఉండాలి : టౌన్ సీఐ

సాలూరు మే 28, ప్రభాతవార్త :

సాలూరు టౌన్ పరిధిలో ఉన్న పీఎన్ బొడ్డవలస దగ్గర గురువారం పట్టణ సీఐ అప్పలనాయుడు రోడ్డు భద్రత గురించి వాహనదారులకు ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహిం చారు.అందులో భాగంగా బైకుపై వెళ్లేవారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఇంకా మద్యం సేవించి వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.అలాగే అతివేగంగా వాహనాలు నడిపితే ఏక్సిడెంట్స్ జరిగే ఆస్కారం ఉందని అందువలన రోడ్డుభద్రత తప్పనిసరిగా పాటించాలని నువ్వు బైక్ పై ఉంటే నీ తలపై హెల్మెట్ ఉండాలని అలాగే కార్లో ప్రయాణిస్తే సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని క్లారిటీ ఇచ్చారు.టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిరక్షణ పరిరక్షణకై గ్రామస్తులందరూ కలిసిమెలిసి ఉండాలి

### సాలూరు రూరల్ సి.ఐ రామకృష్ణ



పాచిపెంట, మే 28, ప్రభాత వార్త:

గ్రామాల్లో శాంతిరక్షణ పరిరక్షణ కొరకై గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని సాలురూ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ గ్రామస్తులకు హితవు పలికారు. పాచిపెంట పంచాయతీ గడివలసలో బుధవారం గ్రామస్తులతో సమావేశా ఏర్పాటు చేశారు. ఈ సమావేశము పాచిపెంట ఎస్సై ఎల్. అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ ప్రతి చిన్న విషయాలకు గొడవలు పడకుండా సామరస్యంగా గ్రామంలోనే పరిష్కరించవలసిన ఆవశ్యకత కల్పించాలని గ్రామస్తులకు సూచించారు. ప్రజలు గ్రామంలో అందరితో కలిసిమెలిసి స్నేహపూ ర్వకంగా మెలగాలని ప్రజలను, యువకుల గ్రామంలో శాంతి రక్షణ పరిరక్షణకై పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పించాము, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. మాదక ద్రవ్యాలు సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని గ్రామస్తులు కోరారు. రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు పలు సూచన సలహాలు అందించారు.

## ఎల్ కోటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

లక్కవరపు కోట, మే 28 ప్రభాత వార్త :



తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ కోట మండల కేంద్రం లోని హాస్టల్ జంక్షన్ వద్ద ఉన్న ఎన్ టి ఆర్ విగ్రహానికి టీడీపీ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వర తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం రాంప్రసాద్ ఇతర నాయకులు మీడియాతో మాట్లాడుతూ, "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు" అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమ మే ధ్యేయంగా ఎన్టీఆర్ పరిపాలన సాగించారని కొనియాడారు. తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు నేటికీ పేదల గుండెల్లో నిలిచి ఉన్నాయని గుర్తుచేశారు. అన్నగారు వేసిన అడుగుజాడల్లో నడుస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎస్.కోట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేం దుకు తాము ఎమ్మెల్యే లలిత కుమారితో కలిసి పని చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. , మండల స్థాయి కన్వీనర్లు, భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని అన్నగారికి ఘన నివాళులు అర్పించారు.తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులు కొట్యాడ రాజేష్ మాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ళ రామకృష్ణ రమణ సంగం శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## మహిళలు భద్రత కోసం విప్లవాత్మక మార్పులు

### మండల టిడిపి అధ్యక్షుడు యుగంధర్



పాచిపెంట, మే 28, ప్రభాతవార్త :

మహిళల భద్రత కోసం నాడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు నుండి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ,మరియు పాంచాలి సర్పంచ్ గుడెపు యుగంధర్ అన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో గల పి.కోనవలస సమీపంలో గల పామాయిల్ తోటలో గురువారం మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి జై ఎన్టీఆర్ జై జై చంద్రన్న జై జై లోకేష్ బాబు, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు.మహిళా అభ్యుదయానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల అధిక మంది మహిళలు యువకులు పార్టీ కార్య కర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు . ఎల్ఈడి టీవీ లో వర్చువల్ ప్రసంగం వింటూనే మధ్య మధ్యలో కార్యకర్తలను ఉద్దేశించి అన్ని పంచాయితీల నుంచి నాయకులు మాట్లాడారు. మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అన్ని పంచాయతీలలో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథలో నడిపిస్తున్నారని. అన్నారు. గతంలో ఎమ్మెల్యే అని కలవాలంటే రోజులు తరబడి నిరీక్షించేవారు అని నేడు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని అనునిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయడం ప్రశంసనీయమని మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్ అన్నారు. పార్టీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వెన్నుముక లాంటి వారిని ఆ నమ్మకాన్ని స్థానిక ఎన్నికలలో చూపించాలని పిలుపునిచ్చారు. మహిళా అభ్యుదయానికి పెద్ద పీత వేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు ఏఎంసీ ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాము మండల టిడిపి యువత అధ్యక్షుడు డు చల్ల కనక మండల టిడిపి ఉపాధ్యక్షులు కే పోలినాయుడు మండల్ టిడిపి టిడిపి సీనియర్ నాయకులు కె సురేష్ ఏఎంసి డైరెక్టర్ పి నర్సింగరావు ఎంపీటీసీ సభ్యులు పి ఉమా పాచిపెంట పిఏసిఎస్ అధ్యక్షులు లు ఎం ఎం రావు మోసూరు పిఏసిఎస్ అధ్యక్షులు సింహాచలం, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలు జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ

రామభద్రపురం, మే 28, ప్రభాత వార్త :



కొట్టకి గ్రామంలో అవేర్నెస్ మీటింగ్ రామభద్రపురం ఎస్ఐ జ్ఞానప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించబడినది ఈయన మాట్లాడుతూ ప్రజలందరూ మహిళతో సహా ఉమెన్స్ సేఫ్టీ , సైబర్ క్రైమ్ ,రోడ్డు సేఫ్టీ,యాంటీ డ్రగ్స్ /గంజాయి, ప్రాపర్టీ అఫన్స్ వీటి గురించి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు ఇది గమనించి మీరు అందరు మీ కుటుంబాలను బాగుచేసుకోవాలి అని ఉదగటించారు సమావేశం లో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ : మాజీ డిసీఎం



సాలూరు, మే28, ప్రభాతవార్త :

సాలూరు పట్టణ మెంటాడవీధి కోదండరామ కళ్యాణ మండపం వేదికగా బూత్ లెవెల్ ఏజెంట్లకు (బి.ఎల్.ఏ) లకు శిక్షణ ఉంటుదని వైయస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర తెలిపారు.శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సమావేశం ప్రారంభమవుతుందని అందువలన నియోజకవర్గంలోని ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు,జడ్పీటీసీ, ఎంపీటీసీలు ఇంకా వైయస్ఆర్సీపీ మండల మున్సిపాలిటీ ప్రెసిడెంట్లు,సీనియర్ లీడర్స్ అలాగే బిఎల్ఏలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మహానాడు కార్యక్రమం

మక్కువ, మే 28, ప్రభాతవార్త:



మహానాడు కార్యక్రమం గురువారం మండలంలోని ఏ వెంకంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 21 పంచాయతీలకు సంబం ధించి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మాట్లాడారు. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పార్టీ అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన నాయకులు, కార్యకర్తలను పార్టీ గుర్తించి వారికి పార్టీ పదవులతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రోత్సాహిస్తుందని అన్నారు. మండలంలో గల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 18 రకాల వంటకాలతో మహానాడులో విందు భోజనాలు

దత్తిరాజేరు , మే 28, ప్రభాతవార్త :



మండలంలోని కోమటిపల్లి కళ్యాణమండపంలో క్లస్టర్ 1 కన్వీనర్ పెద్దింటి మోహన్ ఆధ్వర్యంలో 18 రకాల వంటకాలతో రెండో రోజుమహానాడు కార్యక్రమంలో తెలుగుతమ్ములకు విందు భోజనాలు పెట్టారు మహానాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద పండుగలా జరిపారు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మూడు క్లస్టర్ కన్వీనర్లు మహానాడును దిగ్విజయంగా పూర్తి చేశారని వారికి అభినందనలు తెలిపారు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ అధ్యక్షులు మూడు క్లస్టర్ల కన్వీనర్లు కోఆర్డినేటర్లు యూనిట్ ఇన్చార్జిలు పూలమాలవేసి నివాళులర్పించారు.

## టిడిపికి ప్రజలే దేవుళ్లు : ప్రభుత్వ విప్ జగదీశ్వరి



కురుపాం, మే28, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీకి ప్రజలే దేవుళ్ళు,కార్యకర్తలే వెన్ను ఎముక ని వారి సంక్షేమానికి పార్టీ పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం నియోజకవర్గం లో రెండో రోజు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న మహానాడు క్లస్టర్ వారీగా జరుగు తున్న కార్యక్రమాలకు హాజరై పరిశీలించారు. కురుపాంలో గాంధీనగర్ జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్లస్టర్ 1 లో జరుగుతున్న మహానాడు కు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరాన్ని కాపాడేందుకు అప్పట్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆమె పేర్కొన్నారు.పార్టీకి కార్యకర్త మూల స్తంభం అని ఆమెఅన్నారు. ప్రజలే దేవుళ్ళుగా ఎన్టీఆర్ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ దిశగా నడిపిస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ న్నారని ఆమె అన్నారు. అనంతరం పార్టీ సీనియర్ కార్యకర్తలైన ఆకుల రమేష్ కర్రీ శ్రీనివాసరావు, చందర్రావు, రంగారావు, మాసయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రైకర్ రాష్ట్ర డైరెక్టర్ పువ్వుల లావణ్య ,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోలా రంజిత్ కుమార్, మండల కన్వీనర్ కొండయ్య , కురుపాం క్లస్టర్ ఇంచార్జ్ సుఖేష్ చంద్ర పండ, పిఏసిఎస్ అధ్యక్షుడు కిషోర్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి తదితర నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# శుభ్‌మన్-సుదర్శన్ నిలకడా.. వైభవ్-యశస్వీ విధ్వంసమా?



## నేడు క్వాలిఫయర్-2లో రాజస్థాన్, గుజరాత్ ఢీ * మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు

**గుజరాత్ టైటాన్స్ కీలక ఆటగాళ్లు**

సాయి సుదర్శన్ 157.86 స్ట్రయిక్ రేట్‌తో 652 రన్స్
శుబ్‌మన్ గిల్ 159.27 స్ట్రయిక్ రేట్‌తో 618 రన్స్
జాస్ బట్లర్ 159.10 స్ట్రయిక్ రేట్‌తో 498 రన్స్
వాషింగ్టన్ సుందర్ 151.70 స్ట్రయిక్ రేట్‌తో 311 రన్స్
కగిసో రబడ 9.48 ఎకానమీతో 26 వికెట్లు
రషీద్‌ఖాన్ 8.77 ఎకానమీతో 19 వికెట్లు
మహ్మద్ సిరాజ్ 896 ఎకానమీతో 17 వికెట్లు
జేసన్ హోల్డర్ 7.63 ఎకానమీతో 15 వికెట్లు

**రాజస్థాన్ రాయల్స్ కీలక ఆటగాళ్లు**

వైభవ్ సూర్యవంశీ 242.85 స్ట్రయిక్ రేట్‌తో 680 రన్స్
యశస్వీ జైస్వాల్ 153.23 స్ట్రయిక్ రేట్‌తో 426 రన్స్
ధృవ్ జురెల్ 155.35 స్ట్రయిక్ రేట్‌తో 508 రన్స్
రియాన్ పరాగ్ 156.84 స్ట్రయిక్ రేట్‌తో 298 రన్స్
జోఫ్రా ఆర్చర్ 9.17 ఎకానమీతో 24 వికెట్లు
బ్రిజేష్ శర్మ 9.70 ఎకానమీతో 13 వికెట్లు
నాండ్రే బర్గర్ 10.25 ఎకానమీతో 13 వికెట్లు
రవీంద్ర జడేజా 8.03 ఎకానమీతో 10 వికెట్లు

ఆట

**న్యూచండీఘర్:** ఐపీఎల్ రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. నేడు జరిగే ఈ కీలక పోరులో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడనున్నాయి. క్వాలిఫయర్-1లో ఘోర పరాజయంతో గుజరాత్ ఈ మ్యాచ్‌కు వస్తే... ఇక్కడే జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో భారీ విజయంతో రాజస్థాన్ రాయల్స్ విజయోత్సవంతో బరిలోకి దిగుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమవుజ్జీలుగా ఉన్న ఈ జట్ల పోరు ఉత్కంఠ రేపుతోంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది.

**గిల్-సుదర్శన్ ఒకవైపు, వైభవ్-యశస్వీ మరోవైపు**

ఈ మ్యాచ్‌లో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా ఓపెనింగ్ జోడీలు నిలుస్తున్నాయి. ఒకవైపు నిలకడగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను నిర్మించే ఓపెనింగ్ జోడీ గుజరాత్‌ది కాగా, మరోవైపు ఆరంభం నుంచే బౌలర్లపై విరుచుకుపడే విధ్వంసకర ఓపెనింగ్ జోడీ రాజస్థాన్‌ది. క్వాలిఫయర్-1లో మినహాయిస్తే గిల్-సుదర్శన్ జోడీ అద్భుత ఆరంభాలను అందిస్తూ గుజరాత్ విజయాల్లో కీ రోల్ పోషించారు. ఈ ఇద్దరూ క్రీజ్‌లో నిలబడితే ఆ తర్వాత గేర్ మార్చి వేగంగా పరుగులు సాధించగల దిట్టలు. ఇక యశస్వీ జైస్వాల్-వైభవ్ సూర్యవంశీది దూకుడే మంత్రం. పవర్ ప్లే ఆరు ఓవర్లలోనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చి రాయల్స్ విజయాలకు బాట వేస్తున్నారు. ముఖ్యంగా అందరి చూపు ఇపుడు వైభవ్ సూర్యవంశీపైనే. ఈ చిచ్చరపిడుగును ఎంత తొందరగా పెవలియన్‌కు చేరిస్తే అంత సేఫ్ అన్నట్లుగా ప్రత్యర్థి జట్ల మైండ్‌సెట్ మారింది. లేదంటే గెలుపుపై ఆశలు వదులుకోవాల్సిందే.

**ఇరు జట్లను వేధిస్తున్న మిడిల్ ఆర్డర్**

గుజరాత్‌లో టాప్ ఆర్డర్‌లో గిల్, సుదర్శన్, జోస్ బట్లర్ చక్కని ఫామ్‌లో ఉన్నారు. ఒకవేళ వీరు విఫలమైతే ఆదుకునే స్ట్రాంగ్ మిడిల్ ఆర్డర్‌లో నిలకడగా ఆడగల ప్లేయర్ లేకపోవడం జీటీకి బలహీనతగా మారింది. వాషింగ్టన్ సుందర్ మినహా ఎవరూ చెప్పుకోదగ్గర బ్యాటర్ లేకుండా పోయాడు. జీటీతో పోలిస్తే రాజస్థాన్ కాస్త బెటర్. ఓపెనర్లతో పాటు ధృవ్ జురేల్, కెప్టెన్ రియాన్ పరాగ్ చక్కని పామ్‌లో ఉన్నారు. ఆ తర్వాత వచ్చే ఫెరీరా, జడేజా పరుగులు సాధించగలరు.

**బౌలింగ్‌లో జీటీ స్ట్రాంగ్. ఆర్చర్‌పైనే రాయల్స్ భారం**

బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌కు వస్తే రాజస్థాన్ కంటే గుజరాత్ బలంగా ఉంది. బ్యాటర్లు విఫలమైన చోట బౌలర్లు విజయాలు అందిస్తున్నారు. ముఖ్యంగా కగిసో రబడ(26), మహ్మద్ సిరాజ్(17) ఆరంభంలోనే వికెట్లు తీస్తూ జట్టు విజయాల్లో కీ రోల్ పోషిస్తున్నారు. మిడిల్ ఓవర్లలో స్పిన్ మంత్ర రషీద్ ఖాన్ అండ ఉంది. జేసర్ హోల్డర్, వాషింగ్టన్ సుందర్ రూపంలో పేస్-స్పిన్ అటాక్ కలిగి ఉంది. రాజస్థాన్ విషయానికి వస్తే జోఫ్రా ఆర్చర్‌పైనే ఎక్కువగా ఆధారపడుతోంది. నాండ్రే బర్గర్ చేరిన తర్వాత రాయల్స్ పేస్ అటాక్ బలం పెరిగింది. బ్రిజేష్‌తో పాటు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, యశ్ రాజ్ పుంజా మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారు.

**ముఖాముఖిలో గుజరాత్‌దే పైచేయి**

ఇప్పటి వరకు ఐపీఎల్‌లో ఈ రెండు జట్లు 10సార్లు తలపడగా, గుజరాత్ 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. రాజస్థాన్ మూడు విజయాలకే పరిమితమైంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో తలపడినపుడు గుజరాత్ గెలుపొందింది. గణాంకాలు గుజరాత్‌కు అనుకూలంగా ఉన్నప్పటికీ, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా మరో ఉత్కంఠభరిత పోరు ఖాయంగా కనిపిస్తోంది.

## కార్ల్‌సన్‌కు చెక్ పెట్టిన ప్రజ్ఞానంద



**ఓస్లో:** భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద నార్వే చెస్ టోర్నీలో సంచలనం సృష్టించాడు. ప్రపంచ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌పై అద్భుత విజయం సాధించారు. 3 పాయింట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక వరల్డ్ చాంపియన్ గుకేశ్ మాత్రం మరో పరాజయం పొందాడు

ఏడు సార్లు చాంపియన్ అయిన మాగ్నస్ కార్ల్‌సన్ ఆయన సొంత దేశంలోనే మళ్లీ ఓడించారు. గత ఏడాది కూడా ఇక్కడే కార్ల్‌సన్‌పై ప్రజ్ఞానంద గెలుపొందాడు. ఇటీవల రొమేనియాలోని బుచారెస్ట్‌లో జరిగిన సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ టోర్నీలో ప్రజ్ఞానంద విజయం సాధించారు. ఆ ఆత్మవిశ్వాసంతోనే తాజాగా నార్వే చెస్ టోర్నీలో అడుగుపెట్టాడు. నార్వే చెస్‌లో క్లాసిక్ విభాగంలో రెండోసారి ప్రజ్ఞానంద గెలుపొందాడు. ప్రస్తుతం కార్ట్‌సన్ కేవలం 1.5 పాయింట్లతో పోరాడుతున్నారు. ఇక భారత గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌పై విజయం సాధించిన ఫిరౌజా ప్రస్తుతం టోర్నీలో టాప్ ప్లేస్‌లో దూసుకెళ్తున్నాడు. అతను క్లాసిక్ గేమ్‌లో కీలకమైన 1.5 పాయింట్లు సాధించి మొత్తం 7.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నారు. నేడు నాలుగో రౌండ్‌లో గుకేశ్, కార్ట్‌సన్ మధ్య మ్యాచ్ జరగనున్నది. ఈ మ్యాచపైనే అందరి దృష్టి నెలకొన్నది.

## రెండో రౌండ్లోనే నిష్క్రమించిన సినర్



**పారిస్:** ఎర్రమట్టి సమరం ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనం నమోదైంది. టాప్ సీడ్ జానిక్ సినర్ రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ప్రపంచ నెంబర్ వన్ సినర్ వరుస 30 విజయాల పరంపరకు అర్జెంటీనా ప్లేయర్ జువాన్ మాన్యుయెల్ సెరుండోలో బ్రేక్ వేశాడు. అయిదు సెట్ల పోరులో 3-6, 2-6, 7-5, 6-1, 6-1తో సినర్‌ను ఓడించి మూడో రౌండ్లో ప్రవేశించాడు. మొదటి రెండు సెట్లను అలవోకగా నెగ్గిన జానిక్ సినర్ మూడో సెట్‌లోనూ 5-1తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచి విజయం దిశగా దూసుకుపోతున్నట్లు కనిపించాడు. ఈ దశలో సినర్‌ను పారిస్ లోని తీవ్రమైన వేడి పరిస్థితులతో డీహైడ్రేషన్ దెబ్బతీశాయి. ఆ తర్వాత అతని ఆటలో వేగం తగ్గింది. ఇదే అదనుగా సెరుండోలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. మూడో సెట్‌ను 7-5తో ముగించాడు. ఆ తర్వాతి సెట్లను కూడా అలవోకగా 6-1, 6-1తో గెలుపొందాడు. దీంతో సినర్‌కు అనూహ్య ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియన్ ఓపెన్, యుఎస్ ఓపెన్, వింబుల్డన్ టైటిళ్లను నెగ్గిన సినర్ కెరీర్ గ్రాండ్ సాధించాలన్న కలలు కల్లలయ్యాయి.

## క్వార్టర్ ఫైనల్లో సింధూ, లక్ష్యసేన్

**సింగపూర్:** భారత అగ్రశ్రేణి షటర్లు పీవీ సింధూ, లక్ష్య సేన్... సింగపూర్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించారు. మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్ ఫైనల్లో సిందూ..వరుస గేముల్లో 21-9, 21-12తో జేపాన్‌కు చెందిన రికో గుంజినిని ఓడించి ముందంజ వేసింది. మొదటి గేమ్ నుంచి సింధూ జోరు చూపింది. ఆమె స్మాష్‌లకు రికో వద్ద జవాబు లేకపోయింది. 37 నిమిషాల్లోనే పోరు ముగించిన సింధూ క్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్ ఆన్ సెయంగ్‌తో తలపడనుంది.

పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ కూడా క్వార్టర్ ఫైనల్ చేరాడు. కున్లావుట్ విటిడ్సార్న్ (థాయిలాండ్)తో మ్యాచ్‌లో లక్ష్యసేన్ జోరు మొదటి రెండు పాయింట్లు నెగ్గాడు. ఆ తరుణంలో పిక్క కండరాలుపట్టేయడంతో కున్లావత్ మ్యాచ్ నుంచి వైదొలిగాడు. లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్లో జపాన్ షట్లర్ కోకి వటనాబేతో తలపడతాడు. ఇక పురుషుల డబుల్స్ జోడీ సత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల-తనిషా క్రాస్టో కూడా గెలుపొంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.



# ఏఐ కంటే మానవ వనరులే బెటర్

**న్యూఢిల్లీ, మే 28:** కృత్రిమ మేధస్సు(ఏఐ)పై చాలామంది అభిప్రాయం ఒక్కటే.. దీనిని అంగీకరిస్తే నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. మానవ ఉద్యోగికి కంపెనీ చెల్లించాల్సిన దానికంటే ఏఐ ఖర్చు తక్కువగా ఉంటుంది. ఏఐ ఉత్పాదకతను పదిరెట్లు లేదా అంతకంటే ఎక్కువ పెంచుతుంది. కానీ 2026లో ఏఐ వాస్తవికత మరోలా ఉంది. ఉత్పాదకత పది రెట్లు పెరుగడానికి బదులు ఏఐ ఖర్చు విపరీతంగా పెరిగింది. క్లాడ్ వంటి ఏఐ టూల్స్ ఉపయోగించడం కంటే సమర్థుడైన ఒక ఉద్యోగికి జీతం ఇవ్వడమే చౌక అని కొందరు పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు. ఏఐకి సంబంధించిన ఖర్చుల సమస్య ఎంత తీవ్రంగా మారిందంటే మైక్రోసాఫ్ట్, ఉబర్ వంటి దిగ్గజ కంపెనీలు కూడా తమ ఏఐ ఖర్చులను సమర్థించుకోవడానికి కష్టపడుతున్నాయి. గతవారం వచ్చిన కొన్ని నివేదికలు ఏఐ వల్ల వచ్చే ప్రయోజనాలు, దానికి అవుతున్న ఖర్చులకు మధ్య ఉన్న అసమతుల్యతను కంపెనీలు గమనించడం ప్రారంభించినట్లు పేర్కొన్నాయి. మైక్రోసాఫ్ట్ మేనేజ్‌మెంట్ వేలాది మంది ఇంజినీర్లను క్లాడ్ కోడ్ వాడడం ఆపేసి అంతర్గత ఏఐ టూల్‌ను ఉపయోగించాల్సిందిగా కోరింది. దీనికి జూన్30ని గడువుగా విధించారు.

**పునఃసమీక్ష చేసుకుంటున్న కంపెనీలు**




తమ ఉద్యోగులపై క్లాడ్ కోడ్‌ను రుద్దిన కేవలం కొన్ని నెలలకే మైక్రోసాఫ్ట్ ఎందుకు ఆంత్రోపిక్ టూల్ నుంచి తప్పుకొంటున్నదో బహిరంగంగా వ్యాఖ్యానించనప్పటికీ ఉద్యోగులు క్లాడ్ కోడ్ టోకెన్ల కోసం విపరీతంగా డబ్బు ఖర్చు చేస్తుండడమే దీనికి కారణమని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం సొంత ఏఐ స్టార్టప్ నడుపుతున్న ఇన్ఫోసిస్ మాజీ అధినేత విశాల్ సిక్కా మాట్లాడుతూ టోకెన్ ఖర్చులు నిజమైన సమస్యగా మారుతున్నాయి. భవిష్యత్తులో ఏఐ వినియోగంపై మరింత నిఘా ఉంటుందని అన్నారు. ఏఐ స్టార్టప్ ఫెక్సో జెన్ ఏఐ వ్యవస్థాపకుడు, సీఈవో కౌస్తుబ్ కశ్యప్ మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్, ఉబర్ బడ్జెట్ పరిమితులు దాటిపోవడం ఒక మార్పునకు సంకేతం. ఏఐ ప్రయోగాలు ముగిశాయి. వాస్తవికత మొదలైంది. హనీమూన్ పీరియడ్ అయిపోయింది.

2026లో గూగుల్, ఆంత్రోపిక్, ఓపెన్ ఏఐలపై ఏఐకి సంబంధించిన ఆదాయాన్ని చూపించాలనే ఒత్తిడి పెరుగుతుండడంతో, అవి తమ క్లయింట్ల కోసం టోకెన్ ఆధారిత ధరల విధానానికి మారుతున్నాయి. ఇంతకుముందు ధరల విధానంలో ఏఐ కంపెనీలు సబ్సిడీ ఇచ్చేవి. నెలకు కేవలం 200 డాలర్లు చెల్లించే వినియోగదారుడి కోసం క్లాడ్, చాట్ జీపీటీలను రన్ చేయడానికి దాదాపు 1500 నుంచి 5000 డాలర్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. క్లాడ్ నుంచి జెమిని వరకు అందరూ స్థిరమైన నెలవారీ లేదా వార్షిక రుసుముకు బదులుగా టోకెన్ ఆధారిత ధరలకు మారుతున్నారు.

ఏఐతో ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీగా అవతరించిన ఎన్విడియా ఐప్లైడ్ డీప్ లెర్నింగ్ వైస్ ప్రెసిడెంట్ బ్రయాన్ మాట్లాడుతూ ఏఐ ఖర్చు, ఉద్యోగుల ఖర్చు కంటే చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.




## స్టాక్ మార్కెట్లలో భారత్‌ను దాటేసిన తైవాన్

## ఐదులక్షల కోట్ల డాలర్ల టర్నోవర్

న్యూఢిల్లీ, మే 28:ప్రపంచ స్టాక్ మార్కెట్లలో భారత్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌ను అధిగమించిన చిన్న దేశం తైవాన్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా అవతరించింది. తైవాన్ మార్కెట్ విలువ 5 లక్షలకోట్ల డాలర్లకు చేరువ కాగా, భారత మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.92 లక్షలకోట్ల డాలర్లకే పరిమితమైంది. దీనివల్ల భారత్ ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం ఈ జాబితాలో అమెరికా77.95 ట్రిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉండగా, చైనా, జపాన్, హాంకాంగ్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. తైవాన్ ఈ ఘనత సాధించడం వెనుక కృత్రిమ మేధ, సెమీకండక్టర్ల బూమ్ కీలక పాత్ర పోషించాయి. ప్రపంచంలోనే అతిపెద్ద కాంట్రాక్ట్ చిప్ తయారీ సంస్థ అయిన తైవాన్ సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ టిఎస్‌ఎంసి షేర్లు గత ఏడాదిలో 130 శాతం మేర పెరిగాయి. ఎన్విడియా, యాపిల్ వంటి టెక్ దిగ్గజాలకు ఏఐ చిప్‌లను సరఫరా చేస్తుండటంతో గ్లోబల్ ఇన్వెస్టర్లు తైవాన్ మార్కెట్‌పై భారీగా పెట్టుబడులుపెట్టారు. భారత మార్కెట్లు ప్రతికూలతలను ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ఇంధన ధరల పెరుగుదల, రూపాయి క్షీణత వంటి కారణాలతో ఈ ఏడాది సెన్సెక్స్, నిఫ్టీలు 8 శాతం వరకు నష్టపోయాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులను విత్‌డ్రా కూడా ఒత్తిడి పెంచుతోంది. దేశీయ రిటైల్ ఇన్వెస్టర్లు, మ్యూచువల్ ఫండ్ సిప్‌ల రూపంలో వస్తున్నపెట్టుబడులు భారతమార్కెట్‌కు అండగా నిలుస్తున్నాయని నిపుణుల అంచనా.

## అంతరిక్షరంగంలో అభ్యోమ్ స్టార్టప్ రికార్డు

**ముంబయి, మే 28:** భారత అంతరిక్ష రంగంలో హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ అబ్యోమ్ స్పేస్‌టెక్ డిఫెన్స్ రికార్డు సాధించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన రీయూజబుల్ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ క్వాలిఫికేషన్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ ప్రకటించింది. ఈ విజయం, అంతరిక్ష ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించే సాంకేతికతలో భారత్ ముందడుగు వేయడానికి దోహదపడనుంది. కంపెనీకి చెందిన కమర్షియల్ టెస్ట్ ఫెసిలిటీలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ విజయం, త్వరలో చేపట్టనున్న 'హోవ్' వర్టికల్ టేకాఫ్ అండ్ వర్టికల్ ల్యాండింగ్ అనే పునర్వినియోగ రాకెట్ ప్రాజెక్టుకు, క్రయోజెనిక్ ఇంజిన్ అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈపరీక్షల్లో వాడిన ఇంజిన్ సిస్టమ్స్, కంట్రోల్ ఆర్కిటెక్చర్ సహా అన్ని పరికరాలను తమ ఇంజనీరింగ్ బృందమే దేశీయంగా తయారు చేసిందని అబ్యోమ్ వెల్లడించింది. సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో జైనుల్ అబిదీన్ మాట్లాడుతూ భారత్‌లో స్వదేశీ పునర్వినియోగ ప్రొపల్షన్ వ్యవస్థల నిర్మాణంలో ఈ పరీక్షలు చాలా కీలకమని అంతరిక్ష ప్రయోగాల ఖర్చును భారీగా తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. తక్కువ ఖర్చుతో కూడిన రీయూజబుల్ స్పేస్‌ఫ్లైట్ కోసం టెక్నాలజీని మరింత ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ ఇంక్యుబేటర్ నుంచి అబ్యోమ్ స్టార్టప్ ప్రారంభమైంది. ఈ సంస్థకు ఐఐటీ మద్రాస్, ఐఐటీ బాంబేతో పాటు డీఎస్‌టీ, ఇస్రో, మెయిటీ వంటి ప్రభుత్వ సంస్థల నుంచి మద్దతు లభిస్తోంది. క్రయోజెనిక్ ఇంజిన్ల అభివృద్ధిపై ఫోకస్ పెడుతున్నట్లు వెల్లడించింది.

## రిటైల్ బంకులకు వస్తున్న కంపెనీల బయ్యర్లు
## రోజుకు రూ.550 కోట్ల నష్టం భరిస్తున్న ఓఎంసీలు

**న్యూఢిల్లీ, మే28:** అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, దేశీయంగా సామాన్యులపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు (పీఎస్‌యూలు) పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ అమ్మకాలపై రోజుకు సుమారు రూ.550 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ధరలు పెరిగాయి.

ఆ పెరిగిన ధరలను దేశీయ రిటైల్ మార్కెట్‌కు బదిలీ చేయకుండా వినియోగదారులకు ఉపశమనం కల్పిస్తున్నారు. ఈ ప్రయోజనం కేవలం సాధారణ గృహాలు, ద్విచక్ర వాహనదారులు, రైతుల వంటి రిటైల్ వినియోగదారులకు మాత్రమేనని, పారిశ్రామిక కొనుగోళ్లకు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ధరల వ్యత్యాసం వల్ల కొత్త సమస్య తలెత్తింది. పారిశ్రామిక అవసరాల కోసం పెద్ద మొత్తంలో ఇంధనం కొనుగోలు చేసేవారు కూడా తక్కువ ధరకు లభించే రిటైల్ బంకులకు వస్తున్నారు. దీనివల్ల ప్రైవేట్ సంస్థల డీజిల్ అమ్మకాలు 38 శాతం పడిపోగా, ఆ భారం ప్రభుత్వ రంగ బంకులపై పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇది స్థానిక కొరతకు దారితీసే ప్రమాదం ఉందని మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన కేంద్రం, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది. అత్యవసర వస్తువుల చట్టం కింద చర్యలు చేపట్టాలని, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని సూచించింది. సామాన్యుల కోసం ఉద్దేశించిన ఇంధనాన్ని పారిశ్రామిక అవసరాలకు మళ్లించవద్దని పరిశ్రమల సంఘాలకు కూడా హెచ్చరికలు జారీ చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్ నిల్వలకు ఎలాంటి కొరత లేదని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ భరోసా ఇచ్చింది. దేశీయ అవసరాలు తీరగా, భారత్ పెట్రోలియం ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఎగుమతి కూడా చేస్తోందని గుర్తు చేసింది. దేశంలో సప్లై సమస్య లేదని, ధరల వ్యత్యాసం వల్ల కొరత ఏర్పడుతోందన్న పుకార్లను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.



## ఈక్విటీ కంపెనీలకు ఎల్టీసీజి రద్దుచేయాలి-కేడియా



**ముంబయి, మే 28:** పారిశ్రామిక పురోభివృద్ధితోపాటు దేశ జిడిపి మరింత వృద్ధిసాధించేందుకు ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పించాల్సిన అవసరం ఉందని అలాగే లిస్టెడ్ కంపెనీలకు ఎల్టీసీజి మినహాయింపులు ఇవ్వాలని ప్రముఖ ఇన్వెస్టర్ విజయ్ కేడియా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసారు. ఇందుకోసం ప్రస్తుతం అమలులో ఉన్న దీర్ఘకాలిక మూలధనలబ్దిపన్నును పూర్తిగా రద్దుచేయాలని ఆయన కోరారు. దీనివల్ల పారిశ్రామికవేత్తలకు దీర్ఘకాలిక సంపద సృష్టికి దోహదం చేసినట్లవుతుందన్నారు. దీర్ఘకాలిక వాటాదారులను అంచనా వ్యాపారులుగా చూడకూడదని వారిని సంపద సృష్టికర్తలుగా చూడాలని ఆయన సూచించారు. పెట్టుబడుల్లో ఇన్వెస్టర్లు కంపెనీలు విస్తరణకు, తద్వారా ఉపాధి వృద్ధికి, భారత ఆర్థికవృద్ధికి కారకులవుతారని ఆయన సోషల్‌మీడియా వేదికగా ఆర్థికమంత్రికి సూచించారు. భారీ మొత్తం దీర్ఘకాలిక మూలధన లబ్దిపన్ను మొత్తాలతో ప్రపంచస్థాయి కంపెనీలను తయారుచేయవచ్చని, మౌలికవనుల వృద్ధితోపాటు గ్లోబల్‌స్థాయిలో వాణిజ్యవిస్తరణకు బాటలు వేసుకోవచ్చనిసూచించారు.

## జులై 8న టాటా మోటార్స్ ఏజీఎం




**ముంబయి, మే 28:** టాటామోటార్స్ ప్యాసింజర్ వాహన విభాగం యూనిట్ తన 81వ వార్షిక సర్వసభ్య సమావేశం జులై 8వ తేదీ నిర్వహించేందుకు నిర్ణయించింది. స్టాక్ ఎక్స్ఛేంజిలకు ఈమేరకు సమాచారం కూడా ఇచ్చింది. అలాగే కంపెనీ 2026 సంవత్సర తుదివిడత డివిడెండ్ తీసుకునే అర్హులైన వాటాదారులను ఎంపికచేసేందుకు కూడా జూన్ 19 రికార్డు తేదీగా ప్రకటించింది. ఆటోమొబైల్ తయారీ కంపెనీ తుది విడత డివిడెండ్ ప్రతి రెండురూపాయల వాటాకు రూ.3చొప్పున డివిడెండ్‌ప్రకటించింది. ఈ డివిడెండ్ పంపిణీని వాటాదారుల సమావేశం ఆమోదించాల్సి ఉంటుంది. జులై 14వ తేదీనాటికి డివిడెండ్ పంపిణీ కూడా పూర్తి అవుతుందని కంపెనీ చెపుతోంది. కంపెనీ నాలుగోత్రైమాసికంలో నికరలాభం రూ.5783 కోట్లు ఆర్జించింది. అంతకుముందు ఏడాది త్రైమాసికంలో వచ్చిన 8470 కోట్లకంటే 31.7శాతం క్షీణించింది. కార్యకలాపాలద్వారా రాబడులు 7శాతం పెరిగాయి. 97,863కోట్లనుంచి 104 లక్షలకోట్లకు చేరాయి. ఎబిడిటా నాలుగోత్రైమాసికంలో 21.7శాతం క్షీణించి రూ.11,212 కోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది రూ.14,498 కోట్లుగా ఉన్న సంగతి తెలిసిందే. 14.8 శాతంనుంచి 10.7 శాతానికి దిగిపోయాయి. లగ్జరీ విభాగంలో జాగ్వార్ లాండ్‌రోవర్ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.